


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 133 | వెల : 4 | సోమవారం 28 ఏప్రిల్ 2025 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12



# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

- ఆపరేషన్ కగార్‌ను ఆపండి - కేంద్రానికి కేసీఆర్
- వచ్చేది బీఆర్ఎస్సే - వేధిస్తున్న ప్రతి పోలీస్ లెక్క తెలుస్తాం: కెసిఆర్
- బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు జన ప్రభంజనం
- నాడైనా, నేడైనా తెలంగాణకు నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ : కెసిఆర్
- ఏడాది దాటినా ఏం చేస్తున్నారు.. సర్కారుపై కేసీఆర్ ఫైర్
- రేవంత్ రెడ్డి పేరు ఎత్తకుండా కేసీఆర్ ప్రసంగం

**ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ విలన్ నంబర్ 1 అని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. 1956లో బలవంతంగా ఆంధ్రతో కలిపింది జవహర్‌లాల్ నెహ్రూ అయితే, 1969లో తెలంగాణ ఉద్యమం వస్తే..మళ్లీ కాంగ్రెస్ పార్టీ నిరంకుశంగా అణచివేసిందని విమర్శించారు. అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడైనా తెలంగాణకు మొదటి విలన్ కాంగ్రెస్ పార్టీయేనని వ్యాఖ్యానించారు. భారాస రజతోత్సవ వేడుకల సందర్భంగా హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ పాల్గొన్నారు. తొలుత జమ్ముకశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సంతాపంగా నిమిషం పాటు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వలసవాదుల విషకౌగిలిలో నలిగిపోతున్న నా భూమికి విముక్తి కల్పించాలనే లక్ష్యంతో ఒక్కడినే బయల్దేరానని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం బయల్దేరిన సమయంలో కొందరు వెటకారం చేశారని, అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించానని చెప్పారు. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నామన్నారు. "1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశాను. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా తెరాస ఆవిర్భావం జరిగింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పాను. 60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, తెదేపాలో ఉన్న నేతలు పదవుల కోసం పెదాలు మూసుకొని కూర్చున్నారు. శాసనసభలో తెలంగాణ అనే పదమే ఉపయోగించవద్దని రూలింగ్ ఇచ్చారు. తెరాస ఏర్పాటు తర్వాత మలిదశ ఉద్యమం ఉద్ధృతమైంది. సాగరహారం, వంటావార్పు, సకలజనుల సమ్మె వంటి కార్యక్రమాలతో ఉద్యమాన్ని ఉద్ధృతం చేశాం"" సాధించుకున్న తెలంగాణలో ప్రజలు దీవించి పదేళ్లపాటు అవకాశ మిస్తే.. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాం.

వివరాలు 2లో



## ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుంది: ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27:** పహల్గామ్ ఉగ్రదాడిపై మరోసారి ప్రధాని మోడీ కీలక వ్యాఖ్యలు చేశారు. మన్ కీ బాత్ 121వ ఎపిసోడ్‌లో ఉగ్రదాడిని ప్రస్తావిస్తూ.. దేశాన్ని, ప్రపంచాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. కాశ్మీర్ లో జరుగుతున్న అభివృద్ధిని ఓర్వలేక.. దాన్ని నాశనం చేయడానికి శత్రువులు ప్రయత్నించారని చెప్పారు. ఉగ్రదాడిపై అంతా అగ్రహంతో రగిలిపోతున్నారని అన్నారు. ప్రతీ భారతీయుడి రక్తం మరిగిపోతుందని.. ఉగ్రవాదులకు ధీటైన సమాధానం ఇస్తామని హెచ్చరించారు.ఉగ్రవాదంపై పోరాటంలో అన్ని పౌరుల ఐక్యత అత్యంత ముఖ్యమైందని.. కష్టకాలంలో దేశం మొత్తం ఏకతాటిపై నిలిచిందన్నారు. ఈ పోరాటంలో భారత లోని 1.4 బిలియన్ల ప్రజలకు ప్రపంచం అండగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాశ్మీర్‌లో శాంతి తిరిగి వస్తోందని, పర్యాటకుల సంఖ్య పెరుగుతోందని, అభివృద్ధి పనుల్లో పురోగతి ఉందని మోడీ అన్నారు. కాగా, ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో 26 మంది పర్యాటకులు ప్రాణాలు కోల్పోయారు.

## స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఎస్ఐలకు స్థానచలనం




వివరాలు 2లో

## కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించండి

- రేవంత్‌ను కోరిన శాంతి చర్చల కమిటీ



**/హైదరాబాద్,ఏప్రిల్ 27:** మావోయిస్టులతో కేంద్రం చర్చలు జరిపేలా చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్రెడ్డికి శాంతి చర్చల కమిటీ నేతలు విజ్ఞప్తి చేశారు. కాల్పుల విరమణకు కేంద్రాన్ని ఒప్పించాలని సీఎంను కోరారు. ఈ మేరకు శాంతిచర్చల కమిటీ కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్ సీఎంకు వినతిపత్ర అందజేశారుదీనిపై స్పందించిన సీఎంరేవంత్రెడ్డి.. నక్సలిజాన్ని తమ ప్రభుత్వం సామాజిక కోణంలోనే చూస్తుందన్నారు. శాంతి భద్రతల అంశంగా పరిగణించదని చెప్పారు.గతంలో నక్సలైట్లతో చర్చలు జరిపిన అనుభవం సీనియర్ నేత జానారెడ్డికి ఉంది.. ఈ అంశంపై సీనియర్ నేత జానారెడ్డి సలహాలు, సూచన లు తీసుకుంటాం.. మంత్రులతో చర్చించి ఒక నిర్ణయాన్ని తీసుకుంటామని తెలిపారుసిఎం ను కలిసిన శాంతి చర్చల కమిటీ లో కన్వీనర్ జస్టిస్ చంద్రకుమార్, ప్రొఫెసర్ హరగోపాల్, ప్రొఫెసర్ అన్వర్ ఖాన్, దుర్గాప్రసాద్, జంపన్న, రవి చందర్ ఉన్నారు ముఖ్యమంత్రి ని కోరారు శాంతి చర్చల కమిటీ నేతలు. ముఖ్యమంత్రికి వినతిపత్రం అందజేశారు .

## రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు



**/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా కె. రామకృష్ణా రావు నియమితుల య్యారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు జారీ అయ్యాయి. కాగా, 1989 బ్యాచ్‌కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతికుమారి 2021 జనవరి నుంచి సీఎస్‌గా

వివరాలు 2లో

## తెలంగాణకు వర్ష సూచన..

- 22 జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్..!



**/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణలో ఆదివా రం తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు 22 జిల్లాలకు ఆరెంజ్, ఏడు జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కుమ్రంభీం

వివరాలు 2లో

## కర్రెగుట్టల్లో భారీ సొరంగం



**ములుగు,ఏప్రిల్ 27:** ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దు కర్రెగుట్టల్లో ఆరోరోజూ భద్రతా దళాల కూంబింగ్ కొనసాగుతోంది. మావోయిస్టుల కోసం ఇక్కడి అడవుల్లో ముమ్మరంగా గాలింపు చేపడుతున్నారు. బలగాలు కర్రెగుట్టలను అన్నివైపుల నుంచి చుట్టుముట్టాయి. ఈక్ర మంలో భద్రతా బలగాలు భారీ సొరంగాన్ని గుర్తించాయి. వెయ్యి మంది తలదాచుకు నేందుకు వీలుగా దీని నిర్మాణం ఉంది. లోపల పెద్ద మైదానంతో విశాలంగా ఉన్న సొరంగాన్ని గుర్తించారు. ఇందులో నీటి వసతి, ఇతర సౌకర్యాలు ఉన్నట్లు సమాచా రం. కొన్ని నెలల పాటు మావోయిస్టులు ఈ సొరంగంలోనే ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. కొండల్లో పెద్ద సంఖ్యలో ఉన్న మావోయిస్టులు కూడా డీహైడ్రేషన్‌కు గుర య్యారని, వారి పరిస్థితి విషమంగా మారుతోందని భద్రతా బలగాలు అనుమానిస్తున్నాయి. మరోవైపు నిరంతరం జరుగుతున్న ఈ ఆపరేషన్ కారణంగా మావోయిస్టులు ఇప్పుడు ఆహారం కోసం ఇబ్బందులు పడుతూ ఉండొచ్చని చెబుతున్నారు.మావోయిస్టులు

వివరాలు 2లో

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com news9.india News9India_ news9telugudaily

# రాష్ట్ర నూతన సీఎస్‌గా రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరిస్తున్నారు. అయితే ఆమె పదవీ కాలం ఈ నెల 30న ముగియనుంది. తదుపరి సీఎస్‌గా రామకృష్ణారావు నియమితులయ్యారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణ రావు ఆర్థికశాఖ స్పెషల్ సీఎస్ గా ఉన్నారు. 2016 ఫిబ్రవరి నుంచి ఆర్థిక శాఖలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఆయన పదవీ కాలం ఈ ఏడాది ఆగస్టుతో ముగియనుంది.

# తెలంగాణకు వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలు వీస్తాయని హైదరాబాద్ ప్రాంతీయ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.అలాగే, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. సోమవారం నుంచి రాష్ట్రంలో రెండురోజుల పాటు పొడి వాతావరణం ఏర్పడుతుందని.. బుధవారం నుంచి రెండురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వివరించింది.

# కర్రెగుట్టల్లో భారీ సొరంగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రస్తుతం దాక్కున్న అన్ని కొండలను చుట్టుముట్టే వరకు ఈ ఆపరేషన్ కొనసాగించాలని ప్రభుత్వం, భద్రతా బలగాలు భావిస్తున్నాయి. ములుగు జిల్లా, వెంకటాపురం సరిహద్దును కేంద్రంగా చేసుకొని ఛత్తీస్‌గఢ్‌లోని కొత్తపల్లి మొదలు కొని భీమారంపాడు, కస్తూరిపాడు, చినఉట్లపల్లి, పెదఉట్లపల్లి, పూజారికాంకేర్, గుంజపర్తి, నంబి, ఎలిమిడి, నడిపల్లి, గల్గంలో ప్రధానంగా ఆపరేషన్ కొనసాగు తోంది. రుద్రారం పొడవునా ఉన్న కర్రెగుట్టలను తమ ఆధీనంలోకి తెచ్చుకునేందుకు వేల సంఖ్యలో బలగాలు జల్లెడపడుతూ కొండలపైకి చేరుకునే ప్రయత్నం చేస్తున్నాయి. అతి కష్టం మీద శనివారం సాయంత్రం కొంతమేరకు ఎక్కగలిగిన బలగాలు మావోయిస్టులు తలదాచుకున్నట్లు భావిస్తున్న సొరంగాన్ని గుర్తించాయి. ఇప్పటివరకు ముగ్గురు మహిళా మావోయిస్టుల మృతదేహాలను, ఆయుధాలను, పెద్దఎత్తున పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్నామని పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.

# కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు మృతి

**కొడంగల్,ఏప్రిల్ 27:** వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఐనన్‌పల్లి వద్ద




రెండు కార్లు కార్లు ఢీకొన్న ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. హైదరాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన ముగ్గురు వ్యక్తులు కర్ణాటకలోని గనుగాపూర్ దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో వెళ్లి తిరిగి వస్తుండగా.. చిట్టపల్లి-యాలమద్ది గ్రామాల మధ్య రహదారిపై బొలెరో వాహనం ఎదురుగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా.. మృతదేహాలను కొడంగల్ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అత్యుత్సాహం.. బీఆర్‌ఎస్ సభకు వస్తున్న జనాలను అడ్డుకుంటున్న పోలీసులు

**/ఎల్కతుర్తి, వరంగల్,ఏప్రిల్ 27:** ఓరుగల్లు గడ్డ మీద ఎల్కతుర్తి వేదికగా కొనసాగుతున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు పోలీసులు ఆటంకాలు సృష్టిస్తున్నారు. అత్యుత్సాహం ప్రదర్శిస్తూ.. గులాబీ పండుగకు తరలివస్తున్న జనాలను పోలీసులు అడ్డుకుంటున్నారు. ఎల్కతుర్తికి వచ్చే నలు వైపులా దారులను పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు.

# తెలంగాణకు విలన్ నంబర్-1 కాంగ్రెస్సే

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టులు నిర్మించి సాగుభూమిని గణనీయంగా పెంచాం. మూడేళ్లలోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించాం. అద్భుతమైన తెలంగాణను నిర్మించుకున్నాం. పంజాబ్‌ను తలదన్నేలా పంటలు పండే రాష్ట్రాన్ని నిర్మించుకున్నాం. షేర్‌షా కాలం నుంచి స్వాతంత్ర్యం వచ్చే వరకు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. వారి నుంచి పన్నులు వసూలు చేసిన వారే తప్ప.. వారికి మేలు చేసిన వాళ్లు లేరు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే పట్టించుకున్న నాథుడు లేడు""రైతులను ఆర్థికంగా ఆదుకునేందుకు రైతుబంధు పథకం తీసుకొచ్చాను. రైతుబీమా అమలు చేసి రైతు కుటుంబాలను ఆదుకున్నాం. భారాస హయాంలో రైతుబంధు పథకం నిరాటంకంగా అమలైంది. వానాకాలం, యాసంగి పంటలకు సకాలంలో రైతుబంధు జమచేశాం. ఎన్నికల అజెండాలో చెప్పని ఎన్నో పథకాలను అమలు చేశాం. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, చేపల పెంపకం వంటివి అమలు చేశాం. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించి ఉద్యోగ అవకాశాలు పెరిగేలా చేశాం. రాష్ట్రంలో 3 మాత్రమే ఉన్న వైద్య కళాశాలల సంఖ్యను 33కి పెంచాం"

## తెలంగాణకు ఏం బీమారి వచ్చింది?

"ఎన్నో అద్భుతాలు సాధించుకున్న తెలంగాణకు ఇవాళ ఏం బీమారి వచ్చింది. కాంగ్రెస్ నేతలు ఎన్నికల ముందు ఎన్నెన్నో చెప్పారు. దిల్లీ నుంచి వచ్చిన నకిలీ గాంధీలు ఎన్నో హామీలిచ్చారు. పింఛను రూ.2 వేలు ఉంటే కాంగ్రెసోళ్లు రూ.4 వేలు వేస్తామన్నారు. మేం రైతుబంధు రూ.10వేలు ఇస్తే.. రూ.15 వేలు ఇస్తామని కాంగ్రెస్ చెప్పింది. చదువుకునే విద్యార్థినులకు స్కూటీలు ఇస్తామన్నారు. రూ.2 లక్షల రుణమాఫీని ఒక్క సంతకంతో రద్దు చేస్తామని చెప్పారు. కల్యాణలక్ష్మి పథకంలో రూ.లక్షతోపాటు తులం బంగారం ఇస్తామన్నారు. ఇప్పటికీ పింఛన్లు పెరగలేదు, రుణమాఫీ పూర్తి కాలేదు. ఎన్నో మాటలు చెప్పి ప్రజలను ఏమార్చారు""ఉచిత బస్సులు పెట్టి మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునే పరిస్థితి తెచ్చారు. ప్రతి చెడు విషయానికి కేసీఆర్ కారణమని చెబుతున్నారు. మమ్మల్ని ఎవరూ నమ్మడం లేదు.. అప్పు పుడతలేదని దివాలా మాటలు మాట్లాడుతున్నారు. హామీల గురించి అడిగితే.. సంక్రాంతి, మార్చి అంటూ గడువులు చెబుతున్నారు. నా కళ్లముందే తెలంగాణ ఇలా అయిపోతుంటే దుఃఖం వస్తోంది. మళ్లీ కరెంట్ కోతలు, మోటార్లు కాలిపోయే రోజులు వచ్చాయి. కేసీఆర్ మంచిగా ఇచ్చిన కరెంట్‌కు ఇవాళ ఏమయిందని అడుగుతున్నాం. భూముల ధరలు ఎందుకు తగ్గాయి? నీళ్లు ఎక్కడికి పోయాయి? వడ్లు కొనే దిక్కులేదు.. కల్లాల్లో రైతులు ఏడుస్తున్నారు. 2014కు ముందున్న పరిస్థితులు మళ్లీ వచ్చాయి" భారాస అధినేత కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.


# స్మితా సబర్వాల్‌తో సహా 20 మంది ఐఏఎస్‌లకు స్థానచలనం




**/హైదరాబాద్,ఏప్రిల్ 27:** తెలంగాణలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు ఆదివారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావును ప్రభుత్వం నియమించింది. శాంతికుమారి ఈ నెల 30న పదవీ విరమణ చేయనుండడంతో ఆమె.. స్థానంలో రామకృష్ణారావుకు బాధ్యతలు అప్పగించింది.గుడ్ గవర్నెన్స్ వైస్ చైర్మన్‌గా శశాంక్ గోయల్‌ను నియమించింది. ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్, పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా సంజయ్‌కు మార్‌కు బాధ్యతలు అప్పగించింది.ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రెటరీగా స్మితా సబర్వాల్, కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీగా దాన కిశోర్, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి (హెచ్‌ఎండీఏ వెలుపల) టీకే శ్రీదేవి, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శిగా (హెచ్‌ఎండీఏ పరిధి) ఇలంబర్తి, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్‌ను నియమించింది. ఫ్యూచర్ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కే శశాంక, జెన్‌కో సీఎండీగా ఎస్ హరీశ్, రాష్ట్ర మానవహక్కుల కమిషనర్ సెక్రటరీ-సీఈవోగా నిఖిల, ఆరోగ్యం-కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్‌గా సంగీత సత్యనారాయణ, దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట దేవస్థానం ఈవోగా ఎస్ వెంకటరావు, సెర్ప్ అదనపు సీఈవోగా పీ కాత్యాయనీదేవి, ఇండస్ట్రీ-ఇన్వెస్ట్‌మెంట్ సెల్ అదనపు సీఈవోగా ఈవీ నర్సింహారెడ్డికి బాధ్యతలు అప్పగించింది.జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవ్‌రావు, టీజీఎంఎస్‌ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌గా ఫణీంద్రారెడ్డి, పంచాయతీరాజ్ - గ్రామీణాభివృద్ధిశాఖ జాయింట్ కమిషనర్‌గా కధివరన్, హైదరాబాద్ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా విద్యాసాగర్, పీ ఉపేంద్రారెడ్డి (నాన్‌కేడర్)ని హెచ్‌ఎం డీఏ సెక్రెటరీగా నియమిస్తూ సీఎస్ ఉత్తర్వులు జారీ చేశారు.

# భారత్ పై అణుబాంబులతో విరుచుకుపడుతాము..హెచ్చరిన పాకిస్థాన్

**పాకిస్థాన్,ఏప్రిల్ 27:** భారతదేశంపై అణు బాంబులతో విరుచుకుపడుతామని పాకిస్థాన్ హెచ్చరించింది. ఆదివారం పాకిస్థాన్ మంత్రి హనీఫ్ అబ్బాసీ భారత్‌పై ఇక బహిరంగ అణ్వాయుధ ప్రతీకార దాడికి దిగుతామని హెచ్చరించారు. ఇప్పటికే తమ వద్ద ఉన్న 130 అణ్వాయుధ వ్యవస్థలను మహరించినట్లు వీటికి తోడుగా ఘోరి, షహీన్, గజ్నవి వంటి క్షిపణులను సిద్ధం చేశామని, ఇక భారతదేశం దారికి రాకపోతే వీటిని ప్రయోగించి తీరుతామని ఆయన హెచ్చరించారు. పాకిస్థాన్‌కు భారతదేశం నీటి సరఫరా నిలిపివేసి చూస్తే ఇక పరిస్థితి ఎంత తీవ్రస్థాయికి వెళ్లుతుందో తాము చెప్పలేమని అన్నారు. ఇక కాబోయే చర్యలు తమ దేశ సైనిక వర్గాలు చూసుకుంటాయి. తమ వద్ద ఉన్న ఆయధాలకు తిరుగులేదు, ఇక ప్రత్యేకించి అణుబాంబుల గురించి చెప్పాల్సిన పనిలేదని మంత్రి వివరించారు. భారత్‌పై ఇక తమది పూర్తి స్థాయి యుద్ధం అని ప్రకటించారు. ఈ మంత్రి ప్రకటన పలువిధాలుగా కలవరం లేవనెత్తింది. తమ దేశంలో పలు చోట్ల అత్యంత వ్యూహాత్మకంగా అణ్వాయుధాలను నిలిపి ఉంచినట్లు ఆయన తెలిపారు. పాకిస్థాన్ గగనతలంపై వైమానిక యానం నిషేధాన్ని అమలు చేస్తే అది భారత్‌కు పిడుగుపాటు అవుతుందని, వెంటనే భారత్‌కు చెందిన పలు వైమానిక సంస్థలు కుప్పకూలుతాయి.ఇండియన్ ఎయిర్‌లైన్స్ పతనం కేవలం భారత ప్రభుత్వ చేతల్లో ఉందని తెలిపారు. తాము అణ్వాయుధాలను కేవలం ప్రదర్శనలకు సిద్ధం చేసుకోలేదని , వీటికి పనిచెప్పే క్షణం ఇప్పటికీ వచ్చిందని వ్యాఖ్యానించారు. బెదిరిస్తే బెదిరిపోం, రెచ్చగొడితే చూస్తూ ఊరుకునేది లేదని, ఏరిపారేస్తామని తెలిపారు. తమ అణ్వాయుధ శక్తి పాటవం గురించి భారత్‌కు సరియైన అవగావహన లేదన్నారు. భారతదేశంపైకి తమ ఆయుధాలు ఏ దిక్కు నుంచి ఎప్పుడు ఏ విధంగా వచ్చిపడుతాయనేది ఎవరికి తెలియదని తెలిపారు. ఇక్కడి



ఖండాంతర భీకర క్షిపణుల గురిని పూర్తిగా భారత్ వైపు నిలిపివుంచామని ,ఇక ట్రిగ్గర్ నొక్కడమే తరువాయి అని, విధ్వంసానికి బాధ్యులు ఎవరు? అనేది తరువాత తెలుసుకుని ప్రయోజనం ఉండదని వ్యాఖ్యానించారు. ఉగ్రదాడుల సాకుతో పాకిస్థాన్‌కు ఏకపక్షంగా నదీ జలాల పంపిణి నిలిపివేస్తారా? గగనతల రాకపోకలకు వీలు కల్పించకుండా ఉంటారా? వీసాల రద్దుకు దిగుతారా? దీని వల్ల నష్టం ఎవరికి తెలుసా? అని ప్రశ్నించారు. ఇప్పటికే ఈ రెండు రోజుల్లోనే భారతీయ వైమానిక రంగం కుదేలు అయింది. మరో పదిరోజులు పోతే పూర్తిగా దివాళాకు వెళ్లుతుందని హెచ్చరించారు పలు ప్రతీకార చర్యలతో భారత్ తనకు తాను శిక్ష విధించుకొంటోంది. ఇది ఓ విధంగా భారత్ స్వీయ లిఖిత మరణశాసనం కానుందని ఘాటుగా స్పందించారు.**పదే పదే ఉగ్ర దాడుల పసలేని వాదన...**ఎప్పుడు ఎక్కడ ఏ విధంగా ఉగ్రదాడులు జరిగినా వాటికి పాకిస్థాన్‌పై నిందలకు దిగడం భారత్‌కు అలవాటు అయింది. అసలు ఎందుకు దాడులు జరిగాయి? ఆ దేశ ఇంటలిజెన్స్ వర్గాల వైఫల్యం గురించి , డీలా పడ్డ భద్రతా బలగాల శక్తియుక్తుల గురించి విశ్లేషించుకోవడం లేదని మంత్రి మండిపడ్డారు. వాణిజ్యపరమైన ఆంక్షలకు దిగడం కేవలం భారత్‌కు తెలుసునా? ఇప్పటికే తమ దేశం పలు ప్రతిచర్యలకు దిగిందని గుర్తు చేశారు. ఇటీవలే పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా అసిఫ్ ఓ ప్రకటన చేశారు. ఇందులో ఆయన తమ దేశం పలు కారణాలతో ఉగ్రవాద సంస్థలకు నిధులు అందించడం ,మద్ధతు నివ్వడం జరిగిందని , శిక్షణ కూడా సాగుతోందని అంగీకరించారు. గత మూడు దశాబ్ధాలుగా ఇదే తంతు సాగుతోందని తెలిపి ఇందుకు ప్రధాన కారణం, తెరవెనుక సూత్రధారులు అమెరికా, యూరప్ దేశాలు, బ్రిటన్ అని విమర్శించారు.ఈ చెత్త పనిని తాము ఇతర దేశాలతో కలిసి సాగిస్తున్నామని , అయితే ఈ తప్పిదంతో తమ దేశం పూర్తిగా కోలుకోలేని రీతిలో దిగజారిందని గుర్తించి చింతిస్తున్నామని కూడా ఓ ఇంటర్వ్యూలో ఈ మంత్రి తెలిపారు. తమ దేశం సోవియల్ యూనియ్ వ్యతిరేక యుద్ధంలో చేరకపోయి ఉంటే, తరువాత 9/11 దాడుల అనంతరం అమెరికాకు అనుకూల ధోరణి అవలంభించకుండా , స్వతంత్రంగా ఉండి ఉంటే ఈ రోజు ఈ పరిస్థితి రాకపోయేదని, తిరుగులేని విజయపథంలో సాగేవారిమని చెప్పారు. అసలు పాకిస్థాన్‌లో ఇప్పుడు లష్కరే తోయిబా ఆనవాళ్లే లేవు. దాడులకు ఇక్కడి నుంచి వ్యూహ రచన సాగిందని, ఉగ్రవాదులు సరిహద్దులుదాటి వెళ్లి దాడులకు దిగుతున్నారని చెప్పడం కేవలం భారతదేశ వైఫల్యం తప్పితే మరోటి కాదని పాకిస్థాన్ మంత్రులు ఇప్పుడు ఎదురుదాడులకు దిగుతున్నారు.

# పహల్‌గామ్ ఉగ్రదాడి కేసులో కీలక మలుపు..

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 27:** ప్రకృతి అందాల నడుమ అత్యంత సౌందర్యంగా ఉండే పహల్‌గామ్‌లో ఈ నెల 22వ తేదీన ఉగ్రవాదులు మారణహోమం సృష్టించారు. పర్యాటకులపై విచక్షణరహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీశారు. ఈ ఘటన యావత్ భారతదేశాన్ని కుదిపేసింది. ఉగ్రవాదలకు వ్యతిరేకంగా అందరిని ఒక తాటిపైకి తెచ్చింది. ఉగ్రవాదులను, వారిని భారత్‌పైకి ఉసిగొల్పుతున్న పాకిస్థాన్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఈ కేసును భారత భద్రత బలగాలు, జమ్ము కశ్మీర్ పోలీసులు సంయుక్తంగా దర్యాప్తు చేస్తున్నాయి. అయితే ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్‌ఐఎ)కి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అప్పగించింది. ఘటన జరిగిన సమయంలో ఉగ్రవాదులను చూసిన పర్యటకులను పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, ఉగ్రవాద నిరోధక సంస్థకు చెందిన పోలీస్ సూపరింటెండెంట్ పర్యవేక్షణలో విచారిస్తున్నట్లు ఎన్‌ఐఎ అధికారులు తెలిపారు.పహల్‌గామ్‌లోకి ప్రవేశించే, బయటకు వెళ్లే మార్గాలను ఫోరెన్సిక్ బృందం సహాయంతో తనిఖీలు చేస్తున్నట్లు ఎన్‌ఐఎ అధికారులు తెలిపారు. ఘటనస్థలంలో తీసుకున్న ఫోటోలను క్షుణ్ణంగా




పరిశీలిస్తున్నామని.. ఎవరైనా అనుమానితులను గుర్తిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రజతోత్సవం సభ ఎవరి కోసం దేనికోసం ఏమి సాధించావని కాళేశ్వర్ ప్రాజెక్టు కాటికి పోయిందని

**నాయకులు ఈ కింద ప్రశ్నలకు సమాధానం చెప్పండి.**

1. దళితున్ని ముఖ్యమంత్రి చేసినామని చెప్పేందుకా... ?
2. దళితులకు డబుల్ బెడ్రూమ్ ఇళ్లు కట్టించినందుకా...?
3. దళితులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?
4. గిరిజనులకు 3 ఎకరాల భూమి ఇచ్చినందుకా.. ?
5. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చామని చెప్పేందుకా.. ?
6. ముస్లీం లకు 12 శాతం రిజర్వేషన్లు ఇచ్చినందుకా... ?
7. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇచ్చినందుకా... ?
8. తెలంగాణ యువతకు కాకుండా తన కుటుంబంలో అందరికి కొలువులు ఇచ్చినామని చెప్పేందుకా... ? 9. ప్రగతి భవన్ కి ఎవరిని రానియకుండా ప్రజలను కలవకుండా పాలించినందుకా.? 10. నేరేళ్ళ లో దళిత యువకులను చిత్ర హింసలు పెట్టినందుకా.. ?11. ఖమ్మంలో రైతులకు బేడీలు వేసి జైలుకు పంపినందుకా...?12. తెలంగాణలో మహిళల మీద దాడులు జరుగుతుంటే మౌనంగా ఉన్నందుకా...?13. నాయకుల వారసులు మహిళల మీద దాడులు చేస్తే కాపాడినందుకా...?14. ఇసుక దందా చేసి వేల కోట్లు కాజేసినందుకా...?15. గ్రామ పంచాయతీలకు నిధులు ఇవ్వనందుకా... ?16. సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులకు బిల్లులు ఎగ్గొట్టినందుకా...?17. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించనందుకా... ?18. %ఋుజ% ద్వారా టీచర్ల కొలువులు ఇవ్వనందుకా...? 19. ఇంటర్ విద్యార్థులు 20 మందిని పొట్టన పెట్టుకున్నందుకా...?20. పదవ తరగతి పరీక్ష పత్రాలు లీక్ చేయించినందుకా..?21. ప్రభుత్వ కొలువల ప్రశ్నా పత్రాలు లీక్ చేసినందుకా..?22. మిషన్ భగీరథ ద్వారా దోచుకున్నందుకా ...?23. కాళేశ్వరం మేడిగడ్డ పేరిట లక్ష కోట్లు దోచుకున్నందుకా...?24. ధరణి పేరిట భూములు తమ అనుచరుల పేరు మీద పట్టాలు చేయించుకున్నందుకా...? 25. కల్వకుంట్ల కవిత లిక్కర్ కుంభకోణం చేసి వందల కోట్లు దోచుకున్నందుకా...?26. ఈ కార్ రేస్ ద్వారా కేటీఆర్ ప్రభుత్వ నిధులు పక్కదారి పట్టించినందుకా..?27. అధికారం అడ్డంపెట్టుకుని అందరి ఫోన్ లు ట్యాపింగ్ చేసినందుకా...? 28. డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ మాఫియాను నడిపినందుకా...? 29. ఎస్సీ కార్పొరేషన్ నిధులు పక్కదారి పట్టించినందుకా...? 30. దళిత ఉప ముఖ్యమంత్రి రాజయ్య ను బర్తరఫ్ చేసినందుకా...?31. భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం మార్చాలని అన్నందుకా... ?32. ప్రభుత్వ ఉద్యోగులకు 15 వ తారీకు తరువాత జీతాలు ఇచ్చినందుకా...?33. మిషన్ కాకతీయ పేరిట కమీషన్ లు మింగినందుకా...?34. తెలంగాణ రాష్ట్రంలో పదేళ్ళు అధికారంలో ఉండి నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వనందుకా.. ?35. తెలంగాణ మలిదశ ఉద్యమకారులను నట్టేట ముంచినందుకా.. ?36. ?కాళేశ్వర్ ప్రాజెక్ట్ పేరుతో లక్ష కోట్లు కాజేసి , అది కూలిపోవడం కారణం కేసిర్ బాద్యత కాదా? పదేళ్ళు అధికారంలో ఉండి ఏం సాధించామని గొప్పలు చెప్పుకోవడానికి మీ రజతోత్సవం.అసలు పార్టీ గా మార్చి 3 ఏళు అలాంటప్పుడు 3వ సంవత్సరం కావాలి కానీ పార్టీ 22 ఏళ్ళు కలిపి 25 ఏళ్ళు అంటే ఎలా... ?యావత్ తెలంగాణ సమాజం ఆలోచించాలి ఫామ్ హౌస్ లో నిశాలో ఉండి అసెంబ్లీ కి రాని ప్రతి పక్ష నాయకుడు కేసీఆర్, ఆయన కొడుకు పిట్టల దొర కేటీఆర్, ఏతుల ఎత్తు హరీష్ రావు తుపాకీ రాముడుని మించిన మాటలు విని మీ సమయం వృధా చేసుకోకండి.ఎద్దులతో బండ్ల ర్యాలీ చేసి అన్యాయంగా ఒక ఎద్దును బలి చేశారు బిఆర్ఎస్ వారు ..ఏబొద్దిరెడ్డిప్రభాకర్‌రెడ్డి ఏఐసిసి సభ్యులు .హన్మకొండ వరంగల్

## వాసవి మిత్రమండలి అమావాస్య అన్నదానం, వృద్ధులకు పింఛన్ల పంపిణీ



**ఉప్పల్, ఏప్రిల్ 27(న్యూస్ 9):** వాసవి మిత్ర మండలి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈసీఐఎల్ ఎక్స్ రోడ్‌లో అమావాస్య అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ కల్వ సుజాత గుప్త హాజరయ్యారు .అనంతరం కుషాయిగూడకు చెందిన పేద వృద్ధులు మాలే వరమ్మ, కొండూరి విజయ, తో దుపునూరి ఉమారాణి మరియు పడకంటి కమలమ్మ లకు నెలకు వెయ్యి రూపాయల చొప్పున పింఛన్ మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్ర మంలో వాసవి మిత్రమండలి అధ్యక్షులు పెద్ది నాగరాజు గుప్త, ప్రధాన కార్యదర్శి రెబెల్లి శ్రీనివాస్ గుప్త, ఉపాధ్యక్షులు నంగునూర్ అశోక్ గుప్తా, చెన్న చక్రపాణి గుప్త, తాటి శ్రీనివాస్ గుప్త, కార్యదర్శులు బాచెల్లి నవీన్ గుప్తా, చందా సంతోష్ గుప్త, బల్లి శ్రీధర్ గుప్త, కార్యవర్గ సభ్యులు మిరియాల అరుణ్ కుమార్ గుప్తా, ఉప్పల ఆంజనేయులు గుప్తా, రాయి కంటి వేణు గుప్త తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం చందనోత్సవానికి సర్వం సిద్ధం

**విశాఖపట్నం ::**అప్పన్న చందనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన హెూం మంత్రి వంగలపూడి అనితరెండు లక్షల మంది భక్తులు వస్తారని అంచనా ఉంది ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసాంసమాన్య భక్తులకు అధిక ప్రధాన్యత ఇస్తున్నాం హెూం మంత్రి అనిత,ఈనెల 30న సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక చందనోత్సవం ఘనంగా జరగనుంది. ఉత్సవ ఏర్పాట్లను రాష్ట్ర హెూం మంత్రి వంగల పూడి అనిత పరిశీలించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న మంత్రికి ఆలయ అధికారులు సంప్రదాయ బద్ధంగా స్వాగతం పలికి, స్వామివారిచిత్రపటం, ప్రసాదం అందజేశారు. పండితులు వేదాశీర్వచనాలు అందించారు.ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ,



సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ, వారి సౌకర్యాల కోసం అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు.ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, పెద్ద సంఖ్యలో బస్సులుఅందుబాటులో ఉంటాయి అని తెలిపారు. గతంలో ఎన్నడు లేనివిధంగా ఐదుగురుమంత్రులతో కూడిన బృందం సమీక్షించారన్నారు .అంతరాలయ దర్శనాలు ఉదయం ఆరు గంటలకు ముగిసేలా ఏర్పాట్లు చేశామన్నారు.ఇటీవల ఎన్డీయే ప్రభుత్వ అధ్వర్యంలో జరిగిన అనేక ఆలయ ఉత్సవాలవిజయవంతం నేపథ్యంలో ఈ ఉత్సవం పట్ల భక్తుల్లో విశ్వాసం పెరిగిందని, స్వామివారి నిజరూప దర్శనానికి సుమారు రెండు లక్షల మంది భక్తులు హాజరయ్యే అవకాశం ఉందని హెూం మంత్రి అనిత తెలిపారు.

## మారుతి మిత్రమండలి అమావాస్య అన్నదానం



**ఉప్పల్, ఏప్రిల్ 27(న్యూస్ 9):** అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని కుషాయిగూడ శివాంజనేయ దేవస్థానం అధ్యక్షుడు గట్టమనేని సుబ్బారావు అన్నారు. ఆదివారం చైత్ర అమావాస్య సందర్భంగా మారుతీ మిత్రమండలి ఆధ్వర్యంలో జరిగిన అమావాస్య అన్నదాన కార్యక్రమానికి ఆయన గుంటి ఆంజనేయులు యాదవ్, అల్లాదుర్గం సతీష్‌లతో కలిసి అతిథిగా హాజరయ్యారు. ముందుగా పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మారుతీ మిత్రమండలి బాధ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మారుతి మిత్రమండలి అధ్యక్షుడు గురుమంచి అశోక్ చారి, ప్రధాన కార్యదర్శి వరుగంటి హనుమంతు, కోశాధికారి మచ్చబాబు గౌడ్, గోపాల్ రెడ్డి, గోపాల్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి గ్రామం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారిని దర్శించుకున్న జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు

**విశాఖపట్నం :**
పెందుర్తి నియోజకవర్గం జీవీఎంసీ 96 వార్డ్ పెందుర్తి గ్రామం గ్రామ దేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి పండుగ మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా అమ్మవారిని దర్శించు కుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు శ్రీ పంచకర్ల రమేష్ బాబు వీరితోపాటు మాజీ శాసనసభ సభ్యులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ పీలా గోవింద సత్యనారాయణ గారు, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ 96 వ వార్డు కార్పొరేటర్ శ్రీ పీలా



శ్రీనివాసరావు గారు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ పెందుర్తి గౌరీ సంఘం అధ్యక్షులు వేగి పరమేశ్వర రావు , భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ కన్వీనర్ గొర్లి రామునాయుడు ,సీనియర్ నాయకులు వేగి దివాకర్ , ఇందల రమణ, బల్రెడ్డి అప్పారావు ,వార్డు అధ్యక్షులు డిబిఎల్ నాయుడు , సేనాపతి సోమశేఖర్ ,కర్రి కనకరాజు , బయలపూడి హరి గోపాల్ , నగేష్ గ, కోరుబిల్లి సుందర్ రావు గారు, బల్ రెడ్డి రామకృష్ణ , లక్ష్మీ గోవింద్ , నరేష్ గారు,సబ్బవరపు రవి గారు, త్రినాధ్ గారు, సరగడం బుజ్జి, టీ.కృష్ణ మూర్తి మొదలగు వారు స్థానిక గ్రామ పెద్దలు ముఖ్య నాయకులు మరియు పెందుర్తి మండలం ఉమ్మడి ఎన్డీఏ మహాకూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవడం జరిగినది.

## సూర్య సన్నాఫ్ సత్యస్వాతిగా అవార్డు ప్రధానం.



**విస్సన్నపేట : న్యూస్-9(ప్రతినిధి కమలాకర్)**

విశ్వ నట భారతి లేడీ బాస్ విజయశాంతి నటించిన అర్జున్ సన్నాఫ్ వైజయంతి చిత్రం విడుదల సందర్భంగా శాంతి యువసేన ద్వారా ప్రముఖ నటి విజయ శాంతితో అనుబంధం కలిగిన డాక్టర్ పరుచూరి విజయలక్ష్మి కౌతా పూర్ణానందం కళా వేదిక ద్వారా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అర్జున్ సన్నాఫ్ వైజయంతి పేరిట ప్రముఖ మధుర గాయని ఆశిష్ స్టూడియోస్ అధినేత వ్యవస్థాపకులు వారి కుమారుడు సూర్య లకు ఎంతో ప్రతిష్ఠాత్మిక పురస్కార అవార్డు ప్రధానం చేయటం జరిగింది ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ చిత్రంలో తల్లి కొడుకులుగా ఈ చిత్రానికి నటన ద్వారా ఎంత ప్రాధాన్యత సంతరించుకుందో సత్యస్వాతి వారి కుమారుడు సూర్య ల నిజ జీవితంలో వస్తావా రూపంగా కనిపిస్తుందని తల్లి కొడుకులు అంటేనే ఈ ఈ పేర్లు గుర్తులు వచ్చేలా ఉంటుందని ఇంతటి సాదృశ్యత కలిగిన కుటుంబ నేపథ్యం సమాజానికి మంచి సందేశంగా తల్లి కొడుకుల మధ్య చక్కని సందేశంగా ప్రస్తుత సమాజంలో బంధాలకు విలువలు కనుమరుగైతున్న తరుణంలో తల్లి దండ్రులను పట్టించుకొని పిల్లలను చూస్తున్న అనేక సందర్భాలకు కనువిప్పుగా తల్లిని అంటిపెట్టుకొని నేను ఉన్నాను బరోసా ఇవ్వటం అంతకు మిచ్చి తల్లిగా సత్యస్వాతి కొడుకును పెంచిన పద్ధతి ఇంకా ఇలాంటి కొడుకులు ఉన్నారా?అనే సందేహానికి ప్రత్యక్ష సాక్ష్యంగా ఉండటం ఘర్విచ దగిన విషయంగా చెప్పవచ్చు అని ఆమె ప్రశంసల వర్షం కురిపించారు ఈ కార్యక్రమంలో ప్రముఖ చిత్ర అభిమాన సంఘ సభ్యులు మరియు ప్రముఖులు డేవిడ్ రాజ్,కారుమంచి రాజు,ప్రభల శ్రీనివాస్, చిట్టిబాబు తదితరులు అవార్డు అందించిన వారిలో ఉన్నారు.ఇంతటి ఖ్యాతి కలిగిన అవార్డు అందుకోవటం సంతోషంగా ఉందని అభిమానులు శ్రేయోభిలాషులు ఆత్మీయులు శు భాకాంక్షలు తెలియచేసారు.

# లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే మే 20 దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి

**విశాఖపట్నం :**
ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేను జయప్రదం చేసి లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే మే 20 దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి.అచ్యుతాపురం సిఐటియు మండల విస్తృత సమావేశం మండల కన్వీనర్ కే .సోము నాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ .శంకరరావు జిల్లాఉపాధ్యక్షులు ఆర్ .రాము మాట్లాడుతూ కార్మికుల బలిదానాలతో 8 గంటల పని సాధించిన ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే నుకార్మికులందరూపతాకావిష్కరణలో పాల్గొని సంస్కృతిక, సేవా కార్యక్రమాలు చేయాలని, కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం దొంగచాటుగా కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ కింద



మార్చి వాటిని అమలు చేయడం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది దీనిని నిరసిస్తూ దేశంలో ఉన్న అన్ని కార్మిక , రైతు సంఘాలు మే 20 తేదీన దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చాయి. ఈ చట్టాలు అమలు జరిగితే ఇప్పుడున్న కార్మిక హక్కులు ఉండవని ప్రైవేటీకరణ, కాంట్రాక్టు పద్ధతిలో అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం వంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం తీవ్ర ఇబ్బందులు గురవుతారని ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జరిగే సమ్మెలో కార్మికులందరిలో ప్రచారం నిర్వహించి మే 20 నజరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరారు .అనంతరం లేబర్ కోడ్లను రద్దు చేయాలని బుక్లెట్ విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాజన్న.సత్తిబాబు, ఎస్ ఈ జెడ్ కార్మికులు గొర్లె. సత్తిబాబు ,రాముఅప్పలరాజు ,ఆటో యూనియన్ నాయకులు తట్ట. రాజు ,నాయుడు, మోటార్ యూనియన్ నాయకులు రామకృష్ణ ,గణేష్ ,చిల్లర వర్తకుల సంఘం నాయకులు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారుల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి

**విశాఖపట్నం :**
ప్రభుత్వానికి ధన్యవాదములు రాష్ట్ర మత్స్యకార నాయకుల సమావేశం లో నేతలుఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సంప్రదాయ మత్స్యకార కులాల సంక్షేమ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో నేడు విశాఖ పట్నం పౌరగ్రంథాలయ సమావేశ మందిరంలో రాష్ట్ర మత్స్యకార ఉపకులాల ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో మత్స్యకార నాయకులు పార్టీలకతీతంగా హాజరై, తమ సామాజిక వర్గాల అభివృద్ధికి అనుకూలంగా ఏ పార్టీ అయినా మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.సమావేశంలో, మత్స్యకార కులాలకు అన్యాయం చేస్తున్న జి.ఓ. నెం.217 రద్దు చేసినందుకు, జీవన భృతిని రూ.20,000కు పెంచినందుకు, ఆయిల్ సబ్సిడీ, వేట పరికరాల పంపిణీతో పాటు పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నం దుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్య



మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వాన్ని సభ ప్రశంసించింది.మత్స్యకార ఉపకులాల రాజకీయ, ఆర్థిక, ఉపాధి, విద్యా రంగాల్లో పూర్తి స్థాయిలో మద్దతు అందించేందుకు కూటమి ప్రభుత్వంతో సహకారం కొనసాగించాలని నిర్ణయించారు. గత ప్రభుత్వ కాలంలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి కృషి చేయాలని రాబోయే రోజుల్లో 14 మత్స్యకార ఉపకులాలు ఐక్యంగా ముందుకు సాగాలని తీర్మానం చేశారు.ఈ సమావేశం లో రాష్ట్ర అధ్యక్షుడు నడకుదిటి అర్జున్, ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, తో పాటు పీజీ అప్పారావు,తెప్పల శాంతారామ్, కాటా గోపి, తుమ్మల రమేష్,మాతా గురునాథరావు, పుట్టా శివ,సాయి బల రాం,జీవి రమణారావు,అంగ కృష్ణ,పలపల శ్రీనివాసరావు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన మత్స్యకార నాయకుల ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## విశాఖ అభివృద్ధి కోసమే మేయర్ ని మారుస్తున్నాం గండి బాబ్జి

**విశాఖపట్నం :**పిలాశ్రీనివాసరావుకి మేయర్ అభ్యర్థి గా బి ఫాం అందజేస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి మేయర్ మార్పు విశాఖ కోసమే జరుగుతుంది అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పీలాశ్రీనివాసరావు కి బీఫాం బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ఐదేళ్ల పాలనలో రాష్ట్రం అధోగతి పాలైతే నాలుగేళ్ల జీవీఎంసీ వైసిపి పాలనలో విశాఖ అభివృద్ధి కుంటు పడిపోయిం దని అన్నారు. కూటమి పాలనలో విశాఖను అభివృద్ధి అభివృద్ధి చేయాలనే దృక్పథంతో కూటమి నాయకులు మేయర్ ను మార్చాలని నిర్ణయించారని చెప్పారు.రాష్ట్రంలో కూటమి పాలనతో రాష్ట్రం అభివృద్ధి జరుగుతున్నది. ఇప్పుడు మేయర్ మార్పుతో విశాఖపట్నం మరింత అభివృద్ధి చెందుతుందని బాబ్జి ఆశాభావం వ్యక్తం చేశారు.

## రజతోత్సవ సభకు తరలిన గులాబీ శ్రేణులు

**కడ్తాల్, ఏప్రిల్ 27 :** తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పురుడు పోసుకున్న భారత రాష్ట్ర సమితి రజతోత్సవ మహాసభకు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. అన్ని గ్రామాల్లో పార్టీ జెండా లను ఆవిష్కరించారు. తరలివెళ్లినవారిలో మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సింగల్ విండో చైర్మన్ వెంకటేష్, మాజీ సర్పంచులు లక్ష్మి నర్సింహారెడ్డి, సులోచన సాయిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ ఉప సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


# ఉగ్రవాదుల దాడిలో మృతులకు నివాళులర్పించిన విశాఖ జర్నలిస్టులు

**విశాఖపట్నం :**కాశ్మీర్లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన భారతీయులకు విశాఖలో జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆర్కే బీచ్ కాళీమాత ఆలయం వద్ద కొవ్వొత్తుల వెలిగించి ప్రాణాలకు కోల్పోయిన అమాయకుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అదే సమయంలో పార్క్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలపై భారత్ ప్రభుత్వం ధీటుగా సమాధాన చెబుతోందని ఈ విషయం లో పూర్తిగా వర్కింగ్



జర్నలిస్టులో భారత్ ప్రభుత్వానికి అండగా నిలుస్తారని ప్రకటించారు. ఏపీయూడబ్ల్యూజే విశాఖ యూనిట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు కే రాము... ఆర్ రామచంద్రరావు... ఏపీ స్టేట్ కౌన్సిల్ సభ్యులు డి. హరినాథ్... కలం వాసు... ఏపీ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే చంద్ర మోహన్... ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు చందు యాదవ్ .రవి.. .గూగుల్ శ్రీనివాస్. ఏపీయూడబ్ల్యూజే ఉపాధ్యక్షులు మెట్ట కృష్ణారావు... ఏపీయూడబ్ల్యూజే సభ్యులు వాసుపల్లి అప్పలరాజు... ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## ఆ ఏపీ మంత్రి అంతే.. మారరంటే మరరా



**గుంటూరు:**కూటమి సర్కారులోని కొందరు మంత్రులపై పబ్లిక్ టాక్ భిన్నంగా ఉంది. కొందరు పనిచేస్తుంటే.. మరి కొందరు ప్రచారానికి పరిమితం అవుతున్నారని ప్రజలే చెబు తున్నారు. మరికొందరు కేవలం ప్రతి పక్షంపై విమర్శలు చేసేందుకు మాత్రమే పరిమితంగా వ్యవహరిస్తున్నారని చెబు తున్నారు. ఉదాహరణకు నిమ్మల రామా నాయుడు గురించిపాజిటివ్ టాక్ ఉంది. ఆయనను పనిరాక్షసుడిగా పేర్కొంటున్నారు.అదేసమయంలో కొండపల్లి శ్రీనివాస్ వ్యవహారం.. హైప్రొఫైల్‌గా ఉందని ప్రజలే చెబుతున్నారు. ఆయన ఎవరినీ కలవరు. కలిసినా... రెండు మూడు నిమిషాలకు మించి మాట్లాడడం లేదు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు అధికారులు ఉన్నారని చెబుతున్నారట. ఇక, హోం మంత్రి అనిత వ్యవహారం.. హోం శాఖలోనే చర్చగా మారింది. విషయంపై పెద్దగా పట్టులేదని ప్రత్యక్షంగా ఆమె గురించి కామెంట్లు వినిపిస్తున్నాయి.సత్యకుమార్ యాదవ్ బీజేపీ నాయకుడే అయినా.. ఆయన గురించి కొంత పాజిటివ్ టాక్ మరింత ఎక్కువ గా నెగిటివ్ టాక్ వినిపిస్తోంది. ఆయన వ్యవహారం కూడా.. పార్టీలోనూ.. ప్రభుత్వంలోనూ చర్చగానే ఉంది. మహిళా మంత్రుల్లో సవిత నియోజకవర్గంలో మైనస్ అవుతున్నారు. రాష్ట్రంలో ప్లస్ అవు తున్నారు. ఆమె వయసు రీత్యా కొంత ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. మంత్రిగా బాగానే పనిచేస్తున్నారు. కానీ, నియోజకవర్గంలో రాజకీయాలను లైన్‌లో పెట్టలేక పోతున్నారని ప్రజలు చెబుతున్నారు.ఇక, అన్ని విషయాలను మంత్రి నారా లోకేష్ చూస్తున్నారన్నది మరోటాక్. ఇది మంచిదే అయినా.. ప్రతి విషయం ఆయనకు చెప్పాలని మంత్రులు చెబుతుండడం చూస్తే.. కొంత వరకు.. ఇబ్బందిగానే ఉంది. ఇటీవల ఉమ్మడి గుంటూరుకు చెందిన మంత్రి ఒకరు.. మంత్రిని అడిగి ఏర్పాట్లు చేస్తామని చెప్పారు. కానీ, ఆయన సీనియర్ నాయకుడు. దీంతో మంత్రుల వ్యవహారం ఇంతేనా? అనేది పబ్లిక్ టాక్. మరి ఇది ముందు ఎటు దారి చూడాలి.

## టైమింగ్ లో ఇండిగో టాప్.. ఏడాదిలో ఫ్లైట్ జర్నీల వృద్ధి ఎంతంటే



**ముంబయి:**దేశంలో విమానయానం అంత కంతకూ పెరుగుతోంది. తాజాగా మార్చి నెలకు సంబంధించి దేశ వ్యాప్తంగా సాగిన విమాన ప్రయా ణాలకు సంబంధించిన నివేదిక సిద్ధమైంది. గత ఏడాది మార్చితో పోలిస్తే ఈ ఏడాది అదే నెలలో వృద్ధి రేటు 8.79 శాతం ఉండటం గమనార్హం. దీనికి సంబంధించిన అధికారిక గణాంకాలు తాజాగా విడుదల య్యాయి. ఈ మార్చి మొత్తం కలిపి 1.33 కోట్ల మందికి సేవలు అందించినట్లుగా పేరకొన్నారు. దేశీయ ప్రయాణికులకు సంబంధించి తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే..మార్చిలో మొత్తం దేశీయ ప్రయాణాల్లో ఇండిగో టాప్ లో నిలిచింది. ఈ సంస్థకు చెందిన విమానాల్లో 93.1 లక్షల మంది ప్రయాణాలు చేశారు. మొత్తం మార్కెట్ వాటాలో ఇండిగో వాటా 64 శాతం. ఆ తర్వాతి స్థానంలో ఎయిర్ ఇండియా గ్రూపు నిలిచింది. ఈ సంస్థ కింద ఎయిర్ ఇండియా.. ఎయిర్ ఇండియా ఎక్స్ ప్రెస్ బ్రాండ్లు ఉన్నాయి. మార్చిలో 38.8 లక్షలమంది ప్రయాణికుల్ని చేరవేయటం ద్వారా 26.7 శాతం వాటానుసొంతం చేసుకుంది.ఈ రెండు సంస్థల తర్వాత ఆకాశ ఎయిర్ 7.2 లక్షల మంది ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేరవేయటం ద్వారా ఆరు శాతం మార్కెట్ వాటాను సొంతం చేసుకుంది. ఇక.. స్పైస్ జెట్ విషయానికి వస్తే 4.8 లక్షల మంది ప్రయాణికుల్ని వారి గమ్యస్థానాలకు చేరవేయటం ద్వారా 3.3 శాతం వాటాను సొంతం చేసుకుంది. టైమింగ్ విషయంలో ఇండిగో టాప్ గా నిలిచింది .కచ్చితమైన సమయ వేళల్ని పాటించే విషయంలో ఇండిగో 88.1 శాతంతో తొలిస్థానంలో నిలి చింది. ఆ తర్వాతి స్థానంలో ఆకాశ ఎయిర్ 86.9 శాతంలో నిలిచింది. ఎయిరిండియా గ్రూపు 82 శాతంతో మూడో స్థానంలో.. స్పైస్ జెట్ 72.1శాతంతో తర్వాతి స్థానంలో నిలిచింది.

## విష్ణు వర్సెస్ గంటా.. లడాయి ఇప్పటిది కాదుగా



**అమరావతి :** ఇద్దరూ కూటమి నాయకులే. ఇద్దరూ సీనియర్లే. కానీ.. రోడ్డున పడ్డారు. మీడియా చూస్తోందన్న విషయాన్ని కూడా మరిచి.. వాదు లాడుకున్నారు. ఈ వ్యవహారం.. కూటమి పార్టీల్లో ఉన్న అంతర్గత కుమ్ములా టలను పట్టి చూపింది. అంతేకాదు.. సీనియర్ల మధ్య వివాదాలు రోడ్డెక్కడం.. నువ్వె ంత? అంటూ.. వ్యాఖ్యలు చేసుకోవడం వంటివి అంతర్గతంగా ఉన్న కుమ్ములాటలను రోడ్డున పడేసినట్టు అయింది. వ్యవహారం.. ఇక్కడితో పోతుందా? అనేది ప్రశ్న. కానీ.. గతంలో ఉన్న అనుభవాలను చూస్తే.. బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుకు, మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మధ్య పాత వివాదాలు కూడా ఉన్నాయి. మంత్రిగా గంటా ఉన్న సమయంలో కూడా.. విష్ణుకుమార్ రాజు ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆ సమయంలో పాఠశాలలకు వేసిన రంగులు, సున్నాలు, కొన్న ఫర్నిచర్ విషయంలో అవినీతి జరిగిందని విష్ణు ఆరోపించారు.ఇదేదో బయట జరిగిన వ్యవహారం కాదు. అసెంబ్లీ సాక్షిగానే అప్పట్లో విష్ణుకుమార్ చిర్రెత్తేలా మాట్లాడారు. పాఠశాల విద్యలో అవినీతి.. పాఠాలు నేర్పుతున్నారని సభలోనే వ్యాఖ్యానించారు. దీనిపై అప్పట్లో నాలు గు రోజుల పాటు గంటా వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది.

## పహల్గామ్ దాడి దర్యాప్తు అప్పగింత



**న్యూఢిల్లీ :**పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడితో భారత్ పాకిస్తాన్ పై తీవ్ర స్థాయిలో మండిపడుతోంది. ఉగ్రదాడి మీద దర్యాప్తును ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం అంటే నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్ప గించింది. ఈ విషయంలో చురుగ్గా ఉంది. దర్యాప్తు సంస్థ ఇప్పుడు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబి ంచనుంది. దీని కోసం స్థానిక పోలీసుల నుండి పహల్గామ్ దాడికి సంబంధించిన కేస్ డైరీ, కూడా తీసుకోనుంది. అయితే అంతకు ముందు కూడా చురుకుగా ఉండి పహల్గామ్‌లోని సంఘటనా స్థలాన్ని పరిశీలించింది.ఏప్రిల్ 22న జరిగిన ఈ ఉగ్రదాడిలో ఉగ్రవాదులు పర్యాటకులను లక్ష్యంగా చేసుకున్నారు. అందుకే భారత్ పాకిస్తాన్‌పై పెద్ద చర్య తీసుకుంటూ సింధు జలాల ఒప్పందం ప్రకారం నీటిని నిలిపివేసింది. దీనితో పాటు మరో నాలుగు కీలక నిర్ణయాలు తీసుకుంది. భారతదేశం తీసుకున్న ఈ చర్యలతో పాకిస్తాన్ కలవరపడుతోంది. భారత్‌లో ఉగ్రదాడిని దర్యాప్తు చేస్తున్నట్లే, పాకిస్తాన్‌లో ఇలాంటి దాడులను దర్యాప్తు చేసే సంస్థ ఏదో ఈ కథనంలో తెలుసుకుందాం.పాకిస్తాన్‌లో ఏ సంస్థ దర్యాప్తు చేస్తుంది?పాకిస్తాన్‌లో ఉగ్రదాడుల దర్యాప్తు, సరిహద్దు నియంత్రణ, నేర దర్యాప్తును ఫెడరల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీఉంది. ఉగ్రవాదం, గూఢచర్యం, నేరాలు, అక్రమ రవాణాతో పాటు ఉల్లంఘనలు, ఇతర ప్రత్యేక నేరాలకు వ్యతిరేకంగా కార్యకలాపాలను నిర్వహిస్తుంది.

## హీమోఫిలియా బాధితులు భారత్ లోనే ఎక్కువ

### : డాక్టర్ విక్రమ్ కుమార్




**హైదరాబాద్ :**హైదరాబాద్ ప్రపంచంలో ఇండియాలోనే హీమోఫిలియా బాధితులు ఎక్కువ మంది ఉన్నారని ప్రముఖ హీమోటలాజీ వైద్య నిపుణులు విక్రమ్ కుమార్ వెల్లడించారు. ఇతర దేశాల్లో కంటే భారత్‌లోనే హీమోఫిలియా బాధితుల సంఖ్య పెరుగుతూ వస్తోందన్నారు. వరల్డ్ హీమెఫిలియా డే ను పురస్కరించుకుని రాజ్‌భవన్ రోడ్‌లోని అశ్విన్ హాస్పిటల్ లో హీమోఫిలియా హైదరాబాద్ చాప్టర్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన కార్యక్రమంతోపాటుగా అదే విధంగా ఇదే హాస్పిటల్‌లో వ్యాధి బాధితులకు ఉచిత సేవలందించేందుకు ఏర్పాటు చేసిన హీమోఫిలియా ట్రిట్ మెంట్ సెంటర్ కు ఏడాది పూర్తైన సందర్భంగా వ్యాధిగ్రస్తులకు తపాడియా దయాగ్నస్టిక్ నిర్వహించారు.

# గుంటూరు మేయర్ పీఠానికి ఎన్నిక వేడెక్కిన పాలిటిక్స్

**గుంటూరు :**గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ పీఠానికి ఎన్నిక జరగనున్న నేపథ్యంలో రాజకీయాలు హీటెక్కాయి. కాగా.. ఈ పదవికి కూటమి తరపున టీడీపీ నాయకుడు కోవెలమూడి రవీంద్ర.. ఉరఫ్ నానీ పేరు ఖరారైంది. ఈ క్రమంలో ఈ నెల 28 వ తేదీన మేయర్ ఎన్నిక నిర్వహించేందుకు నగరపాలక సంస్థ ఏర్పాట్లు ముమ్మరం చేస్తోంది. మేయర్ ఎన్నిక నిర్వహణకు ఎన్నికల అధికారి, సంయుక్త కలెక్టర్ భార్గవ్ తేజ ను ఎన్నికల కమిషన్. నియమించింది. తేజ ఆదేశాలతో నగరపాలక అధికారులు మేయర్ ఎన్నిక ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ నెల 28న మేయర్ ఎన్నిక ఉంటుందని ఇప్పటికే కార్పొరేటర్లు, ఎక్ అఫీషియో సభ్యులకు సమాచారం అందించారు. మేయర్ అభ్యర్థిగా రవీంద్ర పేరును ఎంపిక చేశారు. టిడిపికి చెందిన నగరపాలక సంస్థ ఫ్లోర్ లీడర్ కోవెలమూడి నానీ పేరును పార్టీ నేతలు



ఖరారు చేశారు. గుంటూరు తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు శాసనసభ్యులు నసీర్, గల్లా మాధవి, రామాంజనేయులుతోపాటు ఒక మంత్రి సోదరుడుతో కలిసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగానే నాని పేరును ఖరారు చేశారు.చిత్రం ఏంటంటే.. ఈ పదవికి రెండో పేరు ప్రతిపాదనలు కూడా రాలేదని తెలిసింది. దీంతో కూటమి నేతలు బీఫారం నానికే ఇవ్వాలని నిర్ణయించారు. ఇప్పటికే ఆరు స్థాయీ సంఘం పదవులను కైవసం చేసుకున్న ఊపుతో ఉన్న టిడిపి మేయర్ పీఠాన్ని దక్కించుకోవాలని కూటమి పక్షాలు పట్టుదలతో ఉన్నాయి. మేయర్ అభ్యర్థిగా ఫ్లోర్ లీడర్ కోవెలమూడి రవీంద్ర పేరును ఖరారు చేశారు.ఒక సమయంలో మార్కెట్ యార్డు చైర్మన్ గా పేరు పరిశీలనలో ఉన్నా చివరకు మేయర్ గా నానీ నే ప్రజాప్రతినిధులు ఖరారు చేశారు. ఇదిలావుంటే.. మరోవైపు వైసీపీ నుంచి అభ్యర్థిని ఒకరిని బరిలోకి దింపుతామని ఆ పార్టీ నాయకులు ప్రకటించారు. ఆపార్టీ నాయకుడు వెంకట రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరుగుతోంది. వైసీపీ తమ పార్టీ కార్పొరేటర్లకు విప్ జారీ చేసింది. టీడీపీ, జనసేనలో చేరిన సభ్యులను కట్టడి చేసేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది.

# విద్యార్థిగా వెళ్లి టెర్రరిస్ట్ గా తిరిగొచ్చాడు



**జమ్మూకశ్మీర్ :**జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రదాడికి కీలక సూత్రధారిగా భావిస్తున్న ఆదిల్ హుస్సేన్ థోకర్ కథ ఇది. మన దేశంలో జన్మించి, పెరిగి.. శత్రు దేశంతో చేతులు కలిపి, అక్కడ ఉగ్రవాద శిక్షణ పొంది తిరిగి వచ్చిన కిరాతకుడు ఇతను. పహల్గాంలో అమాయక పర్యాటకులపై మారణహోమం సృష్టించడంలో ఇతడి పాత్ర కీలకమని నిఘా వర్గాలు వెల్లడిస్తున్నాయి.సుమారు 20 ఏళ్ల వయసున్న ఆదిల్ థోకర్, అనంత్‌నాగ్ జిల్లాలోని బిజ్‌బెహారా సమీపంలోని గురీ అనే కుగ్రామంలో పుట్టి పెరిగాడు. చిన్న వయసులోనే నిషేధిత ఉగ్ర సంస్థల పట్ల ఆకర్షితుడై, టీనేజ్‌లోనే పలువురు ఉగ్రవాదులకు చేరువయ్యాడు. 2018లో దక్షిణ కశ్మీర్‌లో జరిగిన ఒక ఉగ్రవాది అంతిమయాత్రలో కూడా పాల్గొన్నాడు.అదే ఏడాది, ఆదిల్ పాకిస్థాన్ వెళ్లేందుకు విద్యార్థి వీసా సంపాదించి, వాఘా సరిహద్దు ద్వారా ఆ దేశంలోకి ప్రవేశించాడు. వాస్తవానికి అప్పటికే ఇతనిలో ఉగ్రవాద భావజాలం బలంగా పాతుకుపోయింది. పాకిస్థాన్‌కు వెళ్లిన తర్వాత ఇతను దాదాపు 8 నెలల పాటు ఎవరితోనూ, కనీసం కుటుంబ సభ్యులతో కూడా సంబంధాలు లేకుండా పోయాడు. ఇతని కదలికలపై నిఘా పెట్టే ఏజెన్సీలు కూడా ఆచూకీ గుర్తించలేకపోయాయి.అజ్ఞాతంలోకి వెళ్లిన ఆదిల్, లష్కరే తోయిబా ఉగ్ర సంస్థలో చేరినట్లు తర్వాత గూఢచార వర్గాలు గుర్తించాయి. అక్కడ 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్'లో తీవ్ర స్థాయి శిక్షణ పొంది, పలువురు అగ్ర కమాండర్లతో కలిసి పని చేసినట్లు నిఘా సంస్థలకు సమాచారం అందింది. శిక్షణ పూర్తి చేసుకుని, కొంతకాలం పనిచేసిన అనంతరం, 2024 చివరిలో ఆదిల్ తిరిగి భారత్‌కు వచ్చాడు.అయితే, ఈసారి ఇతను అధికారిక మార్గాల్లో కాకుండా, పూంఛ్-రాజౌరీ సెక్టార్‌లోని నియంత్రణ రేఖ వెంట ఉన్న దట్టమైన అటవీ, కొండ ప్రాంతాల గుండా అక్రమంగా దేశంలోకి చొరబడ్డాడు. అంతేకాకుండా, తనతో పాటు పహల్గాం దాడిలో పాలుపంచుకున్న సులేమాన్ సహా మరికొంత మంది పాకిస్థానీ ఉగ్రవాదులను కూడా తీసుకువచ్చినట్లు నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి.
సరిహద్దు దాటి వచ్చిన తర్వాత, ఆదిల్ నేరుగా అనంత్‌నాగ్‌లోని తన స్వస్థలానికి చేరుకుని, భద్రతా బలగాలకు దొరక్కుండా అండర్‌గ్రౌండ్‌లో దాక్కున్నాడు. అక్కడి స్థానిక ఉగ్రవాద సెల్స్‌తో నిరంతర సంప్రదింపులు జరుపుతూ, పహల్గాం ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి ప్రణాళికను రచించాడు. దేశంలో జరిపే దాడి అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించేలా ఉండాలని లక్ష్యంగా పెట్టుకున్నాడు. మొదట రద్దీగా ఉండే పర్యాటక ప్రాంతాలను ఎంచుకోవాలని భావించినా, బైసరన్ లోయ అయితే దట్టమైన అటవీ కారణంగా తప్పించుకోవడానికి సులువుగా ఉంటుందని, ఇది భద్రతా బలగాలకు సవాలు విసురుతుందని దాన్ని లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు.
ఏప్రిల్ 22వ తేదీన, పగలు సుమారు 2 గంటల సమయంలో, ఆదిల్ మరికొంత మంది ఉగ్రవాదులతో కలిసి దట్టమైన పైన్ అడవుల గుండా బైసరన్ లోయలోకి చేరుకున్నాడు. అక్కడ ఉన్న పర్యాటకులను చుట్టుముట్టి, వారిని మతపరంగా విభజించే ప్రయత్నం చేశాడు. పర్యాటకులను ఆపి, మీరు హిందువులా లేక ముస్లింలా అని అడిగి, పురుషుల ప్యాంట్లను విప్పి తనిఖీ చేశారు. ముస్లింలుగా గుర్తించిన వారిని వదిలివేసి, హిందువులపై అతి సమీపం నుంచి కాల్పులు జరిపి దారుణంగా హత్య చేశారు.ఈ విధంగా, ఒకప్పుడు విద్యార్థిగా దేశం విడిచి వెళ్లిన ఆదిల్ అహ్మద్, ఉగ్రవాద శిక్షణ పొంది, అత్యంత క్రూరమైన రీతిలో తిరిగి వచ్చి, పహల్గాంలో మారణహోమానికి పాల్పడటంలో కీలక పాత్ర పోషించాడు.

# పహల్గామ్ దాడికి ఎదురు దెబ్బ భారత్ చర్యతో పాకిస్తాన్‌లో రోగులు విలవిల

**న్యూఢిల్లీ :** పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ తీసుకున్న చర్యలతో పాక్ కష్టాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. భారత ప్రభుత్వం పాకిస్తాన్‌తో వాణిజ్య సంబంధాలను నిలిపివే యడంతో మందుల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. ఔషధాల కొరత ఏర్పడే ప్రమాదం ఉండడంతో సరఫరాను భద్రపరచడానికి పాక్ అత్యవసర చర్యలు ప్రారంభించింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్ పాకిస్తాన్‌తో వాణిజ్య సంబంధాలను నిలిపివేస్తూ తీసుకున్న నిర్ణయం పాకిస్తాన్ ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. భారత్ నుండి దిగుమతి చేసుకునే మందులు, ముడిసరుకుల సరఫరా నిలిచిపోవడంతో పాకిస్తాన్‌లో ఔషధ సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉంది.సింధు జలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేసిన తర్వాత, పాకిస్తాన్ కూడా గురువారం నాడు న్యూఢిల్లీతో అన్ని వాణిజ్య సంబంధాలను రద్దు చేసుకుంది. దీని ఫలితంగా అవసరమైన ప్రాణాలను కాపాడే మందుల సరఫరా నిలిచిపోయింది. పరిస్థితి తీవ్రతను గ్రహించిన పాకిస్తాన్ డ్రగ్



రెగ్యులేటరీ అథారిటీ అత్యవసర చర్యలను ప్రారంభించింది.పాకిస్తాన్‌లో మందుల కొరతఔషధ రంగంపై నిషేధం గురించి ఇంకా ఎలాంటి అధికారిక నోటిఫికేషన్ జారీ చేయనప్పటికీ సంక్షోభం ఏర్పడే అవకాశం ఉండడంతో చైనా, రష్యా, అనేక యూరోపియన్ దేశాల నుండి ప్రత్యామ్నాయ సరఫరా మార్గాలను అన్వేషిస్తున్నట్లు పాకిస్తాన్ డ్రగ్ రెగ్యులేటరీ అథారిటీ తెలిపింది. ఏజెన్సీ ప్రత్యేకంగా యాంటీ-రేబీస్ వ్యాక్సిన్, యాంటీ-స్నేక్ వెనమ్, క్యాన్సర్ థెరపీ, మోనోక్లోనల్ యాంటీబాడీస్ వంటి మందుల దిగుమతులను తీసుకురావడంపై దృష్టి సారించింది. సన్నాహాలు కొంతవరకు భరోసా కలిగిస్తున్నప్పటికీ, తక్షణమే చర్యలు తీసుకోకపోతే పాకిస్తాన్ తీవ్రమైన ఔషధ సంక్షోభాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.ఇదిలా ఉండగా, పాకిస్తాన్ ఫార్మాస్యూటికల్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రతినిధి బృందం ఇస్లామాబాద్‌లో ప్రభుత్వ అధికారులను కలిసి ఔషధ రంగానికి వాణిజ్య నిషేధాల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరింది. అనేక ప్రాణాలను కాపాడే మందులకు అవసరమైన ముడిసరుకు కేవలం భారత్ నుండి మాత్రమే లభిస్తుందని వాణిజ్య మంత్రిత్వ శాఖ అధికారులతో జరిగిన సమావేశాలలో వారు నొక్కి చెప్పారని అధ్యక్షుడు తౌకీర్-ఉల్-హక్ తెలిపారు. రోగుల ప్రాణాలను కాపాడటానికి ఆరోగ్య రంగాన్ని నిషేధం నుండి మినహాయించాలని చేసింది.

# ప్రధాన ఓడరేవులో భారీ పేలుడు..

### 14 మంది మృతి 750 మందికి గాయాలు



**ఇరాన్:**ఇరాన్‌లోని ఒక ప్రధాన ఓడరేవు శనివారం భారీ పేలుళ్లలో దద్దరిల్లింది. ఈ తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి.క్షిపణి ఇంధనం తయారీలో ఉపయోగించే రసాయన పదార్థాల నిల్వల కారణంగా ఈ పేలుడు సంభవించింనట్లు భావిస్తున్నారు. ఈ ఘటనలో ఇప్పటివరకు 14మంది ప్రాణాలు కోల్పోగా, దాదాపు 750 మందికి గాయాలయ్యాయి. పేలుడు జరిగిన కొన్ని గంటల తర్వాత హెలికాప్టర్లు మంటలను అదుపు చేసేందుకు నీటిని చల్లుతూ కనిపించాయి. ఇరాన్, అమెరికా దేశాలు తమ వేగంగా అభివృద్ధి చెందుతున్న అణు కార్యక్రమంపై చర్చల కోసం ఒమన్‌లో సమావేశమైన సమయంలో ఈ పేలుడు సంభవించడం గమనార్హం.ఈ పేలుడు దాడి వల్ల జరిగిందని ఇరాన్‌లో ఎవరూ కన్ఫాం చేయనప్పటికీ.. చర్చలకు నేతృత్వం వహిస్తున్న ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి బుధవారం ఒక కీలక వ్యాఖ్య చేశారు. చట్టబద్ధమైన ప్రతిస్పందన కోసం రెచ్చగొట్టేలా విధ్వంసం, హత్యాయత్నాల గత సంఘటనలను దృష్టిలో ఉంచుకుని తమ భద్రతా దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని ఆయన అంగీకరి ంచారు.ఇరాన్ హోం మంత్రి ఎస్కందర్ మొమెనీ ప్రభుత్వ టెలివిజన్‌లో మాట్లాడుతూ మృతుల సంఖ్యను వెల్లడించారు. అయితే బందర్ అబ్బాస్ వెలుపల సంభవించిన ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై స్పష్టమైన సమాచారం లేదు. శనివారం రాత్రి వరకు మంటలు కొనసాగాయని తెలుస్తోంది. దీని కారణంగా ఇతర కంటైనర్లు కూడా పేలినట్లు సమాచారం. ఓ భద్రతా సంస్థ తెలిపిన వివరాల ప్రకారం.. ఓడరేవుకు క్షిపణి ఇంధనం కోసం రసాయనాలు దిగుమతి అయ్యాయి.ప్రైవేట్ భద్రతా సంస్థ ఎంబ్రే తెలిపిన వివరాల ప్రకారం.. మార్చి నెలలో సోడియం పర్‌క్లోరేట్ రాకెట్ ఇంధనం సరుకు ఓడరేవుకు చేరుకుంది. ఈ ఇంధనం చైనా నుండి రెండు నౌకల ద్వారా ఇరాన్‌కు పంపబడిన సరుకులో భాగం. దీని గురించి జనవరిలో ఫైనాన్షియల్ టైమ్స్ మొదట నివేదించింది. గాజాలో హమాస్‌తో జరిగిన యుద్ధ సమయంలో ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడుల కారణంగా క్షీణించిన ఇరాన్ క్షిపణి నిల్వలను తిరిగి ఏర్పాటు చేయడానికి ఈ ఇంధనాన్ని ఉపయోగించాల్సి ఉంది.ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులలో ఉపయోగించడానికి పంపబడిన ఇంధనం సరుకును సరిగ్గా నిల్వ చేయకపోవడం సంభవించింది.

# 'అటు-ఇటు కాని'.. షర్మిల రాజకీయం

### : సీనియర్ నేత సంచలన వ్యాఖ్యలు

**అమరావతి :** "కొద్ది సేపు అన్నను తిడుతుంది.. మరికొంత సేపు చంద్రబాబును తిడుతుంది. మా నాయకురాలి రాజకీయాలు చూస్తే.. మాకు తల బొప్పి కడుతోంది!." - ఇదీ.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఒకరు తాజాగా చేసిన కామెంట్. రాష్ట్రంలో పార్టీ ఎదగా లని.. పార్టీ పుంజుకోవాలని.. ఆశించిన కాంగ్రెస్ అధిష్టానం.. వైఎస్ కుమార్తెగా ట్యాగ్ ఉన్న షర్మిలకు పగ్గాలు ఇచ్చిందని సదరు నేత చెప్పారు. అయితే.. ఆమె ఈ కీలక విషయాన్ని విస్మరించారని తెలిపారు. ఎప్పుడు ఎటు వైపు మొగ్గు తున్నారో.. ఎలాంటి రాజకీయం చేస్తున్నారో.. ఆమెకైనా తెలుసా? అనేది తమ



అభిప్రాయమన్నారు.ఒకప్పుడు.. పోలవరం ప్రాజెక్టు ఎత్తును జగన్ హయాంలో తగ్గించి.. 45 నుంచి 41 మీటర్లకు కుదించారు. కానీ, ఇప్పుడు చంద్రబాబుదే నెపం అన్నట్టుగా షర్మిల వ్యాఖ్యానించారు. దీనిని ప్రస్తావిస్తూ.. కేంద్రంలో మంత్రిగా కూడా చేసిన ఎస్సీ నాయకుడు .. ఒకరు స్పందించారు. "మాకు దశ-దిశ లేకుండా పోయింది. ఎవరు చెప్పాలి? ఏం చెప్పాలి. ఆమె గారి ఇష్టానికి పార్టీని వదిలేశారు. ఇప్పుడు చేతులు కాలుతున్నాయి అనేకన్నా.. పెనం పైనుంచి పొయ్యిలోకి పడ్డట్టుగా మా పరిస్థితి మారిపోయింది. ఇప్పుడు.. ఆమెను(షర్మిల) ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరు. మేం ఏం చేయాలో అర్థం కాక తలలు పట్టుకుంటున్నాం" అని అన్నారు.అంతకాదు.. ద్వంద్వ రాజకీయాలు చేస్తే.. ప్రజలు హర్షించరని సదరు నేత చెప్పుకొచ్చారు. ఈయన గత ఏడాది ఎన్నికల్లో బాపట్ల పార్లమెంటు స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ టికెట్‌పై పోటీ చేశారు. ఓడిపోయారు. అయితే.. షర్మిల విధానాలపై తరచుగా ఆయన అంతర్గత చర్చిస్తు న్నారు.

# తినేందుకు తిండి లేదు కానీ యుద్ధం కావాలట



**న్యూఢిల్లీ :** తెలుగువారికి సుపరిచితమైన ఫ్యాక్షన్ సినిమాల్లో విలన్ పాత్రధారిని చూస్తే.. వీడేం మనిషి అన్నట్లుగా ఉంటాడు. తన పంతం కోసం అర్థం లేని పట్టుదలకు పోవటం.. అంతకు మించిన మూరత్వాన్ని ప్రదర్శించటం.. సొంతోళ్లను సైతం చంపుకోవటానికి వెనుకాడని తీరు కనిపిస్తుంది. ఈ లక్షణాలు సినిమాల్లోనే.. నిజ జీవితంలోనూ ఉంటాయా? ఇంతటి కర్కశంగా ఉంటారా? అనిపిస్తుంది. కానీ.. దాయాది పాకిస్తాన్ తీరు చూస్తే.. ఫ్యాక్షన్ సినిమాలకు ఏ మాత్రం తీసిపోని మూర?త్వం వారిలో కనిపిస్తుంది. దేశ ప్రజల బాగు కంటే కూడా.. అర్థం లేని శత్రుత్వాన్ని గుండెల నిండుగా నింపుకొని.. నిత్యం ద్వేషంతోనే బతికే పాక్ పాలకుల పుణ్యమా అని ఆ దేశస్తులు ఆకలితో హాహాకారాలు చేసేలా చేశారు.కొందరు నేతలు.. సైనిక అధికారుల జీవితాలు మాత్రమే పాకిస్తాన్ లో బాగుంటాయి. ఇక.. సాధారణ ప్రజల గురించి ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది. కొన్నేళ్ల క్రితం పాక్ ప్రధానమంత్రిగా వ్యవహరించిన నియంత జుల్ఫికర్ అలీ భుట్టో ప్రకటన చూస్తే.. ఆ దేశ పాలకులు ఎంత మూరు?లన్న విషయంతో పాటు.. వారికి దేశ ప్రజల కంటే కూడాతమ అర్థం లేని పంతమే ముఖ్యమన్నట్లుగా ఉంటుంది. 'తిండి లేకపోతే గడ్డి తినైనా బతుకుతాం. అవసరమైతే ఆకలితో మాడుతాం. కానీ.. అణ్వాయుధాల్ని మాత్రం తయారు చేసి తీరుతాం' అని ప్రకటించారు.ఆయన కోరుకున్నట్లే.. ఇప్పుడు పాకిస్తాన్ వద్ద అణ్వాయుధాలు ఉన్నాయి. కానీ.. తినేందుకు తిండి.. తాగేందుకు టీ విషయంలోనూ ఆలోచించాల్సిన దుస్థితి. అంతర్జాతీయ ద్రవ్యనిధి.. చిరకాల మిత్రదేశం చైనా పుణ్యమా అని బతికి బట్టకడుతుందే తప్పించి.. ఆ దేశం దివాళ ముప్పును ఇప్పటికి పొంచి ఉంది. ఇలాంటి వేళ.. భారత్ లో ఉగ్రదాడుల్ని ప్రోత్సహిస్తూ.. ఉగ్రవాదులకు డెన్ గా మారిన ఈ దేశం ఇప్పుడు యుద్ధ ముప్పును ఎదుర్కొంటోంది. ఓపిక.. సహనంతో ఇంతకాలం వ్యవహరించిన భారత్..ఇటీవల చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో పాక్ లెక్కలు తేల్చాల్సిన టైం దగ్గర పడింది.పాలకుల పగ పాకిస్తాన్ కు శాపంగా మారిందని చెప్పాలి. యాభై ఏళ్ల క్రితం దాయాది దేశం దక్షిణాసియాలో ధనిక దేశం. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆ దేశం మంచి ఆర్థిక వృద్ధిని ప్రదర్శించింది. 1960–70 మధ్య కాలంలో వృద్ధిరేటు బాగుండేది. బలమైన ఆర్థిక నిర్వాహణ.. భారీగా విదేశీ సాయం.. వ్యవసాయం.. పారిశ్రామిక వృద్ధి మీద ఫోకస్ చేయటంతో బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉండేది. అలాంటి దేశం తరచూ భారత్ మీద పగను పెంచుకొని.. దుష్ట పన్నాగాలు వేస్తూ.. తరచూ దెబ్బలు తింది. దీనికి తోడు సీమాంతర ఉగ్రవాదాన్ని అందిపుచ్చుకొని.. వారికి అండగా నిలుస్తూ భారత్ ను దెబ్బ తీయాలన్న కుయుక్తులు చివరకు ఆ దేశానికే శాపంగా మారాయి.చివరకు పాకిస్తాన్ పరిస్థితి ఎలా మారిందంటే.. కుంటుతూ గుడ్డుతూ అన్నట్లుగా తయారైంది. పాలకుల తప్పులు.. వారి పగతో దక్షిణాసియాలోనే అత్యంత పేద దేశాల్లో ఒకటిగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో కొవిడ్ ఆ దేశాన్ని దారుణంగా దెబ్బ తీసింది. దాని నుంచి కోలుకోవటానికి కిందా మీదా పడుతున్న ఆ దేశం ఇప్పుడు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. చివరకు టీ పొడిని దిగుమతి చేసుకోవటానికి కూడా అప్పు చేయాల్సి వస్తోంది. అందుకే టీ వినియోగాన్ని తగ్గించాలని పాక్ ప్రణాళిక శాఖ.. ఆ దేశ ప్రజల్ని అడగటం చూస్తే.. ఆ దేశ దైన్యం అర్థమవుతుంది.2023లో పాక్ ద్రవ్యోల్బణం రేటు 38.5 శాతానికి చేరింది. ఆర్థిక వ్యవస్థ తిరోగమనంలోకి వెళ్లిపోవటం.. విదేశీ మారక నిల్వలు దారుణంగా పడిపోయాయి. అత్యంత ముఖ్యమైన కొన్ని వస్తువులు.. కొద్దివారాలపాటు దిగుమతి చేసుకోవటానికి మాత్రమే వస్తాయి. ఉగ్రవాదులకు నిధులు ఇస్తున్న కారణంగా ఐదేళ్లు ఆ దేశాన్ని గ్రే లిస్టులో పెట్టటం ద్వారా పాక్ కు రుణాలు దొరకని పరిస్థితి. జీడీపీలో 70 శాతానికి ఆ దేశ అప్పులు చేరాయి. ఆదాయంలో 40 – 50 శాతం వడ్డీల చెల్లింపులకే సరిపోతోంది.దివాళా ముప్పును తప్పించుకోవటానికి ఐఎంఎఫ్.. చైనా.. సౌదీ.. యూఏఈల నుంచి రుణాన్ని తీసుకొని గండం నుంచి తప్పించుకుంది. మొత్తం 700 కోట్ల డాలర్ల ఉద్దీపన ప్యాకేజీని అందుకునేందుకు పాక్ అనేక షరతులకు తలొగ్గి.. 1.5 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలకు కోత పెట్టింది. ప్రస్తుతానికి విదేశీ మారక నిల్వలు పెరిగినా.. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆ దేశం 22 బిలియన్ డాలర్ల విదేశీ రుణాల్ని తిరిగి చెల్లించాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత్ ప్రకటించిన సింధు జలాల నిలిపివేత.. ఆ దేశ ఆర్థిక వెన్నును దారుణంగా విరుస్తుందని చెప్పక తప్పదు. ఉగ్రభూతాన్ని నిత్యం భారత్ కు పంపే దాయాదికి బలమైన గుణపాఠాన్ని నేర్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# 2025లో ప్రపంచానికి ముప్పు తప్పదా
# బాబా వంగా భవిష్యవాణి కలకలం



**జమ్మూ కాశ్మీర్:**జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రపంచవ్యాప్తంగా అనేకమంది నిపుణులు రెండు దేశాల మధ్య యుద్ధం జరిగే అవకాశం ఉందని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో బాబా వంగా ప్రస్తావన మళ్లీ తెర మీదకు వచ్చింది. వాస్తవానికి బాబా వంగా ప్రపంచ వినాశనం గురించి అనేక భవిష్యవాణిలు చేశారు. బాబా వంగా చెప్పిన విషయాలు ఒక్కొక్కటిగా నిజమవుతున్నాయని చాలామంది అంటున్నారు. అంతేకాకుండా, బాబా వంగా పహల్గామ్ దాడి గురించి కూడా ముందే చెప్పారని కొందరు అంటున్నారు. ఈ దాడిని బాబా వంగా 2043 నాటికి ప్రపంచంలో ఇస్లాం పాలన వస్తుందనే భవిష్యవాణితో ముడిపెట్టి చూస్తున్నారు.ఇది మాత్రమే కాదు.. బాబా వంగా 2025 నుంచి ప్రపంచ వినాశనం ప్రారంభ మవుతుందని భవిష్యవాణి చేశారు. దీనితో ప్రపంచంలోని పెద్ద సంఖ్యలో ప్రజలు భయాందోళనలో ఉన్నారు. బాబా వంగా ఒక అంధ బల్గేరియన్ మానసిక నిపుణురాలు. ఆమె తన భవిష్యవాణుల ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు. ఆమె 1996లో మరణించారు. బాబా వంగా ప్రపంచ వినాశనం గురించి ఏమి చెప్పారో, వాటి సంకేతాలు ఎలా కనిపిస్తున్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం.2025లో యూరప్‌లో యుద్ధంబాబా వంగా 2025లో యూరప్‌లో ఒక పెద్ద యుద్ధం జరుగుతుందని జోస్యం చెప్పారు. ప్రపంచ వినాశనం దీనితోనే మొదలవుతుందని దీని కారణంగా పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రభావితమవుతారని కూడా ఆమె అన్నారు. నిపుణులు చెబుతున్న ప్రకారం డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ప్రపంచంలో వాణిజ్య యుద్ధం మొదలైంది. ఇప్పటివరకు అమెరికా వంటి దేశానికి మద్దతుగా నిలిచిన అనేక యూరోపియన్ దేశాలు కూడా ట్రంప్ విధానాలను వ్యతిరేకించడం ప్రారంభించాయి. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే పరిస్థితి తీవ్రంగా మారవచ్చు. యూరప్‌లో అరాచకం ఏర్పడవచ్చు. వాణిజ్య యుద్ధంలో ధరలు విపరీతంగా పెరిగి ప్రపంచంలో కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. 2043 నాటికి ఇస్లామిక్ పాలనబాబా వంగా మరొక భవిష్యవాణి 2043 నాటికి ప్రపంచంలో ఇస్లామిక్ పాలన వస్తుందని చెప్పింది. చాలా మంది పహల్గామ్ దాడిని దీనితో ముడిపెట్టి చూస్తున్నారు. బాబా వంగా ఈ భవిష్యవాణి పాకిస్తాన్ గురించి చెప్పిందని కొందరు అంటున్నారు. పహల్గామ్ దాడి తర్వాత ఆసియాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భారత్, పాకిస్తాన్ వంటి దేశాల సరిహద్దుల్లో యుద్ధం ప్రారంభమయ్యే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది పెరిగితే తీవ్రమైన పరిణామాలు ఉండవచ్చు.
ప్రపంచంలోని అనేక ప్రాంతాల్లో భూకంపాలుప్రపంచ వినాశనం గురించి బాబా వంగా చెప్పిన మరొక భవిష్యవాణి సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి. గత కొన్ని నెలలుగా ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో ఒకదాని తర్వాత ఒకటి భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాలు పెరిగాయి. ఇటీవల మయన్మార్‌లో సంభవించిన శక్తివంతమైన భూకంపంలో చాలా మంది మరణించారు. ఇలాంటి ఒక భవిష్యవాణిని జపాన్‌కు చెందిన మరో వ్యక్తి కూడా చెప్పారు. జూలైలో జపాన్‌లో సునామీ వచ్చే అవకాశం ఉందని తను జోస్యం చెప్పారు.

# సజ్జల శ్రీధర్ రెడ్డి రిమాండ్ రిపోర్టులో ఏముంది



**విజయవాడ:**వేలాది కోట్ల రూపాయిలు కొల్లగొట్టినట్లుగా పేర్కొంటూ.. ఏపీ మద్యం కుంభకోణంలో పలువురి పాత్ర ఉందంటూ సిట్ చేస్తున్న ఆరోపణల గురించి తెలిసిందే. ఇప్పటికే పలువురిని అరెస్టు చేసిన అధికారులు తాజాగా ఎస్పీవై అగ్రోస్ అధినేత సజ్జల శ్రీధర్ రెడ్డిని ఈ స్కాంలో ఏ6గా పేర్కొంటూ అరెస్టు చేయటమే కాదు.. విజయవాడ జిల్లా జైలుకు రిమాండ్ కు తరలించారు. లిక్కర్ స్కాంలో సజ్జల శ్రీధర్ రెడ్డి పాత్ర ఎంతో కీలకమన్న విషయాన్ని కోర్టుకు తెలిపిన అధికారులు.. తాము సిద్ధం చేసిన రిమాండ్ రిపోర్టును కోర్టుకు అందజేశారు.ఇంతకూ సదరు రిమాండ్ రిపోర్టులో ఏం పేర్కొన్నారు? విచారణలో శ్రీధర్ రెడ్డి ఏయే అంశాల్ని ప్రస్తావించారన్న అంశానికి సంబంధించి కీలక పాయింట్లు ఇవే..– ప్రతి నెలా రూ.60 కోట్లకు తగ్గకుండా ఐదేళ్ల పాటు వసూలు చేసిన మద్యం ముడుపుల ప్లానింగ్ మొదలు పలు వ్యవహారాల్లో శ్రీధర్ రెడ్డి కీలకంగా వ్యవహరించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన ఒతనే హైదరాబాద్ లోని కసిరెడ్డి ఆఫీసులో మీటింగ్ జరిగి ంది.– ఏపీ మద్యం వ్యాపారులతో జరపాల్సిన చర్చలు.. అడ గాల్సిన కమీషన్ల శాతం ఖరారు చేశారు. ఆ తర్వాత వైసీపీకి చేకూర్చాల్సిన ఆదాయంపైనా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. మద్యం వ్యాపారులను పలుమార్లు స్టార్ హోటళ్లు.. ప్రైవేటు గెస్టు హౌస్ లకు పిలిపించి 12 శాతం కమిషన్ ను డిమాండ్ చేశారు.– ఫైనల్ గా జూన్ 2019లో పార్క్ హయత్ చేశారు.

# వేసవి రద్దీ వేళ శ్రీవారి భక్తులకు టీటీడీ గుడ్ న్యూస్



**తిరుమల:**తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. ప్రతీ ఎటా వేసవి మూడు నెలలు కొండ పైన రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం రద్దీ కారణంగా టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు సదుపాయాలు కల్పిస్తోంది. అదే సమయంలో దర్శనం సమయానికే క్య లైన్లలోకి భక్తులు రావాలని టీటీడీ సూచిస్తోంది. ఇక, సాధారణ భక్తులకు సులభంగా దర్శనం కలిగించేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. రద్దీ కారణంగా మే, జూన్ లో బ్రేక్ దర్శనాల రద్దు పైన వస్తున్న వార్తల వేళ టీటీడీ స్పష్టత ఇచ్చింది.సిఫారసు లేఖలు రద్దుభక్తుల రద్దీ వేళ టీటీడీ బ్రేక్ దర్శనాల విషయంలో కొంత సస్పెన్స్ కొనసాగుతోంది. సిఫారసు లేఖలను రద్దు చేస్తున్నట్లు వార్తలు వచ్చాయి. తిరు మల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల రద్దీ తాకిడి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో వీఐపీ, సిఫారసు లేఖల పై దర్శనాలు రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుం టున్నట్లు టీటీడీ బోర్డు సభ్యుడు.. ఎమ్మెల్యే జ్యోతుల ప్రచారం సాగింది.

## ఓవరాక్షన్ కాకుంటే పాక్ కు వెళ్లే వేళ ఈ మాటలా



**న్యూఢిల్లీ :**ఓపక్క నిర్దయగా ఒక దేశ ప్రజల ప్రాణాలు తీస్తున్న దేశానికి చెందిన పౌరుల ప్రాణాల్ని కాపాడాల్సిన ధర్మం ప్రపంచంలో మరెక్కడా ఉండదు. తమ దేశం చేసే తప్పులకు సదరు దేశస్తులు మూల్యం చెల్లించక తప్పదు. ఈ చిన్న విషయాన్ని మర్చిపోయి.. ఇంతకాలం భారత్ అతిధ్యాన్ని అందుకొని.. తిరిగి వెళ్లే వేళలోనూ భారత్ మీద నిందలు వేసే అతి బ్యాచ్ ను ఏమనాలి? ఎలా చూడాలి. ఎంత భావోద్వేగంలో అయినా సరే.. ఈ దారుణ పరిస్థితికి కారణం తమ దేశ ప్రభుత్వమే అన్న ఇంగితాన్ని మర్చిపోయే వాళ్లను ఏమనాలి?దాడికి పాల్పడింది ఉగ్రవాదులు.. శిక్షించాల్సింది వాళ్లనే కానీ ఏం తప్పు చేయని మమ్మల్ని ఎందుకు శిక్షించటం? అంటూ భారత్ లో ఉండి తాజాగా తమ దేశానికి వెళ్లే వేళలో పాకిస్తానీయులు వేస్తున్న ప్రశ్నలు దేనికి నిదర్శనం? కనికరం అన్నది లేకుండా అమాయకులు ప్రాణాలు తీసేసిన తమ దేశానికి చెందిన ఉగ్రవాదులను పాకిస్తానీయులు ఎలా వెనకేసుకొని వస్తారు? అంతదాకా ఎందుకు పహల్గాం ఉగ్రఘటన తర్వాత పాక్ లోని ప్రభుత్వం.. అక్కడి నేతల రియాక్షన్ చూసిన తర్వాత అయినా మన దేశంలో ఉన్న పాకిస్తానీయుల తీరు మారాలి కదా? ఒకవేళ.. ఎవరి దేశం వారికి ముఖ్యం అన్న పాయింట్ విషయానికి వచ్చినప్పుడు.. నోరు మూసుకొని తమ దేశానికి వెళ్లకుండా.. నీతి బోధలు ఏల? అన్నది మరో ప్రశ్న.తాము పాక్ లో పుట్టటమే నేరమా? అంటున్న వారు.. గుర్తించాల్సిన అంశం ఏమంటే.. అవును.. నిజమే కదా? అన్నది. ప్రస్తుత పరిస్థితుల్లో దౌత్య చర్యల ద్వారా శాంతియుత వాతావరణాన్ని కొందరు పాకిస్తానీయులు కోరుకోవటం చూస్తే.. ఒళ్లు మండక మానదు. వాళ్ల దేశానికి చెందినోళ్లు మనోళ్లను కనికరం లేకుండా చంపేస్తుంటే.. అందుకు ఎలాంటి మూల్యం చెల్లించని దాయాదితో శాంతి చర్చలు ఎందుకు జరపాలి?అనారోగ్య కారణాలతో ప్రతి నెల వందలాది మంది పాక్ జాతీయులు భారత్ కు వచ్చి చికిత్స చేయించుకొని వెళుతుంటారు. అలాంటి వారిలోకొందరు తాజాగా తమ దేశానికి తిరిగి వెళ్లాల్సిన పరిస్థితుల్లో.. "పహల్గాం ఘటనకు ముందు వరకు స్థానికులు తమతో బాగానే ఉండేవారని.. ఆ తర్వాత వారి తీరులో మార్పు వచ్చింది" అని పాక్ జాతీయుల నోటి నుంచి వచ్చిన మాటల్ని చూసినప్పుడు.. ఇంత జరిగిన తర్వాత కూడా ఇంటి అల్లుళ్ల మాదిరి ట్రీట్ చేయలేం కదా? అన్న మాట బలంగా చెప్పాల్సిన అవసరం ఉందని చెప్పాలి.

## మరోసారి మనసు దోచేసిన అశోక్ గజపతిరాజు



**శ్రీకాకుళం:**దశాబ్దాల తరబడి రాజకీయాల్లో ఉంటూ.. రాజకీయాలకు.. రాజకీయ నేతలకు ఉండే కనీస లక్షణాలకు దూరంగా ఉండే నేతలు అత్యంత అరుదుగా ఉంటారు. తెలుగు రాష్ట్రాల్లో మాజీ కేంద్రమంత్రి అశోక్ గజపతి రాజు లాంటి క్యారెక్టర్ మరెక్కడా కనిపించదు. ఆయనకు సాటి వచ్చే వారే ఉండరు. సమకాలీన రాజకీయాల్లో ఉంటూ తనకు ప్రత్యామ్నాయంగా ఎదిగిన నేతను.. అధినేత ముందు పొగడటం లాంటివి ఆయనకు మాత్రమే సాధ్యమవుతాయేమో. తాజాగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకాకుళం పర్యటన సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది.ఇప్పటి కుట్రల రాజకీయాలకు భిన్నంగా.. ఉన్నది ఉన్నట్లుగా నిజాయితీగా మాట్లాడుకునే తీరు అక్కడ కనిపించింది. శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వచ్చిన అధినేత చంద్రబాబుకు స్వాగతం పలికేందుకు అశోక్ గజపతి రాజు హెలిప్యాడ్ వద్దకు వచ్చి.. వెల్ కం చెప్పారు. హెలిప్యాడ్ వద్ద ఆయన్ను చూసినంతనే స్పందించిన చంద్రబాబు.. "ఎండ బాగా ఉంది. మీరెందుకు వచ్చారు? ' అని అడగ్గా.. అందుకు స్పందించిన అశోక్ గజపతి రాజు 'అధినేత మా ప్రాంతానికి వచ్చినప్పుడు స్వాగతం పలకటానికి రావటం బాధ్యత' అంటూ తన విధేయతను మరోసారి ప్రదర్శించారు. ఇందుకు ఆయన ఎలాంటి ఇబ్బందికి గురి కాలేదు.
అంతేనా.. ఇక్కడే మరో ఆసక్తికర వ్యాఖ్య చేశారు. విజయనగరానికి మంచి ఎంపీ దొరికారని.. అతి తక్కువ వ్యవధిలోనే నియోజకవర్గ ప్రజలకు అప్పలనాయుడు చేరువైనట్లుగా అశోక్ గజపతి రాజు పేర్కొన్నారు. దీనికి స్పందించిన చంద్రబాబు.. "ఐయామ్ హ్యాపీ విత్ అప్పలనాయుడు. ఢిల్లీలోనూ బాగా పని చేస్తున్నారు" అంటూ వ్యాఖ్యానించారు.గతంలో తాను ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గానికి.. ఇప్పుడు మరో నేత ప్రాతినిధ్యం వహిస్తుంటే.. సదరు నేత పని తీరును అధినేత వద్ద ప్రత్యేకంగా ప్రస్తావించటం చూస్తే.. ఈ రోజుల్లో అశోక్ గజపతి రాజు లాంటోళ్లు అత్యంత అరుదుగా ఉంటారని మాత్రం చెప్పక తప్పదు.

## అసోం సీఎం చేసిన పని దేశమంతా చేయాల్సిందే



**అస్సాం:** నిద్ర లేచింది మొదలు పడుకునే వరకు అనుక్షణం తీసే శ్వాస మొత్తం ఈ నేల మీద అయినప్పుడు.. ఈ దేశానికి విధేయులుగా ఉండాల్సిన అవసరం ఉంది. విదేశీయులకు అలాంటి భావనను ఆశించటం అత్యాశే అవుతుంది. కానీ.. దేశ ప్రజల్లో కూడా ఇలాంటి భావన ఆశించ కూడదా? అన్నట్లుగా వ్యవహరించే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిందే. దేశీయులుగా ఉంటూ శత్రుదేశాన్ని అభిమానించే వారి తాట తీయాల్సిన టైం వచ్చింది. అలాంటి వారి విషయంలో కఠినంగా వ్యవహరిస్తూ.. చర్యలు తీసుకోవాల్సిన అవసంర ఉంది.ఓవైపు దేశం మీద దాడి చేస్తూ.. అమాయకులైన పౌరుల్ని అత్యంత దారుణంగా చంపేస్తున్న దుర్మార్గుల సంగతి చూడాల్సిన అవసరం ఉంది. పాకిస్థాన్ అనుకూల వ్యాఖ్యలు చేస్తున్న వారి విషయంలో రాష్ట్రాలు.. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోకస్ చేయాల్సిన అవసరం ఉంది. మొన్నటికి మొన్న అసోంకు చెందిన విపక్ష నేత ఒకరు పాకిస్థాన్ కు అనుకూలంగా వ్యాఖ్యలు చేయటం కలకలాన్ని రేపింది.

## కొడంగల్‌లో ఘోర ప్రమాదం రెండు కార్లు ఢీ, ముగ్గురి మృతి




**వికారాబాద్ :**తెలంగాణలో తీవ్ర విషాదకర ఘటన చోటు చేసుకుంది. రెండు కార్లు ఢీ కొని ముగ్గురు మృతి చెందిన ఘటన సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. దైవ దర్శనానికి వెళ్లి తిరిగి వస్తుండగా ఈ విషాదం జరిగినట్టు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..వికారాబాద్ జిల్లా కొడంగల్ లోని ఐనన్‌పల్లి వద్ద రెండు కార్లు ఢీ కొన్నాయి. ఈ దుర్ఘటనలో ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులంతా హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి ప్రాంతానికి చెందిన వారుగా గుర్తించారు. కర్ణాటకలోని గనుగాపూర్‌లోని దత్తాత్రేయ స్వామి ఆలయానికి కారులో బయలుదేరి వెళ్లారు. దర్శనానంతరం తిరిగి వస్తుండగా.. చిట్లపల్లి–యాలమద్ది గ్రామాల మధ్య జాతీయ రహదారిపై ప్రమాదం జరిగింది.బొలెరో వాహనం ఎదురుగా వచ్చి వీరు ప్రయాణిస్తున్న కారును ఢీ కొట్టినట్టు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందగా.. మృతదేహాలను కొండగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరి మరణవార్తతో వారి కుటుంబాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

## హైదరాబాద్ లో హైఅలెర్ట్.. అసలు నిజం ఇదీ



**హైదరాబాద్ :**దేశంలో ఉగ్రవాద చర్యలు జరిగిన ప్పుడు భద్రతా సంస్థలు ముందు జాగ్రత్తగా భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టం చేయడం సహజం. అయితే, కొన్నిసార్లు అతి ఉత్సాహం చూపే కొన్ని మీడియా ఛానెళ్లు, సోషల్ మీడియా గ్రూపులు వీక్షకుల సంఖ్యను పెంచుకోవడం కోసం హై అలర్ట్‌లు, ఉగ్రవాద బెదిరింపుల గురించిన వార్తలను ప్రచారం చేస్తుంటాయి. ఇలాంటిదే హైదరాబాద్ విషయంలోనూ జరిగింది.కాశ్మీర్‌లోని పహల్గామ్ లో జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో, కేంద్ర నిఘా సంస్థల నుంచి అందిన హెచ్చరికల దృష్ట్యా హైదరాబాద్‌ను హై అలర్ట్‌లో ఉంచినట్లు వాట్సాప్ సందేశాలు, సోషల్ మీడియాలో వార్తలు పెద్ద ఎత్తున వైరల్ అయ్యాయి. తెలంగాణకు 'హై అలర్ట్ జోన్'గా ప్రకటించారని, ప్రత్యేక బృందాలను నియమించారని, తెలుగు రాష్ట్రాలకు అడ్వైజరీ జారీ చేశారని కూడా కొన్ని తప్పుడు సందేశాలు వ్యాప్తి చెందాయి.అయితే, ఈ ఊహాగానాలలో ఎలాంటి నిజం లేదని హైదరాబాద్ పోలీసులు స్పష్టం చేశారు. ఇటువంటి వదంతులను నమ్మవద్దని, ఫార్వార్డ్ చేయవద్దని పోలీసులు ప్రజలను కోరారు.

## పీఎస్సార్ కస్టడీలో బిగ్ ట్విస్ట్ హుటాహుటిన



**విజయవాడ:** మాజీ ఐపీఎస్ అధికారి పీఎస్సార్ ఆంజనేయులు విచారణ వేళ కొత్త ట్విస్టులు చోటు చేసుకొంటు న్నాయి. ముంబాయి నటి జెత్వానీ కేసులో పీఎస్సార్ అరెస్ట్ అయ్యారు. పోలీసుల అభ్యర్దిన మేరకు కస్టడీకీ కోర్టు అనుమతించింది. మరింత విచారణ ద్వారా కీలక సమాచారం రాబట్టాల్సి ఉందని పోలీసులు కోర్టుకు వివరించారు. కోర్టు అనుమతితో పోలీసులు తమ కస్టడీలోకి తీసుకొన విచారణకు సిద్దం అవుతున్న వేళ ఊహించని పరిణామాలు జరిగాయి. పీఎస్సార్ ఆంజనేయులు విచారణ వేళ ఆసక్తి కర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. జెత్వానీ కేసులో పోలీసులు మాజీ నిఘా బాస్ పీఎస్సార్ ను అరెస్ట్ చేసారు. ఈ కేసులో మరింత లోతుగా విచారణ కోసం కస్టడీకి కోరారు. కోర్టు అనుమతితో విచారణ కు అధికారులు సిద్దమయ్యారు. ఇదే సమయంలో పీఎస్సార్ అస్వస్థతకు గురయ్యారు. హైబీపీ రావటంతో ఆయన స్వల్ప అస్వస్థత కు గురైనట్లు తెలుస్తోంది. దీంతో, కస్టడీకి తీసుకునే సమయంలో విజయవాడలోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స తరువాత కస్టడీకి కాకుండా తిరిగి జైలుకు పంపారు. ప్రస్తుతం పీఎస్సార్ తిరిగి జైలులో ఉన్నారు. పీఎస్సార్ ఆంజనేయులు ను మూడు రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలనే సీఐడీ పోలీసుల అభ్యర్ థనను విజయవాడ కోర్టు అనుమతించింది. ఈ కేసులో ఇప్పటికే ఆయన రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ప్రస్తుతం కోర్టటు ఆదేశాలతో ఆయనను శని, ఆది, సోమవారం కస్టడీకి తీసుకోవాలని పోలీసులు భావించారు. న్యాయవాదుల సమక్షంలో విచారణ చేపట్టాలని కోర్టు ఆదేశించింది. ఈ మేరకు నటి జత్వానీ కేసులో విజయవాడ సీఐడీ కార్యాలయంలో నిందితుడు ఆంజనేయులు ప్రశ్నించేందుకు సిద్దమయ్యారు. అయితే, ఆయన అస్వస్థతకు గురి కావటంతో ఆస్పత్రికి అటు నుంచి జైలుకు తీసుకెళ్లారు. ముంబై నటి జత్వానీని బెదిరించి అక్రమంగా కేసులు పెట్టారని సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు పై ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ కేసులో ప్రధాన నిందితుడు విద్యాసాగర్ కి పీఎస్సార్ కి ఎలాంటి సంబంధాలు ఉన్నాయనే కోణంలో సీఐడీ అధికారులు విచారించనున్నారు.

## రేషన్ కార్డు లబ్ది దారులకు బిగ్ అలర్ట్




**అమరావతి :** ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఎంతో కాలంగా వాయిదా పడుతూ వస్తున్న నిర్ణయం అమలుకు శ్రీకారం చుడుతోంది. ఇందు కోసం ముహూర్తం ఖరారు చేసింది. కొత్త రేషన్ కార్డుల పైన కసరత్తు కొనసాగుతోంది. ఇక డిజిటల్ కార్డుల జారీకి రంగం సిద్దం అవుతోంది. ఇదే సమయంలో ఈ నెలాఖరులోగా లబ్దిదారులు ఈ కేవైసీ పూర్తి చేయించాలని ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. కాగా, ప్రభుత్వం ఇప్పుడు రేషన్ లబ్దిదారుల కోసం మరో నిర్ణయం ప్రకటించింది. ఇక ప్రతీ నెలారాష్ట్ర ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పోషక విలువలతో కూడిన కంది పప్పుతో పాటు తృణధాన్యాలను అందించాలని నిర్ణయించింది. వచ్చే జూన్ నెల నుంచి రేషన్ సరుకులతోపాటు సబ్సిడీపై కిలో కందిపప్పు, ఉచితంగా రాగులు అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలోని 1.46 కోట్లకు పైగా ఉన్న రేషన్‌కార్డుదారులకు మూడు నెలలకు సరిపడేలా కందిపప్పు, ఏడాదికి సరిపడా రాగుల సేకరణ కోసం పౌరసరఫరాల సంస్థ టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. రేషన్‌కార్డుదారులతోపాటు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఐసీడీఎస్ లబ్ధిదారులకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సరిపడేలా రూ.500 కోట్ల విలువైన 47,037 టన్నుల కందిపప్పు, రూ.100 కోట్లకు పైగా విలువైన 25 వేల టన్నుల రాగులు సేకరిస్తోంది. దీంతో పాటుగా 43,860 టన్నుల ఐఎస్ఎస్ గ్రేడ్ పంచదార (జూన్ నుంచి నవంబరు వరకు సరిపడేలా) సేకరణకు ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో ఎన్‌ఈఎంఎల్ పోర్టల్ ద్వారా టెండర్లు ఆహ్వానించింది.

## టీటీడీ కీలక ప్రకటన ఈ రెండు నెలల పాటు



**తిరుమల:** తిరుమలలో వేసవి రద్దీ కొనసాగుతోంది. ప్రతీ ఎటా వేసవి మూడు నెలలు కొండ పైన రద్దీ ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం రద్దీ కారణంగా టీటీడీ కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు సదుపాయాలు కల్పిస్తోంది. అదే సమ యంలో దర్శనం సమయానికే క్యూ లైన్లలోకి భక్తులు రావాలని టీటీడీ సూచిస్తోంది. ఇక, సాధారణ భక్తులకు సులభంగా దర్శనం కలిగించేందుకు టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. భక్తులకు తాజాగా ముఖ్య సూచనలు చేస్తోంది. సిఫారసు లేఖలు రద్దుభక్తుల రద్దీ వేళ టీటీడీ బ్రేక్ దర్శనాల విషయంలో అనూహ్య నిర్ణయం వెల్లడించింది. తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకునే భక్తుల రద్దీ తాకిడి ఎక్కువగా ఉండనున్న నేపథ్యంలో వీఐపీ, సిఫారసు లేఖల పై దర్శనాలు రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుంటున్నట్లు టీటీడీ బోర్డు సభ్యు డు.. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడించారు. మే, జూన్ లో రెండు నెలల పాటు కుటుంబా లతో తిరుమలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో మే 1 నుంచి జూన్ 30 వరకు వీఐపీ దర్శనాలతో పాటుగా సిఫారసు లేఖల పై సేవలు.. బ్రేక్ దర్శనాలు.. సుప్రభాతం దర్శనాలు రద్దు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రెండు నెలల పాటు ఈ నిర్ణయం అమల్లో ఉండనుంది.

## భక్తులకు అరుదైన అవకాశం రూ.150 చెల్లించి..



**తిరుమల:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో మే 11 నుండి 13వ తేదీ వరకు వార్షిక వసంతోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు. ఈ వేడుకల కోసం మే 10వ తేదీ సాయంత్రం 6 గంటలకు టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా అంకురార్పణ చేయనున్నారు. భక్తులు ఒక్కొక్కరు 150 రూపాయలను చెల్లించి వసంతోత్సవంలో పాల్గొనవచ్చు. ఉత్సవాల్లో భాగంగా మే 12వ తేదీ ఉదయం 9.45 గంటలకు స్వర్ణ రథోత్సవం కన్నులపండువగా జరుగనుంది. వసంతోత్సవాలు జరిగే మూడు రోజులు మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 4:30 గంటల వరకు శుక్రవారపు తోటలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించనున్నారు. సాయంత్రం 7:30 నుండి 8:30 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో అమ్మవారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

## గుంటూరు వెస్ట్‌లో కలెక్షన్ కింగ్‌లు..




**గుంటూరు:** గుంటూరు వెస్ట్ నియోజకవర్గంలో ఏ పనికావాలన్నా.. చేతులు తడపాల్సిందేనా? .. ఎవరు పని చేయించు కోవాలన్నా.. డబ్బులు ఇవ్వాల్సిందేనా? అంటే.. టీడీపీ నాయకులే ఔనని చెబుతున్నారు. ఇక్కడ కలెక్షన్ కింగ్‌లు పెరిగిపోయినట్టు గత రెండు మాసాలుగా పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. పైకి మాత్రం ఏమీ ఉండదు. ఎవరూ కనిపించరు. కానీ.. జరగాల్సిన అవినీతి మాత్రం జరుగుతోందని చెబుతున్నారు. గత ఎన్నికల్లో గల్లా మాధవి ఇక్కడ నుంచి తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఆమె తొలి నాలుగు మాసాలు ఉదయాన్నే లేచి తన స్కూటీపై నియోజకవర్గంలో ఒంటరిగా తిరుగుతూ.. సమస్యలు పరిష్క రించేందుకు ప్రాధాన్యం ఇచ్చారు. దీంతో ఆమెకు మంచి పేరు వచ్చింది. కానీ.. తర్వాత తర్వాత.. తీరు మారిందని కూటమిలో గుసగుసలు వినిపిస్తున్నాయి. అమరావతి రాజధాని పరుగులు పెడు తున్న విషయం తెలిసిందే. దీంతో అనేక సంస్థలు.. ఒక్క అమరావతిలోనే కాకుండా.. గుంటూరులోని పలు ప్రాంతాల్లో సంస్థలను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తున్నాయి. కానీ, గుంటూరు వెస్ట్‌లో పెట్టాలంటే.. మాత్రం భయ పడుతున్న పరిస్థితి వచ్చిందని టాక్.

## రియల్ హీరో రాయిస్ అహ్మద్ భట్ పలువురు ప్రాణాలు కాపాడారు

**జమ్మూ కాశ్మీర్:** ఒక మతస్తులంతా ఒకేలాంటోళ్లు అన్న ముద్ర వేయటానికి మించిన దుర్మార్గం మరొకటి ఉండదు. ఇప్పుడున్న భావోద్వేగ పరిస్థితుల్లో సున్నిత అంశాల్ని ఉన్నది ఉన్నట్లుగా మాట్లాడినా తప్పుగా చూస్తారు. అయితే.. ఉన్నది ఉన్నట్లుగా చెప్పటం పాత్రికేయుడి బాధ్యత. ఒకరి తప్పును అందరికి అపాదించలేం. అలా అని ఆ తప్పును తప్పులు చేసిన వారి నుంచి మినహా యించలేం. సింపుల్ గా చెప్పాలంటే.. పహల్గాం ఉగ్రదాడికి సంబంధించి పలువురి అమాయకుల ప్రాణాల్నితీసింది ఉగ్రవాదులు. అయితే.. వారు అనుసరించే మతం ఇస్లాం. అంత మాత్రాన.. అందరూ అలానే ఉంటారన్న భావన సరికాదు. ఎందుకుంటే.. ఉగ్రవాదుల బారి నుంచి ప్రాణాల్నికాపాడిన వారు ముస్లింలే. ఒక విషయంలో నెగిటివిటీని అపాదించేందుకు వెనుకాడనప్పుడు.. పాజిటివ్ అంశాల్ని ప్రస్తావించటం ధర్మమే అవుతుంది కదా?

మొత్తంగా చెప్పేదేమంటే.. మతం పేరుతో విభజన చేసే కన్నా.. సదరు మతంలో చెడ్డోళ్లు.. మంచోళ్లు ఉన్నారన్నది మర్చిపోకూడదు. అంతేకాదు.. ప్రాణాలు తీసిన వారి ఉదంతాలను అదే పనిగా చెప్పి.. ఒక మత వర్గీయుల మీద ఆగ్రహాన్ని పెంచే వేళ.. వాస్తవంగా ఉగ్రదాడి జరిగిన వేళలో.. అక్కడి స్థానిక ముస్లింలు పర్యాటకుల ప్రాణాల్ని కాపాడేందుకు ఎంతలా తల్లడిల్లారో.. మరెంతలా తపించారన్న విషయానని గుర్తించాల్సిన బాధ్యత ఉంది. పహల్గాం ఉగ్రదాడి నుంచి దాదాపు పది నుంచి పదిహేను మంది పర్యాటకుల్ని రక్షించిన వైనం



వెలుగు చూసింది. ఈ రియల్ హీరో పేరు రాయిస్ అహ్మద్ భట్. ఇతను పహల్గాంలో పోనీ ఓనర్స్ అసోసియేషన్ కు అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఉగ్రదాడిని తన కళ్లతో చూడటమే కాదు.. పలువురిని ప్రాణాలతో రక్షించిన గొప్పతనం ఇతని సొంతం. ఆ రోజు అసలే జరిగింది? అన్న ప్రశ్నకు నాటి దారుణ ఉదంతాన్ని కళ్లకు కట్టినట్లుగా చెప్పుకొచ్చాడు. అతనేం చెప్పారన్నది ఆయన మాటల్లోనే చదివితే..

“టెర్రర్ అటాక్ అన్నది మధ్యాహ్నం 2.45 గంటల ప్రాంతంలో జరిగింది. అప్పుడు నేను ఆఫీసులో ఉన్నా. నా ఫోన్ కు ఒక మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ మా యూనియన్ జనరల్ ప్రెసిడెంట్ నుంచి వచ్చింది. ఆ మెసేజ్ చేసిన తర్వాత ఫోన్ కాల్ చేసేందుకు ప్రయత్నించా. సెల్ సిగ్నల్స్ సరిగా లేకపోవటంతో ఆఫీసు నుంచి బయటకు వచ్చి మాట్లాడుతున్నా. అప్పుడు ఉగ్రదాడి జరుగుతుందన్న విషయాన్ని గుర్తించా. నేను.. మా ఆఫీసులో ఉన్న ఆరుగురిని తీసుకొని అక్కడి నుంచి కొందరిని మాతో తీసుకెళ్లాం” అని చెప్పుకొచ్చారు.

పైకి వెళ్లిన తర్వాత కిందకు చూస్తే.. భయానక సన్నివేశాలు కనిపించాయన్న రాయిస్ అహ్మద్.. “ఆ ఘటనను గుర్తు చేసుకుంటే ఒళ్లంతా అదురుతోంది. ఉగ్రదాడి వేళ భయంతో పరుగులు పెడుతున్న వారు.. రక్షించాలన్న ఆర్తనాదాలే వినిపించాయి. కొందరు నీళ్ల కోసం కేకలు వేస్తూ పరుగులు తీస్తున్నారు. నేను వారికి సాయం చేసేందుకు ప్రయత్నించా. అడవిలో ఉన్న ఒక వాటర్ పైప్ సాయంతో నీళ్లు ఇచ్చా. భయంతో ఉన్న వారికి నేను ఒక్కటే చెప్పాను. వారంతా సురక్షితంగా ఉన్నారని. యాత్రికుల్ని కొందరిని నా టీం సభ్యులకు అప్పగించా. భయపడిన వారిని సురక్షితంగా బయట పడేలా చేయటమే నా మొదటి పనిగా భావించా” అని ఆ టైంలో తానేం చేశాడో చెప్పుకొచ్చాడు రాయిస్ అహ్మద్ భట్. కాల్పుల వైపు తాను తొలిసారి చూసినప్పుడు.. ఎంట్రన్స్ గేటు వద్ద ఒక డెడ్ బాడీని తాను చూసినట్లుగా చెప్పిన భట్.. “ఆ తర్వాత నాలుగైదు డెడ్ బాడీలు కనిపించాయి. అక్కడ ఉన్న కొంతమంది గాయపడ్డ మహిళలు.. తమ భర్తలను రక్షించాలని వేడుకున్నారు. ఏదైతే అది అవుతుందని మా టీం సభ్యులమంతా గేట్ లోపలకు వెళ్లి ఆపరేషన్ స్టార్ట్ చేశాం. అలా పది.. పదిహేనను మందిమి రక్షించగలిగాం’ అని చెప్పుకొచ్చారు.

## రామప్ప ఆలయంలో శిల్పాలు చూసి మైమరిచిన మిస్ ఇండియా నందిని



**ములుగు:** యునెస్కో గుర్తింపు పొందిన ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం రామప్ప దేవాలయాన్ని 2023 మిస్ ఇండియా విజేత నందిని గుప్తా శనివారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా అర్చకులు ఆమెకు స్వాగతం పలికారు. నందిని గుప్తా రామలింగేశ్వరునికి ప్రత్యేక పూజలు చేశారు. పర్యాటక శాఖ జిల్లా అధికారి శివాజీ నేతృత్వంలో టూరిజం గైడ్లు ఆమెకు రామప్ప ఆలయ చరిత్ర, రామప్పలోని మదనిక సాలబంజికల చరిత్రను తెలియజేశారు. అద్భుత నిర్మాణ రీతులు, అపురూప శిల్ప సంపదకు నెలవైన రామప్ప ఆలయం జగద్విఖ్యాతం, కాకతీయుల నిర్మాణాల్లో తలమానికంగా నిలిచిన విషయం తెలిసిందే. రాళ్లను కరిగించి పోతపోసి మలిచిన శిల్పాలను నందిని గుప్తా ఆసక్తిగా తిలకించారు. మరోవైపు, మిస్‌వరల్డ్2025 పోటీలకు అతిథ్యం ఇచ్చేందుకు హైదరాబాద్ నగరం సిద్ధమవుతోంది. మే 7 నుంచి 31 వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరనుండగా ఈ పోటీల్లో పాల్గొనే వివిధ దేశాల అందాల భామలు రాష్ట్రంలోని పలు ప్రముఖ పర్యాటక ప్రాంతాలను చూపేలా ప్రభుత్వం కార్యాచరణ చేసింది. అందులో భాగంగా మే 14న సుందరీమణులు రామప్పకు రానున్నారు. కానీ అంతకంటే ముందుగానే రాజస్థాన్‌కు చెందిన మిస్‌ఇండియా రామప్పను సందర్శించారు. అంతకుముందు, నందిని గుప్తా చార్మినార్ సహా హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలను సందర్శించారు. రాజస్థాన్‌లోని కోటకు చెందిన నందిని ఇటీవల చార్మినార్‌ను సందర్శించారు. అక్కడే ఉన్న లాడ్ బజార్‌లో గాజులు కొనుగోలు చేశారు. అనంతరం నందిని గుప్తా మీడియాతో మాట్లాడారు. భారత్ తరఫున పాల్గొనే అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు ఫెమినా మిస్‌ఇండియా వరల్డ్ 2023 విజేత నందిని గుప్తా. సంప్రదాయ మూలాలతోపాటు ఆధునికత సంతరించుకున్న నగరం హైదరాబాద్ అని కొనియాడారు. ఐటీలో చాలా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇక్కడి సంస్కృతి, వారసత్వం, సాంకేతికను ప్రపంచం చూస్తుందన్నారు. పేర్కొన్నారు. హైదరాబాద్ నగరం అతిథ్యం నచ్చిందని తెలిపారు. ఇక్కడి ఆహారం, భాష, సంస్కృతిలో వైవిధ్యం తనను కట్టిపడేశాయని నందిని గుప్తా చెప్పారు. ప్రేమను పంచే నగరం ఇదని అన్నారు. విదేశీ ప్రతినిధులకు మనదేశ సంప్రదాయాలు, సంస్కృతులు పరిచయం అవుతాయన్నారు. అతిథులు పోచంపల్లి, కళాంకారి, గద్వాల చీరలు కట్టుకుని ఆలయాలను సందర్శిస్తారని ఆశిస్తున్నన్నట్లు చెప్పుకొచ్చారు.

## ఆకస్మిక మార్పు, భారీ వర్షాలు ఈ జిల్లాలకు తీవ్ర హెచ్చరిక

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పు కనిపిస్తోంది. భారీగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలతో పాటుగా అకాల వర్షాలు కురుస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ పలు ప్రాంతా ల్లో అధిక స్థాయిలో ఉష్ణోగ్రతలు ఇబ్బంది పడుతున్నాయి. అయితే, ఆకస్మికంగా వాతావరణం లో వచ్చిన మార్పులతో వర్షాలు మొదలయ్యాయి. రానున్న రెండు రోజులు వడగాల్పులతో పాటుగా భారీ వర్షాలకు అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రెండు రాష్ట్రాల్లోనూ రానున్న రెండు రోజుల వాతావరణ పరిస్థితుల పైన అలర్ట్ జారీ చేసింది. వాతావరణంలో వస్తున్న మార్పుల వేళ హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక అలర్ట్ జారీ చేసింది. పలు ప్రాంతాలకు వర్ష సూచన చేసింది. ఈ రోజు రాత్రి నుంచి రేపు (సోమవారం) పలుచోట్ల తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురుసే అవకాశం ఉందని పేర్కొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఈదురుగాలులతో వర్షాలు పడతాని వెల్లడించింది.



దీంతో, ఎల్లో అలర్ట్ జారీ చేశారు. ఈ రోజు తెలంగాణలోని కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 50 నుండి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కొమరం భీమ్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాలలో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. కాగా.. ఆదివారం ఉదయం నిజామాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, యాదాద్రి జిల్లాలో వర్షం కురిసింది.. ఇదిలాఉంటే.. ఉత్తర తెలంగాణ లోని కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వాడగలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. ఈ రోజు గరిష్టంగా మెదక్ లో 42.9, కనిష్టంగా హనుమకొండ లో 38 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. ఏపీలోనూ కోస్తా ఆంధ్ర, రాయలసీమలో ఆది వారం, సోమవారం తేలికపాటి పడే అవకాశం ఉంది.

## సికింద్రాబాద్ నుంచి వారణాశి అయోధ్య స్పెషల్




**సికింద్రాబాద్:** సికింద్రాబాద్ నుంచి గంగా- రామాయణ పుణ్యక్షేత్ర పేరుతో ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ మరో టూర్ ప్యాకేజీని ప్రకటించింది. వారణాశి- అయోధ్య- నైమిశారణ్యం వంటి ప్రఖ్యాత పుణ్య క్షేత్రాలు ఈ ప్యాకేజీలో చేర్చింది. భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఆయా పుణ్యక్షేత్రాలను భక్తులు దర్శించుకోవచ్చు. ఎనిమిది రాత్రులు/ తొమ్మిది పగళ్లు సాగే యాత్రా స్పెషల్ ఇది. జూన్ 6వ తేదీన సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళుంది. మొత్తం 718 సీట్లు అందుబాటులో ఉంటాయి. ఇందులో స్లీపర్- 460, 3ఏసీ- 206, 2ఏసీ- 52. సికింద్రాబాద్ నుంచి బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్ భువనగిరి, జనగామ, ఖాజీపేట్, వరంగల్, మహబూబాద్, డోర్నకల్ జంక్షన్, ఖమ్మం, మధిర, ఏపీలో విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం, పలాస స్టేషన్‌లల్లో ఈ ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ సౌకర్యం ఉంది. ఒడిశాలో బ్రహ్మపూర్, ఖుర్దా రోడ్ జంక్షన్, భువనేశ్వర్, కటక్, జైపూర్ కియోంఝర్ రోడ్, భద్రక్, బాలాసోర్ స్టేషన్లల్లో హాల్ట్ అవుతుంది. ఆయా స్టేషన్లల్లో ప్రయాణికులు బోర్డింగ్/డీబోర్డింగ్ అవ్వొచ్చు. ఈ ప్యాకేజీలో వారణాశి- అయోధ్య- నైమిశారణ్యం (లక్నో)- ప్రయాగ్‌రాజ్- శృంగ్‌వీర్‌పూర్ ఉన్నాయి. వారణాశిలో కాశీ విశ్వనాథుడు, విశాలాక్షి, అన్నపూర్ణేశ్వరి అమ్మవారి ఆలయాల్లో పూజల్లో పాల్గొనవచ్చు. అక్కడి కారిడార్ సందర్శనం కూడా ఈ టూర్ ప్యాకేజీలో ఉంది. అయోధ్యలో చారిత్రాత్మక బాలరాముడి ఆలయం, హనుమాన్ గర్హి ఆలయాలను దర్శించవచ్చు. అక్కడి సరయూ నది హారతిలో పాల్గొనవచ్చు. నైమిశారణ్యంలో చక్ర తీర్థ, హనుమాన్ గర్హి, వ్యాస గద్దీ, ప్రయాగ్‌రాజ్‌లో త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలను ఆచరించే అవకాశం ఉందీ టూర్ ప్యాకేజీ ద్వారా. రామాయణ నేపథ్యం ఉన్న శృంగ్‌వీర్‌పూర్ ధామ్‌తో ఈ ప్యాకేజీ టూర్ ముగుస్తుంది. అక్కడి నుంచి మళ్లీ సికింద్రాబాద్‌కు చేరుకుంటుంది భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఈ ప్యాకేజీ కోసం ఒక్కొక్కరు చెల్లించాల్సిన ఛార్జీ మొత్తం 16,200 రూపాయలు. ఇది ఎకానమీ అంటే స్లీపర్ క్లాస్. ఇందులో పిల్లలు అంటే 5 నుంచి 11 సంవత్సరాల్లోపు వారికి 15,200 రూపాయల ఛార్జీని నిర్ధారించారు. స్టాండర్డ్ కేటగిరీ (3ఏసీ)లో పెద్దలకు 26,500, పిల్లలకు 25,300 రూపాయలు, కంఫర్ట్ కేటగిరీ (2ఏసీ)లో పెద్దలకు 35,000, పిల్లలకు 33,600 రూపాయలను చెల్లించాల్సి ఉంటుంది.

## మందుబాబులకు బంపరాఫర్ ప్రభుత్వ తాజా నిర్ణయంతో

**అమరావతి :** ఏపీలో కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకాల పైన కీలక నిర్ణయం తీసుకుంది. అధికారంలోకి రాగానే ప్రభుత్వం నూతన మద్యం పాలసీ అమల్లోకి తెచ్చింది. బ్రాండెడ్ మద్యం అమ్మకాలను తిరిగి మార్కెట్ లో మొదలయ్యాయి. రూ 99 కే క్వార్టర్ మద్యం అందుబాటులోకి వచ్చింది. ఇక, కొత్త బార్ల పాలసీ పైన ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో ప్రభుత్వం తాజా గా తీసుకున్న నిర్ణయం మందుబాబులకు కిక్ ఇవ్వనుంది. ఫీజుల తగ్గింపుఏపీ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో త్రీ స్టార్ సహా ఆపై స్థాయి హోటళ్లలో వార్షిక బార్ లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీని ప్రభుత్వం భారీగా తగ్గించింది. రూ.66.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఏపీ హోటల్స్ అసోసియేషన్ చేసిన విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ఫీజును తగ్గిస్తూ ఆదేశాలిచ్చింది. సెప్టెంబరు 1వ తేదీ నుంచి తగ్గించిన ఫీజులు అమల్లోకి రానున్నాయి. పర్యాటకంతో పాటు ఆతిథ్యరంగానికి ఊతమిచ్చేలా త్రీస్టార్ హోటళ్లు ఆ పై స్థాయి హోటళ్లలో బార్ల



వార్షిక రిజిస్ట్రేషన్ ఛార్జి, లైసెన్సు ఫీజులను తగ్గిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఏడాదికి లైసెన్సు ఫీజును రూ.5 లక్షల మేర, నాన్ రిఫండబుల్ ఛార్జీ రూ. 20 లక్షల మేర నిర్ధారిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అమలు చేస్తున్న లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు దేశంలో ఎక్కడా లేని విధంగా ఎక్కువగా ఉన్నట్టు ఏపీ హోటల్స్ అసోసియేషన్ విజ్ఞప్తి చేసింది. పర్యాటకంగా వృద్ధి చెందేందుకు అవకాశాలు, పెట్టుబడి అవకాశాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, ఫుట్?ఫాల్ లాంటి అవకాశాలను అందిపుచ్చుకునేలా భారీగా ఉన్న ఈ ఫీజులను, ఛార్జీలను తగ్గించాలంటూ ఏపీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించింది. వీటిని పరిగణలోకి తీసుకున్న ప్రభుత్వం వార్షిక లైసెన్సు, నాన్ రిఫం డబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలను తీసుకుంది.

## ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోంది మోదీ



**ఢిల్లీ : ఏప్రిల్ 27,**
పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ప్రతి భారతీయుడి రక్తం మరుగుతోందని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని మోదీ అన్నారు. 'ఈ ఘటనపై దేశమంతా ఎంతో బాధపడుతోంది. ఉగ్రవాదంపై పోరులో 140 కోట్ల మంది భారతీయులే మన బలం. అంతా కలిసికట్టుగా పోరాడుదాం. ప్రపంచం మొత్తం మనవైపే ఉంది. దాడి వెనుక ఉన్నవారికి కఠిన శిక్ష తప్పదు. బాధిత కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇస్తున్నాను' అని మోదీ స్పష్టం చేశారు.

## 28 నుంచి నరేంద్రపురం గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట : ఏప్రిల్ 27,**
గన్నవరం, ఉమ్మడి తూర్పుగో దావరి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఆదేశాల మేరకు 28వ తేదీ నుండి నరేంద్రపురం శాఖ గ్రంథాలయం నందు విద్యార్థులకు వేసవి విజ్ఞాన తరగతులు నిర్వహించ నున్నట్లు గ్రంథ పాలకురాలు కె. సునీత తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఏప్రిల్ 28వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు కొనసాగనున్నట్లు చెప్పారు. ఈ శిక్షణ తరగతులలో కథలు చెప్పడం, స్పోకెన్ ఇంగ్లీష్, చిత్రలేఖనం, పేపర్ క్రాఫ్ట్, జనరల్ నాలెడ్జ్, ఇండోర్ గేమ్స్, పాటలతో కొనసాగుతున్నట్లు చెప్పారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సునీత కోరారు

## యువతకు ఉద్యోగ కల్పనకు నిరంతరం కృషి చేస్తా ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట : ఏప్రిల్ 27**
కొత్తపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు మార్గదర్శకత్వంలో నియోజకవర్గానికి చెందిన యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు నిరంతరం నావంతు కృషి చేస్తానని. దీనికి అనుగుణంగా 60 మంది యువతకు శిక్షణ అందించి, అందులో 20 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరిగింది. వారందరికీ రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ , ఎంపీ హరీష్ బాలయోగి ఆధ్వర్యంలో నియామక పత్రాలు అందించడం ఆనందంగా భావిస్తున్నానని రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు మరింతగా కృషి చేస్తానని యువ నాయకులు బండారు సంజీవ్ మాట్లాడడం జరిగింది

## పిడుగు పడి పదవ తరగతి విద్యార్థి మృతి



**మక్తల్ : ఏప్రిల్ 27,: నారాయణపేట జిల్లా :** మక్తల్ మండలం దాదానపల్లి గ్రామంలో ఉరుములు మెరుపులతో అకాల వర్షం కురిసి పిడుగు పడడంతో పొలం పని చేస్తున్న కురువ కురుమూర్తి అనే బాలుడు అక్కడికి అక్కడే మరణించాడు. కుటుంబ సభ్యులు బాలుడి మృతదేహం వద్ద శోకసంద్రం లో మునిగిపోయారు.

బంగాళాఖాతంలో అల్పపీడ ద్రోని వలన జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల అప్రమత్తంగా ఉండాలి.

## ముంజంపల్లి గ్రామీణ యువతకు వాలీబాల్ కిట్టు అందజేత ఎస్సై కొట్టె ప్రవీణ్ కుమార్




**బెజ్జూర్:, ఏప్రిల్ 27,:** కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని ముంజంపల్లి గ్రామంలో యువకులకుబెజ్జూర్ ఎస్ఐ కొట్టె ప్రవీణ్ కుమార్ వాలీబాల్ కిట్టు అందజేశారు. గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, పలు సలహాలు సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోక్రీడా కార యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తడ్కల్ లో హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా ర్యాలీ

**బిజమ్ముకాశ్మీర్ లోని పహ్లగం పర్యాటక ప్రాంతానికి పాకిస్తాన్ ముష్కర ఉగ్రవాదులు కాల్పులు జరిపి చంపిన దుశ్చర్యకు నిరసనగా తడ్కల్ లో ర్యాలీ**



**సంగారెడ్డి,కంగ్టి ఏప్రిల్ 27** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలో జమ్మూకాశ్మీర్ లోని పహ్లగం పర్యాటక ప్రాంతానికి వెళ్లిన అమాయక హిందూ పర్యాటకులను పాకిస్తాన్ ముష్కర ఉగ్రవాదులు కాల్పులు జరిపి చంపిన దుశ్చర్యకు నిరసనగా శనివారం స్థానిక హనుమాన్ మందిర్ నుంచి గ్రామ పురవీధుల గుండా సెల్ఫోన్ టార్చిలైట్లతో, కొవ్వొత్తులతో,నిరసన ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాజీ మహారాజ్ ప్రధాన కూడలిలో మనవ హారంగా ఏర్పడి ముష్కర దాడిలో మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమాయకుల పై ఉగ్ర దాడి అమానుషం అని అన్నారు. పహిల్గాం ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు వదిలిన అమాయక హిందువులకు అశ్రు నయనాలతో నివాళులు అర్పిస్తూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుతు హిందూ సంఘాల నాయకులు అశ్రు నివాళ్లు అర్పించారు. మారణ కాండ సృష్టించిన ఉగ్రవాదులు తగిన మూల్యం చెల్లించుకోకతప్పదని, ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని,ఇందుకు బాధ్యులైన పొరుగున ఉన్న దాయాది దేశాలు గట్టి జవాబ్ చెప్పాలని హిందూ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. జమ్మూ కాశ్మీర్ లో ఉగ్రవాదులు ఒక వర్గం టూరిస్టులపై ఏరికోరి కిరాతకంగా అమానవియంగా కాల్పులు జరిపి హతమార్చడం మార్చడం దారుణమైన సంఘటన అని అన్నారు. తీవ్ర దిగ్భ్రాంతి వేదనకు గురి చేసిందని హిందూ సంఘాల నాయకులు విచారం వ్యక్తం చేశారు. కాశ్మీర్ ఉగ్ర మూకల మారణ కాండలో అమాయక టూరిస్టులను కాల్చి చంపడం దారుణ, హేయనీయమైన,క్రూర చర్య అని తీవ్రంగా ఖండించారు. ఉగ్రమూకల దాడులలో అమాయకులు,కీలక రంగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు,టూరిస్టులు నెలకొరగడం యావత్ భారతీయులందరిని కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టు దిట్టమైన ఏర్పాటు చేయాలని టూరిస్టులకు భద్రత కల్పించాలని కోరారు. అమానవియ ఘటనను నిరసిస్తూ మానవహారం నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేస్తూ దేశభక్తిని, పెంపొందిస్తామన్నారు.

దేశంలో ఇలాంటి హృదయ విదారకమైన సంఘటనలు జరిగినప్పుడు జాతి యావత్తు ఒకటిగా నిలిచి కేంద్ర ప్రభుత్వానికి అండగా ఉండవలసిన సమిష్టి బాధ్యత మనందరిపై ఉందని,ఇలాంటి అంశాలలో రాజకీయాలకు తావివ్వకూడదని అన్నారు. ఈ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము హిందూ సంఘాల తరపున సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని, దేశ పౌరులతో పాటు దేశంలోని జాతీయ, ప్రాంతీయ పార్టీలు, విద్యా సంఘాలు, స్వచ్ఛంద సేవా సంఘాలు ఈ విపత్కర పరిస్థితుల్లో భారత ప్రభుత్వానికి మద్దతు తెలిపి దేశ సమగ్రతకు భారత జాతి ఐక్యతను చాటాలని అన్నారు.

## సమాచార హక్కు చట్టం ను సామాన్యులు అందరు వినియోగించుకోవాలి

**సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్. కాంపాటి సందీప్**




**సూర్యాపేట జిల్లా ఏప్రిల్ 27**
సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం. ఈ చట్టం 2005లో ఆమోదించబడింది. ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను, జవాబుదారీతనాన్ని పెంచేందుకు మరియు అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది. సమాచార హక్కు చట్టం యొక్క ముఖ్య లక్ష్యాలు:పౌరులకు అధికారం కల్పించడం, పౌరులకు సమాచారం తెలిస్తే వారు ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించగలుగుతారు మరియు వారి హక్కులను కాపాడుకోగలరు. ప్రభుత్వంలో పారదర్శకతను ప్రోత్సహించడం,సమాచార హక్కు చట్టం ద్వారా ప్రభుత్వ పనితీరులో పారదర్శకత పెరుగుతుంది, ప్రజలకు సమాచారం అందుబాటులోకి వస్తుంది. అవినీతిని అరికట్టడం, ప్రజలకు సమాచారం తెలిస్తే వారు అవినీతిని గమనించి ప్రభుత్వానికి తెలియజేయవచ్చు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం,సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ నిర్ణయాలలో చురుగ్గా పాల్గొనగలుగుతారు, ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందని ఆయన అన్నారు. సమాచార హక్కు చట్టం అనేది సామాన్యుడికి వజ్రాయుధం లాంటిదని. అందరూ కూడా సమాచార హక్కు చట్టాన్ని వినియోగించుకొని ప్రతి ఒక్కరు కూడా సమాచారం తెలుసుకోవాలని అన్నారు.

## గిరిజన గ్రామాలలో పర్యటన

**ప్రజా నాయకులము అనే ముసుగులు ఉండే దళారులను నమ్మొద్దు**
**ఇది ప్రజా ప్రభుత్వం పథకాలన్నీ అర్హులైన వారికే**



**పెంచికల్ పేట్:ఏప్రిల్ 27, :**కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గంలో ప్రజాఆవేదన పై పల్లె నిద్ర లో భాగంగా చింతలమనేపెల్లి మండల కోయపెల్లి గ్రామములో బస చేసి,నేడు గిరిజన గ్రాములైన కోయపల్లి, నాగపల్లి, సోమిని, తలాయి, పాపన్నపేట, కమ్మర్గాం గ్రామాలలో పర్యటించిన సిర్పూర్ అసెంబ్లీ ఇన్చార్జ్ రావి శ్రీనివాస్ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం నాయకులు అనే ముసుగులో ఎంతోమంది దళారులు,పేద ప్రజానికానికి మాయమాటలు చెప్పుతూ డబ్బులు దండుకునే ప్రయత్నంలో ఉంటారంటూ, ఈ ప్రభుత్వంలో వచ్చే సంక్షేమ పథకాలు అందేలా కృషిచేస్తాను. ముఖ్యంగా ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి గ్రామస్థుడు అప్రమత్తంగా ఉండాలంటూ,గ్రామస్తులు అందరూ ఏకమై నిరుపేదలైన వారికి అర్హులైన వారికి ముందుగా అందేలా తమ వంతుగా కృషి చేసుకోవాలంటూ, ఎలాంటి తప్పిదాలు జరిగినా వెంటనే ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేయాల్సిందిగా,ఎవరు దళారూలను నమ్మి మోసపోవద్దని,ఒక ప్రకటనలో తెలిపారు...

## అంత్యక్రియలలో పాల్గొన్న కొండేటి శ్రీధర్



**వర్ధన్నపేట ప్రతినిధి: ఏప్రిల్ 27**
:వర్ధన్నపేట నియోజకవర్గ వర్ధన్నపేట పట్టణ చెందిన ల్యాదేళ్ళ ప్రభాకర్ అనారోగ్యంతో మృతిచెందగా వారి పా ర్థివదేహానికి పూల మాలలతో నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్య క్షులు కొండెటి శ్రీధర్.వారితో బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం పట్టణ బిజెపి నాయకులు ఉన్నారు.

## ఉగ్ర దాడికి నిరసనగా సాలూరు మజ్జులపేట లో దిష్టిబొమ్మ దగ్ధం



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, ఏప్రిల్ 26:** ఇటీవల జమ్మూ కాశ్మీర్ లో ఉగ్ర దాడిలో టూరిస్ట్ ల పై కాల్పులు ఘటన సంచలనం సృష్టించింది. 28 మంది మృత్యువాత పడ్డారు. ఇటువంటి దుర్ఘటనలు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదుల దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ నాయకులు, 16 వార్డ్ కౌన్సిలర్ రాపాక మాధవ రావు,ప్రజలు,యువత అధిక సంఖ్య పాల్గొన్నారు. ఉగ్రవాదం నశించాలి అని నినాదాలు చేశారు.

## తెలంగాణ నూతన ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణారావు

**హైదరాబాద్:ఏప్రిల్ 27,** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తదుపరి ప్రధాన కార్య దర్శిగా కె.రామకృష్ణారావు ను నియమించింది ప్రభుత్వం. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. 1989 బ్యాచ్ కు చెందిన ప్రస్తుత సీఎస్ శాంతి కుమారి.. 2021 జనవరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తు న్నారు. శాంతి కుమారి పదవి కాలం ఈనెల 30న ముగియ నుంది. ఈ నేపథ్యంలో తదుపరి సీఎస్ గా రామకృష్ణారావు పేరును ఖరారు చేశారు.



1990 బ్యాచ్ కు చెందిన రామకృష్ణారావు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నా రు. వచ్చే ఆగస్టులో ఆయన రిటైర్ కానున్నారు. ప్రస్తుతమున్న ఐఏఎస్‌ల్లో శశాంక్ గోయల్ తరువాత రామకృష్ణారావు సీనియర్ గా ఉన్నారు. ఆర్థిక శాఖలో ఆయన చేసిన సేవలు, ఆర్థికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపించడంలో తనకున్న అనుభవం తోడ్పడుతుం దన్న ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి ఆయనను నియమించారు. రామకృష్ణారావు గతంలో నల్గొండ జాయింట్ కలెక్టర్, గుంటూరు కలెక్టర్ గా కూడా విధులు నిర్వహిం చారు. రామకృష్ణారావు మే 1 నుండి తెలంగాణ ప్రధాన కార్యదర్శిగా విధులు

## వేసవి కాలం విద్యార్థులకు చదరంగ శిక్షణ శిబిరం

**-సెల్ ఫోన్, టీవీ మాధ్యమాలకు విద్యార్థులను దూరంగా ఉంచాలి**
**బిటిఎస్ చెస్ అకాడమీ చైర్మన్ దామెర ప్రేమ్ సాగర్**



**వరంగల్: 27 ఏప్రిల్**
ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రస్తుత హన్మకొండ జిల్లా కేంద్రంలోని రెడ్డి కాలనీలో వేసవి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్, టీవీ, ఇతర మాధ్యమాలకు గురికాకుండా విద్యార్థుల్లో ఏకాగ్రత, క్రమశిక్షణ, సమస్య పరిష్కార మార్గాలను పెంపొందించుటకు బిటిఎస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో చెస్ ఆటపై శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. వివరాలు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు మరియు సాయంత్రం 5:30 నుండి 7:30 వరకు తరగతులు నిర్వహిస్తున్నట్లు బిటిఎస్ చెస్ అకాడమీ చైర్మన్ తెలిపారు. సీనియర్ నేషనల్ ఆర్బిటర్, రేటెడ్ టోర్నమెంట్ లకు అవసరమయ్యే మెలకువలను ఫైడ్ సర్టిఫైడ్ కోచ్ బిటిఎస్ చెస్ అకాడమీ చైర్మన్ దామెర ప్రేమ్ సాగర్. మరిన్ని వివరాల కోసం 8142921934 సంప్రదించండి.

## బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేసిన మండల నాయకులు బాల్నే వెంకన్న

**-అనంతరం చలో వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హాజరు**
**-బీఆర్ఎస్ పార్టీ 25 ఆవిర్భవ వేడుకల అనంతరం పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం**



**చెన్నారావుపేట: 27 ఏప్రిల్** వరంగల్ జి ల్లా,చెన్నారావుపేట మండలం వివిధ గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ 25 ఆవిర్భవ దినోత్సవం సంద ర్భంగా పార్టీ జెండాను ఎగరవేసి అనంతరం వరంగల్ బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు హాజరు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ: తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా 2001 సంవత్సరంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ ఆధ్వర్యంలో స్థాపించబడిన బిఆర్ఎస్ పార్టీ ఆ తర్వాత ఎన్నో ఆటుపోట్లు, త్యాగాల నడుమ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చిన మహానేత, మన నాయకులు కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంక్షేమం, అభివృద్ధికై బిఆర్ఎస్ పార్టీయే రక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డ్ మెంబర్లు, కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుడిగా తలారి లింగం



**మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 27:**మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రంలో ముదిరాజ్ యువజన సంఘం నూతన ఎన్నికలు నిర్వహించారు, ఓటింగ్ ద్వారానే ముచ్చటగా మూడోసారి ముదిరాజ్ అధ్యక్షుడు పట్టణ నికి చెందిన తలారి లింగం గెలుపొందాడు, ఈ సందర్భంగా అధ్యక్షుడు తలార్ లింగం మాట్లాడు తూ నాపై నమ్మకం ఉంచి నన్ను మూడోసారిగా అధ్యక్షుడిగా గెలిపించినందుకు మీకు కష్ట సుఖాల్లో ఎటువంటి ఇబ్బందులు రాకుండా కంటికి రెప్పలా కాపాడుకుంటానని, సంఘం ను డెవలప్మెంట్లో ముందుకు తీసుకెళ్తానని అన్నారు, అనంతరం సంఘం యొక్క నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో ముదిరాజ్ అధ్యక్షుడు తలారి లింగం, ఉపాధ్యక్షుడు దుంపల రాజు, ప్రధాన కార్యదర్శి చింతాల సిద్ధిరాములు, కోశాధికారి తిరుపతి, ప్రశాంత్, సహాయ కార్యదర్శి గండి గారి వెంకటేష్, సంఘం యొక్క నాయకులు పాల్గొన్నారు,

## శివయ్య సన్నిధిలో రాహు కేతు పూజలకు పోటెత్తిన భక్తులు



**గుంటూరు,పెదకాకాని ఏప్రిల్ 27** :అమావాస్య,ఆదివారం సందర్భం గా గుంటూరు జిల్లా పెదకాకాని మల్లేశ్వర స్వామి ఆలయంలో రాహు కేతు పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఉదయం నాలుగు గంటల నుంచి సాయంత్రం రాహుకాల సమయం 4:30 వరకు 1509 టికెట్లు భక్తులకు విక్రయించి నట్లు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆలయ ఉపకమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి గోగినేని లీలా కుమార్ పేర్కొన్నారు. రాహు కేతు పూజల ద్వారా 7,54,500 ఆదాయం వచ్చినట్లు తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా దేవస్థాన అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.రాహు కేతు పూజలు ఇతర సేవలు కలిపి దేవస్థానానికి 9,10,000 ఆదాయం సమకూరినట్లు ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు.

## ఒంటరి మహిళా పై వైసీపీ నేత తండ్రి అఘాయిత్యం.....

**బాధిత మహిళలు పరామర్శించిన చంద్రగిరి జనసేన మండల పార్టీ అధ్యక్షుడు తపసి మురళి రెడ్డి............**



**తిరుపతి జిల్లా:** ఒంటరిగా ఉంటున్న ఓ ఎస్టీ మహిళపై వైసీపీ సీనియర్ నేత తండ్రి అఘాయిత్యం పాల్పడ్డారని చంద్రగిరి జనసేన మండల పార్టీ అధ్యక్షుడు మురళీ రెడ్డి ఆరోపించారు. ఆదివారం బాధిత మహిళను పరామర్శించి జరిగిన దురాగతం గురించి అడిగి తెలుసుకున్నారు.తొండవాడ పంచా యతీ, ఎస్టీ కాలనీలో ఒంటరిగా ఉంటున్న మహిళ ఇంట్లోకి గతవారం వైసీపీ సీనియర్ నేత తండ్రి ప్రవేశించి అత్యాచారం చేయబోయాడని,ప్రతిఘటించి చొప్పుతో కొట్టినట్లు బాధిత మహిళ తెలిపిందని మురళీ పేర్కొన్నారు. ఫిర్యాదు చేయడానికి కూడా ఒంటరి మహిళ భయపడుతుందని తెలిపారు. బాధ్యుడు పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని జనసేన చంద్ర గిరి సీనియర్ నాయుకులు తపసి మురళీ రెడ్డి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కర్ణాటక రాష్ట్రం కి చెందిన మైనర్ బాలుడు తిరుమలలో అదృశ్యం ..........

**రేణిగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో బాలుడు ఆచూకీ లభ్యం....**




**రేణిగుంట మండలం:**ఈరోజు ఒక మూగ మరియు చెవి వినిపించని వ్యక్తి మల్లవరం గ్రామం, రేణిగుంట మండలంలో తిరుగుతుండగా గుర్తించ బడ్డాడు. ఆయన ను రేణిగుంట పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి, సీసీటీఎన్ఎస్ ద్వారా తనిఖీ చేసినప్పుడు, తిరుమల 2 టౌన్ పోలీస్ స్టేషన్లో ఈ వ్యక్తి సంబంధించి ఒక మిస్సింగ్ కేసు నమోదు అయ్యినట్లు తెలిసింది.తక్షణమే తిరుమల 2 టౌన్ పోలీస్ స్టేషన్‌ను సమాచారమిచ్చి, అతని వివరాలు ధృవీకరించబడినవి. మైనర్ బాలుడు శ్రీనివాస్ (వయసు: 16), తండ్రి పేరు: కృష్ణప్ప, (గ్రామం:ముద్గల్, తాలూకా: లింగసుగురు, జిల్లా: రాయచూర్, రాష్ట్రం: కర్ణాటక నుండి వచ్చిన వాడిగా గుర్తించబడినాడు.బాలుడిని అతని కుటుంబానికి అప్పగించే చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు ఇలాంటి సమయాల్లో పోలీస్ శాఖకు సహకరించడం అభినందనీయం.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవారులని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు పడుతున్నా ఇబ్బందులు...



**శ్రీకాళహస్తి నియోజకవర్గం:**వాయు లింగేశ్వరుడికి క్షేత్రస్థాయిలో భక్తులు ఉన్నారు. ఆ వాయులింగేశ్వరుని దర్శించుకోవడానికి వచ్చిన భక్తులు ఈ వేసవి కాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఒక పక్కన ఎండలు మండుతుంటే మరో పక్కన చలువ కార్పెట్లో ఏర్పాటు చేసినప్పటికీ కూడా వాటిపైన కార్లను పార్కింగ్ చేయటం అనేది చాలా దుర దృష్టకరం.ప్రభుత్వం పేరుకు మాత్రం భక్తుల కోసం కార్పెట్లు కూలింగ్ పెయింటింగ్ వేసా మని గొప్పలు చెప్పుకోవడం తప్ప వాటిని సరిగ్గా పట్టించుకోవడం లేదు.శ్రీకాళహస్తి దేవస్థానానికి దేశ నలుమూలల నుండి ఎంతోమంది భక్తులు వస్తున్నారు వాళ్ల సౌకర్యాలను చూసుకోవడం కూడా దేవస్థానంలో పనిచేస్తున్నటువంటి ఈవో మరియు అధికారుల బాధ్యత ఈ విషయం మీద దేవస్థాన ఈవో దేవస్థాన అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు .ప్రభుత్వ అధికారులు వెంటనే ఆలయ అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాము.

# చలో వరంగల్ తరలిన బీఆర్ఎస్ శ్రేణులు



**మెదక్ జిల్లా చేగుంట, ఏప్రిల్ 27:**
చేగుంట మండల కేంద్రంలో తాజా మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్, జిల్లా నాయకులు రంగయ్య గారి రాజిరెడ్డి, రాజగోపాల్,పట్టణ అధ్యక్షులు ఎర్ర యాదగిరి, అలీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్ఎస్ 25వ వసం తాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండా ఆవిష్కరణ జరిపినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కేసీఆర్ నాయకత్వం కీలకమైందని, ఆయన నేతృత్వంలో పనిచేయడం గర్వకారణమని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రం ఏర్పడిందని, భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీదేనన్నారు. అనంతరం చలో వరంగల్ కార్యక్రమం లో భాగంగా మండలాలకు చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణరెడ్డి నేతృత్వంలో ఆదివారం ఉదయం మండలం ఉన్న చందా యిపెట్, మక్కరాజ్ పెట్, కర్నాల పల్లి, పెద్దశివనూర్, వడియారం,ఇబ్రహీంపూర్,గ్రామాలకి చెందిన అధ్యక్షులు ఆధ్వర్యంలో వరంగల్ సభకు తరలి వెళ్లారు. మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.బీఆర్ఎస్ పార్టీ సభకు ఉత్సవంగా పార్టీ శ్రేణులు, ఆనంద్, శ్రీనివాస్, అభిమానులు పెద్ద సంఖ్యలో వెళ్లినట్లు ఎర్ర యాదగిరి పేర్కొన్నారు,

# ఘనంగా దివంగత వైఎస్ అభిషేక్ రెడ్డి జన్మదినోత్సవం

**-తొండూరులో ఘనంగా దివంగత వైఎస్ అభిషేక్ రెడ్డి జన్మదినోత్సవం**
**-తొండూరు మండలంలోని దివ్యాంగులకు శశికాంత్ రెడ్డి నిత్యావసర సరుకుల వితరణ**



**పులివెందుల** :దివంగత డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి పులివెందుల నియోజకవర్గంలో అత్యధిక ప్రజాదరణగలనేతగా ఉన్నత స్థాయికి చేరుకుంటున్న తరుణంలో, దురదృష్టవశాత్తు ఆయనను కోల్పోవడం తొండూరు మండల వాసులకు తీరనిలోటని, అభిషేక్, వారి తండ్రి వైయస్ మదన్ మోహన్ రెడ్డి తదితరులు తొండూరు మండలప్రగతికి అహర్నిశ లు శ్రమించారని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ, ఆయన ఆశయాలను నెరవేర్చడమే మనముందున్న తక్షణ కర్తవ్యమని, అదే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని, ప్రముఖ వైఎస్ఆర్సిపి నాయకులు శశికాంత్ రెడ్డి పేర్కొన్నారుస్వర్గీయ డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి 37వ జన్మదినోత్సవ సందర్భంగా, తొండూరు మండల కేంద్రంలోని గంగాదేవిపల్లె క్రాస్ రోడ్డులో లో శశికాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జయంత్యోత్సవ సభలో దివంగత అభిషేక్ సతీమణి డాక్టర్ సౌఖ్యరెడ్డి, వైయస్ అభినవ్ రెడ్డి తదితరులు ఆయన జన్మదినోత్సవ కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అభిషేక్ చిత్రపటానికి పుష్పస మర్పణ చేసి ఘననివాళి అర్పించారు. ఈసందర్భంగా డాక్టర్ సౌఖ్య రెడ్డి మాట్లాడుతూ, అనారోగ్యంతో తన భర్త మరణించిన కష్టకాలంలో పులివెందుల నియోజకవర్గ ప్రజల ఆదరాభి . మానాలు, అండదండలు, వారు ఇచ్చిన మనోస్థైర్యం, వైయస్ కుటుంబంపట్ల వారికి ఉన్న ఆప్యాయతానురాగాలు తమజీవితంలో మర్చిపోలేమని, ఆయన చూపిన బాటలో పయనిస్తూ, ప్రజాసేవకు పునరంకితమ వుతామని పేర్కొన్నారు. అనంతరం అభిషేక్ ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ రెండు నిమిషాలపాటు మౌనంపాటిం చారు.తదనంతరం శశికాంత్ రెడ్డి సమకూర్చిన నిత్యవసర సరుకులను తొండూరు మండలంలోని 80 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు ఈకార్యక్రమంలో మాజీమార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి, మండల వైఎస్ఆర్సిపి నాయకులు మల్లేల రవి, సంతకోవూరు రామమునిరెడ్డి, సైదాపురం సురేష్ రెడ్డి, చెర్లోపల్లి శ్రీనివాసులు రెడ్డి, ఇతరనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో జగమంత అవినీతి, నిగ్గు తేల్చాల్సిన అధికారులు నిద్రపోతున్నారు

**తిరుపతి జిల్లా:**చంద్రగిరి జగనన్న కాలనీలో జగమంత అవినీతి జరిగినా నిగ్గు తేల్చాల్సిన అధికారులు నిద్రపోతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చంద్రగిరి మండలంలోని శానంబట్ల, తొండవాడ పంచాయతీలలో అప్పటి వైయస్సార్ ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు జగనన్న కాలనీ పేరుతో రైతులు నుండి భూములు కొనుగోలు చేసి కాలనీ ఏర్పాటు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా ఈ కాలనీ ఏర్పాటుతో వైయస్సార్ నాయకులు, అప్పటి రెవిన్యూ అధికారులు కు ఈ కాలనీ ఏర్పాటు ఓ వరంలా తయారై చారిత్రాత్మక చంద్రగిరిలో భారీ స్థాయిలో అవినీతికి పాల్పడి కోట్లకు కోట్లు వెనకేసుకొన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏ క్యాటగిరి భూమినైనా ప్రభుత్వ ఖజానాకు గండికొడుతూ ఎక్కువ నగదు వచ్చే క్యాటగిరీలో చేర్చి సంబంధిత రైతును బెదిరించి తన వాటా లాక్కొన్నట్లు సమాచారం. ఇందులో ప్రధాన పాత్ర పోషించిన సదరు కాలనీకి చెందిన ఓ పంచాయతీ నాయకుడైతే అవినీతి సొమ్ము స్థానికంగా పెట్టుబడి పెడితే పట్టుబడతామని తమిళనాడులో తన, బినామీల పేర్లతో భూములు, అపార్ట్మెంట్ లు కొనుగోలు చేసి జల్సాలు చేస్తున్నట్లు బాహాటంగానే వినిపిస్తున్నా సదరు నాయకుడి నోటికి భయపడి నోరు మెదపలేని పరిస్థితిలో ఉంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. వైయస్సార్ ప్రభుత్వం ఓటమి పాలై టిడిపి ప్రభుత్వం అధికారంలో ఈ అవినీతి బాగోతంపై కమిటీ వేసి చర్యలు తీసుకొంటుందిలే అని భావించిన సమాజ హితుల ఆలోచన అటకెక్కింది. దీంతో సదరు నాయకుడు ఎదురేది నాకు అన్న చందంగా టిడిపి ప్రభుత్వంలో సైతం కనిపించిన పక్కమండలానికి చెందిన ప్రభుత్వ భూమిని కూడా కబ్జా చేస్తూ తాను వేస్తున్న వెంచర్లు కు దారి గా ఏర్పాటు చేసుకుని కోట్లు గడిస్తున్నా సంబంధిత రెవిన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వైయస్సార్ సిపి నాయకుడుకి మండలంలో ప్రభుత్వ భూమంతా తనదే అన్ని చందంగా ఇతరులు చూపు దానిపై పడితే పూనకంతో ప్రభుత్వ భూమిని కాపాడలేరా అంటూ రెవిన్యూ అధికారులు పై ఊగిపోతూ వారిని బెదిరిస్తూ తాను సొంతం చేసుకుంటున్నట్లు సమాచారం.ధైర్యం చేసి ఆ నాయకుడి స్వగ్రామానికే చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు జగనన్న కాలనీ లో జరిగిన అవినీతి ని వెలుగులోకి తేవడానికి ఆర్టిఐ యాక్ట్ ప్రకారం వివరాలు సేకరించే పనిలో ఉన్నట్లు సమాచారం. ఆయన సేకరించిన సమాచారం తర్వాత అయినా ప్రభుత్వం ఓ కమిటీ ద్వారా అవినీతి సొమ్ము కక్కిస్తారనే ఆశతో మండల ప్రజలు ఎదురు చూస్తున్నట్లు తెలిసింది.

# కెసిఆర్ నాయకత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు



**రాష్ట్రంలో మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే**
**సిద్దిపేట అంటేనే కాంగ్రెస్ ప్రభుత్వం చిన్న చూపు చూస్తుంది**
**రాష్ట్రంలో అభివృద్ధి కుంటూ పడింది**
**మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**
**రజతోత్సవ సభకు తరలిన గులాబీ సైన్యం**





**సిద్దిపేటజిల్లా:**తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోసం ఎదురుచూస్తున్నారని, మళ్లీ తెలంగాణలో కచ్చితంగా బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఇరవై ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక హౌసింగ్ బోర్డ్ కమాన్ వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ హృదయ పూర్వక బీఆర్ఎస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అని, బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిం దని, ఆదాయం మందగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందని, సిద్దిపేట అంటేనే ప్రభుత్వము ఓర్వలేని పరిస్థితి ఉందని ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది ముమ్మాటికి బీఆర్ఎస్ పార్టీనే అన్నారు. చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు.. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను సంరక్షించింది మన పార్టీయేనన్నారు. పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేమన్నారు.రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ హృదయపూర్వక బీఆర్ఎస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బి ఆర్ ఎస్ పార్టీ రజితోత్సవ సభకు బయలుదేరిన సోషల్ మీడియా వారియర్స్



**( సూర్యాపేట జిల్లా) హుజూర్నగర్::** వరంగల్లు జిల్లా కేంద్రంలోని ఎల్కతుర్తి లో జరుగు తున్న బిఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు బయలుదేరిన వివిధ నియోజకవర్గాలబి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా సభ్యులు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్చార్జి నాగార్జున,బి ఆర్ ఎస్ పార్టీ నియో జకవర్గ అధికార ప్రతినిధి పసుపు లేటి నరసింహారావు, ఉమ్మడి నల్గొండ జిల్లా సోషల్ మీడియా సభ్యులు బచ్చలకూరి నాగ శేఖర్, హుజూర్నగర్ పట్టణ సోషల్ మీడియా సభ్యులు తోట బిక్షం, అభి మల్లనాగరాజు, నేరేడుచర్ల పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ ఇంజమూరి రాజేష్, సభ్యులు మాతంగి శీను, మఠంపల్లి సోషల్ మీడియా సభ్యులు నందిపాటిసోమయ్య, గరిడేపల్లి మండల సభ్యులు కడారి రవికుమార్,

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా దొడ్డ వెంకటయ్య

**రాష్ట్రవ్యాప్తంగా 13 మంది నియామకం**



**హుజూర్నగర్ నియోజకవర్గం**
అఖిల భారత రైతు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యులుగా చిలుకూరు గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు దొడ్డ వెంకటయ్య నియామకం అయ్యారు. ఈ మేరకు ఆయన ఆదివారం చిలుకూరు విలేకరులకు తెలిపారు. ఈనెల 15.16.17. వ తేదీలతో తమిళనాడు రాష్ట్రం నాగపట్టణంలో జరిగిన అఖిలభారత రైతు సంఘం 30వ జాతీయ మహాసభలో తనను నియమకం చేసినట్లుగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 13 మందిని జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఎంపిక చేయగా అందులో తాను ఉన్నట్లుగా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులకు రెండు లక్షల రూపాయల రుణమాఫీని అందరికీ చేయాలని డిమాండ్ చేశారు. పంటల భీమా పథకమును అమలు చేయాలని అన్నారు. రైతాంగం సమస్యలపై ఉద్యమాలు చేయనున్న ట్లుగా తెలిపారు. తన నియామకం కు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దేశ ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోం

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు**
**పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**



**హుజూర్నగర్ నియోజకవర్గం** దేశ ప్రయోజనాలకు ఎవరు విఘాతం కలిగించిన సిపిఐ చూస్తూ ఊరుకోదని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లవుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కాశ్మీర్ లోని పహల్ గామ్ లో ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారికి కొవ్వొత్తుల వెలుగులతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉగ్రవాదులు చేసిన దాడి యావత్ దేశంపై చేసిన దాడిగా భావిస్తున్నామన్నారు. ఉగ్ర దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఇటువంటి చర్యల కు పాల్పడిన వారిని కేంద్ర ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని కోరారు. ఉగ్రదాడిలో మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తగిన న్యాయం చేయాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి దాడులు జరగకుండా కట్టుదిట్టమైన ఇంటిలిజెన్సీ, భద్రతా ఏర్పాట్లను చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు జక్కుల రమేష్, మామిడి వెంకయ్య, యల్లావుల రమేష్, జడ వెంకన్న, మీసాల గాంధీ, జక్కుల రమణ, బండారు మహేష్, జక్కుల అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం సాంస్కృతిక కార్యక్రమాలు






**హుజూర్నగర్ 27** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) (27.04.2025) శ్రీ సౌఖ్య నృత్యకళా నికేతన్, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, శివతాండవం, భో... శంభో, శివ శివ శంకరా, నమ:శివాయతే, కాలభైరవాష్టకం, తదితర గీతాలకు, అష్టకాలకు వర్షిణి, తేజు, ప్రియ, శోభారాణి, పౌర్ణమి, గౌరి, మౌనిక, కీర్తి, ఇందిర, సుధారాణి, అద్వైత, చక్రిక, మన్విత తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలుద

## సుష్మా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ




**మానకొండూర్ తేదీ 27 ఏప్రిల్:** కరీంనగర్ పట్టణంలోని హోటల్ వి పార్క్ లో శాతవాహన యూనివర్సిటీ పరిధిలో ఉన్న ప్రైవేట్ డిగ్రీ మేనేజ్మెంట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్య క్రమానికి మానకొండూర్ నియోజ కవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ,ఏఐసీసీ సెక్రటరీ విశ్వనాథన్ పెరుమాళ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం హాజరైనారు. కళాశాల యజమాన్యాలు ఫీజు రీయింబర్స్మెంట్ కోసం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో రామకృష్ణ, శ్రీపాద నరేష్, సతీష్, నవీన్, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్

**/సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని వారి విగ్రహానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ఔట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా ఔట్సోర్సింగ్ జేఏసీ ప్రెసిడెంట్ పోనమల్ల యాదగిరి, పోతుల రాజమల్లు సంతోష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణ సంఘ మహిళలు రాజకీయంగా ఎదగాలి

**హుజూర్నగర్ నియోజకవర్గం**
బ్రాహ్మణ సంఘం లోని మహిళలు రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి చెందాలని బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు డాక్టర్ నారపరాజు వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక కనకదుర్గ దేవాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఇటీవల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన రాధికా దేశ్ ముఖ్ మరియు జిల్లా ఏ.జీ.పీ గా ఎన్నికైన శ్రీనివాసుల రేణుక కు బ్రాహ్మణ సంఘం తరపున ఘనంగా సన్మానం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బ్రాహ్మణులకు సముచిత స్థానాలను కేటాయించి గౌరవించాలని ఆయన కోరారు. సహకరించిన మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్



రెడ్డి గారికి సంఘం తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. మొదట దేవాలయంలో సభ్యులచే పూజా కార్యక్రమం చేసి తదనంతరం వేదిక మీదికి ఉపాధ్యక్షులు దామోదరా చార్యులు ఆహ్వానించారు. సంఘ సభ్యులను పూల మాలలతో, పట్టు శాలువలతో సన్మానించారు. మహిళలు, బ్రాహ్మణ బంధువులు విశేషంగా పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ధూళిపాళ రామకృష్ణ ప్రసాద్, సహాయ కార్యదర్శి రమణారావు, శేషగిరి రావు, కోశాధికారి శ్యాంసుందర్, మహిళలు ఉమా, దీప, అంజని, పెద్దలూ కల్వకొలను ప్రసాద్, అరుణ్ కుమార్ దేశ్ముఖ్, శ్రీనివాసుల రవికుమార్,మురళీధర్ రావు, బాచి మంచి చంద్రం, కొండయ్య, సింగ మోహన్, సూర్యాపేట నుంచి విచ్చేసిన అడ్వకేట్ శ్రీనివాసరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల సొమ్మును స్వాహా చేస్తున్న కేసీఆర్.....

**రజోత్సవ వేడుకల్లో ప్రజలకు సమాధానం చెప్పాలి**
**సిపిఐ నేత ధనుంజయ నాయుడు డిమాండ్**

**నేరేడుచర్ల :** గత 16 నెలలుగా కేవలం రెండు రోజులు మాత్రమే అసెంబ్లీకి హాజరై 16 నెలల జీతభత్యాలు...ప్రభుత్వ పరంగా అన్ని రకాల అల వెన్స్ లుఅందుకుంటున్న కెసిఆర్ కు ఆ అర్హత ఉందా అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడుసుటిగా ప్రశ్నించారు ఆదివారం నాడు ఆయన నేరేడుచర్లలోని సిపిఐ కార్యాలయం ప్రజా భవన్ నుంచి విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రజా సమస్యల పట్ల ప్రశ్నించాల్సిన అసెంబ్లీ సమావేశాలకు డుమ్మా కొడుతూ, ప్రతి నెల ఎలా జీతం అందుకుంటున్నాడని సుమారు 9 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తికి ఈ విషయం తెలియదా అని, కనీసం వాళ్ళ పార్టీ రాష్ట్ర సమావేశంలో చర్చించరా ఆయన ప్రశ్నించారు చైతన్యవంతమైన గజ్వేల్ ప్రజలు ఆయనను ప్రశ్నించాల్సిన అవసరంఉన్నదని, కాలేశ్వరం ప్రాజెక్టుతో సహా సీతారామ ప్రాజెక్టు లాంటి వ్యవహారాల్లో వెల్లువెత్తుతున్న అవినీతి



ఆరోపణలకు ఏమి సమాధానం చెబుతారని, ఇటీవల కేటీఆర్ పత్రికలతో చిట్ చాట్ నిర్వహిస్తూ కేసిర్ అసెంబ్లీకి వస్తే ముఖ్యమంత్రి పారిపోతాడని వ్యాఖ్యారించారని... నిజానికి ఎవరుపారిపోయి ఫామ్ హౌస్ లో దాక్కున్నాడో ప్రజలకు వివరించాలని, కేవలం ట్విట్టర్లలో ఎక్స్ వేదికగా మాత్రమే స్పందిస్తూ ప్రజలకు దూరంగా ఎవరు వ్యవహరిస్తున్నారో తెలంగాణ ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. ఒకపక్క దేశంలో ఉగ్రవాదం వెర్రి తలలు వేస్తూ అమాయక ప్రజలను బలి తీసుకుంటుంటే మరోపక్క ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతుంటే వాటి పట్ల స్పందనలేని వారికి ప్రజలు తగు గుణపాఠం నేర్పాలని, ప్రజలకు మాయమాటలు చెప్పి తెలంగాణ యాసలో గారడీ మాటలు చెబితే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని, ప్రజలు చాలా విజ్ఞులని తమ సమస్యలపైగా ఎవరు గొంతు ఎత్తి ప్రశ్నిస్తారో వారికే అండగా ఉంటారనే విషయాన్ని గమనించాలని ఆయన హితవు పలికారు ప్రజాస్వామ్య దేశంలో ప్రజల కొరకు ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రజా ప్రతినిధులు బాధ్యత మరచి ప్రవర్తిస్తుంటే ప్రజలు మౌనంగా ఉండబోరని తగు సమయంలో తగు రీతిలో గుణపాఠం చెబుతారనేది చరిత్ర చెబుతున్న నిజమని ఎవరూ మానవాతీతులు కారని ప్రజలు ఎన్నుకున్న ప్రతి ప్రజా ప్రతినిధి 5 సంవత్సరాలపాటు ప్రజలకు పెద్ద గుమాస్తాలాగా పనిచేయాలని...లేకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు

# వైయస్ అభిషేక్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా

**-వైఎస్ఆర్ సీపీ నాయకులు**

**లింగాల :** వైఎస్సార్సీపీ యువ నాయకులు డా. వైఎస్ అభిషేక్ రెడ్డి గారి జయంతి సందర్భంగా ఇప్పట్ల దగ్గర ఉన్న లీలావతి వృద్ధాశ్రమం లో వైఎస్ఆర్సీపీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఇరిగిరెడ్డి వీరా రెడ్డి , వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యూత్ ప్రెసిడెంట్ రామ్ లక్ష్మణ్ రెడ్డి ల ఆధ్వర్యంలో కేక్ కటింగ్ ,అన్నదాన కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్ ఆర్సిపి యువ నాయకులు వైయస్ అభినవ్ రెడ్డి గారు ,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరూ చిన్నప్ప గారు పాల్గొనడం జరిగింది వారు మాట్లాడుతూ ఆయన మన మధ్య లేకున్నా ఎంతో మందికి ఆయన వైద్య సేవలు అందించి రాజకీయంగా వైఎస్ఆర్సిపిలో కీలక నాయకుడిగా వ్యవహరించారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారు మనందరి మదిలో స్థిరస్థాయిగా నిలిచిపోయారన్నారు ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నూర్ భాష సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రసూల్,మాజీ కౌన్సిలర్ నూరుల్లా, రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు, కో ఆప్షన్ మెంబర్ షమీముల్లా,వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు కార్తీక్,వైసీపీ నాయకులు ఈశ్వరయ్య,చలపతి, రఫీ,హర్షద్, చంద్ర,భాష,పక్రుదిన్ వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# పూర్ణచందర్ ఆధ్వర్యంలో చలో వరంగల్

**బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ వేడుక కు పూర్ణచందర్ ఆధ్వర్యంలో సిరిసిల్ల లేబర్ అడ్డ నుండి కదం తొక్కిన టిఆర్ఎస్ నాయకులు**
**గుండ్లపెల్లి పూర్ణచందర్ పార్టీ పతాక ఆవిష్కరణ**
**తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27 న టీ.ఆర్.ఎస్. పార్టీ ని స్థాపించి 14 యేళ్లు సుధీర్ఘ పోరాటం**
**తెలంగాణ ను అన్ని రంగాలలో అభివృద్ధి వైపు మళ్లీ సీఎం కేసీఆర్ కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు**


**సిరిసిల్ల:** బి.ఆర్.ఎస్. పార్టీ రజతోత్సవ వేడుక సందర్భంగా 17 వ వార్డు లో లేబర్ అడ్డా వద్ద స్థానిక వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్ పార్టీ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పూర్ణచందర్ గారు మాట్లాడుతూ తెలంగాణ సాధకుడు, అపర భగీరథుడు, రైతు భాందవుడు అయిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా 2001 సంవత్సరంలో ఏప్రిల్ 27 న టీ.ఆర్.ఎస్. పార్టీ ని స్థాపించి 14 యేళ్లు సుధీర్ఘ పోరాటం చేసి, తెలంగాణ ప్రజల సహకారంతో డిల్లీ మెడలు వంచి తెలంగాణ రాష్ట్రం సాధించారు. సాధించిన రాష్ట్రాన్ని 2014 నుండి 2024 వరకు 10 సం.లలో సుపరిపాలన అందించి మన తెలంగాణ ను



అన్ని రంగాలలో అభివృద్ధి వైపు తీసుకువెళ్ళి దేశంలోనే ప్రథమ స్థానంలో నిలుపడం జరిగింది. అలవికాని 420 హామీలు ఇచ్చి, గ్యారంటీల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఓట్లు దండుకుని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, అధికారం వచ్చాక వారు ఇచ్చిన హామీలను అటకెక్కించడం జరిగింది. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ కి ప్రజలు సరైన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, అలాగే రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక వచ్చినా బి.ఆర్.ఎస్. పార్టీ కి అండగా నిలిచి కేసీఆర్ గారి నాయకత్వాన్ని బలపరచాలని, కేసిఆర్ గారిని మరలా ముఖ్యమంత్రి గా చేసుకునే విధంగా కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వార్డు మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్ గారు, వార్డు బి.ఆర్.ఎస్. నాయకులు కోమాకుల ఆంజనేయులు , గాజుల రవి గారు, గజ్జెల్లి సత్యనారాయణ గారు, పంతం రవి గారు, వంగరి గోపి గారు, గుర్రాల నర్సింలు గారు, బూర శ్రీనివాస్ గారు, శ్రీపతి సురేష్ గారు, సింగం శరత్ గారు, గడ్డం రఘు గారు, ఎనగందుల వినయ్ గారు,

# భారత్ సమ్మిట్ ప్యానెల్ డిస్కషన్

**మానకొండూర్ తేదీ 27 :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గాడిపల్లి రఘు వర్ధిన్‌రెడ్డి మాట్లా డుతు ప్రపంచం వేగంగా మారుతోంది. సమాచారం సులభంగా అందుబాటులోకి వస్తోంది. టెక్నాలజీతో మన మధ్య సంబంధాలు పెరిగినా, మన మధ్య విభేదాలు అదే స్థాయిలో పెరిగిపోతున్నాయి. ఒకరిపై ఒకరికి నమ్మకం తగ్గిపోతున్నది, అవగాహన రాహిత్యంతో సమాజం గ్రూపులుగా విడిపోతున్నది. భిన్నమైన అభిప్రాయాలను, వైవిద్యాలను పరస్పరం గౌరవిం చుకుంటేనే ఈ అంతరాలను తగ్గించుకోగలం. గౌరవించు కోవడమంటే అవతలి వ్యక్తి అభిప్రాయంతో ఏకీభవించాల్సిన అవసరం లేదు. కానీ, వారి అభిప్రాయాలను చెప్పుకునే స్వేచ్ఛను ఇవ్వాలి. మరియు వినాలి. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకున్న సమాజమే అభివృద్ధిలో ముందు భాగాన ఉంటుంది భిన్న సంస్కృతులు, భాషలు, మతాలు ఉన్నట్టే, మన ఆలోచన ల్లోనూ భిన్నత్వం ఉంటుంది. ఒకే విషయాన్ని ఒక్కో వ్యక్తి, ఒక్కో సమాజం ఒక్కో రకంగా అర్థం చేసుకుంటుంది. వేర్వేరు అభిప్రాయాలను ఏర్పర్చుకుంటుంది. అంతమాత్రాన ఒకరిపై ఒకరు కోపం పెంచుకోవాల్సిన అవసరం లేదు. భిన్నమైన ఆలోచనలే ఆవిష్కరణలకు, అభివృద్ధికి నాంది. పరస్పర గౌరవంతోనే ప్రపంచశాంతి వర్ధిల్లుతుంది. రాహుల్ గాంధీ మల్లికార్జున్‌జి ఖర్గజి ప్రసిడెంట్ తెలంగాణా కాంగ్రెస్



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శ్రీ చక్ర సహిత బాలత్రిపుర సుందరి అమ్మవారికి అమావాస్య సందర్భంగా అభిషేకం,హోమం,కుంకుమార్చన....



**భీమవరం:**మెంటేవారి తోటలో వేంచేసి యున్న విజయకనకదుర్గ శ్రీ చక్ర సహిత బాలత్రిపుర సుం దరి అమ్మవారి ఆలయంలో 27 వ తేదీ ఆదివారం రాత్రి గల అమావాస్య సందర్భంగా అమ్మ వారికి అభిషేకం,హోమం,కుం కుమార్చ న,పూజలో కూర్చునే దాతలు మద్దాల వెంకటసతీష్ ఉమా మహేశ్వరి దంపతులు,ఉభయ దంపతులు నార్ని శ్రీని వాస్ శిరీష దంపతులు అమ్మ వారికి వెండిపూలు దాతలు పట్నాల బ్రహ్మాజీ,గంగా భవాని దంపతులు ప్రతినెల ప్రసాదం దాతలు కవురు సత్య నారా యణ,లీలా వెంకట సత్య రమ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు కొమ్ము లీలా వెంకట సత్యరమ దంపతులు ఆలయ ప్రధాన అర్చకులు కొమ్ము శ్రీని వాస్ తదితరులు పాల్గొన్నారు

# వడదెబ్బకు శ్రామికుడు మృతి



**కొయ్యూరు:**అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయతీలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన సుర్ల బెన్నస్వామి అనే ఉపాధిహామీ శ్రామికుడు శనివారం (ఏప్రిల్ 26, 2025) వడదెబ్బకు గురై మృతి చెందాడు. బెన్నస్వామి ఆ రోజు ఉపాధిహామీ పథకం కింద పని చేయడానికి వెళ్లాడు.పని చేస్తున్న సమయం లో అతను అకస్మాత్తుగా స్పృహ తప్పి కుప్పకూలాడు.సహ శ్రామికులు మరియు స్థానికులు వెంటనే అతన్ని ఇంటికి తీసుకొచ్చి సపర్యలు చేసినప్పటికీ, అతని పరిస్థితి మెరుగు పడలేదు.చివరకు అతను మృతి చెందాడు.ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. వడదెబ్బ (హీట్ స్ట్రోక్) వంటి పరిస్థితులు, ముఖ్యంగా వేసవి కాలంలో బహిరంగ పనులు చేసే శ్రామికులకు ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ సంఘటన ఉపాధిహామీ పనుల సమయంలో శ్రామికుల భద్రత మరియు ఆరోగ్య సంరక్షణపై మరింత శ్రద్ధ అవసరమని సూచిస్తుంది. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో, తగిన విశ్రాంతి సమయం, నీటి సరఫరా అందుబాటులో ఉండటం చాలా అవసరం అని ఈ సంఘటన తెలియజేస్తుంది.

# అమ్మవారి ఆలయం నిర్మాణానికి రామానాయుడు లక్ష విరాళం



**పెందుర్తి::** పెందుర్తి గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ మరిడిమాంబ అమ్మవారి ఆలయ నిర్మాణానికి పెందుర్తి నియోజకవర్గం బిజేపి కన్వీనర్ గొర్లె రామానాయుడు తన తండ్రి కీ.శే గొర్రె చిన అప్పల నాయుడు దంపతుల జ్ఞాపకార్థం లక్షరూపాయలు విరాళంగా అందజేశారు,ఈ విరాళం ఆదివారం జరిగిన అమ్మవారి పండుగ మహోత్సవం సందర్భంగా నియోజకవర్గం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, అనకాపల్లి మాజీ శాసనసభ్యుడు,ఎపి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ,పీలా శ్రీనివాసరావు సమక్షంలో అందజేశారు, కార్యక్రమంలో వేగి పరమేశ్వరరావు,వేగి దివాకర్, సేనాపతి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎం. డీప్యూటీ సి.ఎం చిత్రపటాలకు మత్స్యకారుల పాలాభిషేకం



**విశాఖ బ్యూరో::** రాష్ట్ర మత్స్యకార కులాల సంక్షేమానికి కృషి చేస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతగా, మత్స్య కార నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు,శనివారం సాయంత్రం విశాఖపట్నం పౌరగ్రంథాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమం మత్స్యకార నేతలలొ ఉత్సాహం నింపింది,జి.ఓ. నెం.217 రద్దు, జీవన భృతి రూ.20,000 పెంపు, ఆయిల్ సబ్సిడీ, వేట పరికరాల పంపిణీ వంటి పథకాల అమలుకు కృతజ్ఞతలు తెలుపుతూ మత్స్యకారులు కూటమి ప్రభుత్వానికి క్రృతజ్ఞతలు తెలిపారు, రాబోయే రోజుల్లో మత్స్యకార కులాల అభివృద్ధికి ప్రభుత్వం క్రృషి చేయాలని మత్స్యకార నేతలు కోరారు,ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నడకుదిటి అర్జున్,ప్రధాన కార్యదర్శి చింతకాయల ముత్యాలు, చైర్మన్ చిలకలపూడి పాపారావు, పీజీ అప్పా రావు, తెప్పల శాంతారామ్, కాటా గోపి, తుమ్మల రమేష్, మాతా గురునాథరావు, పుట్టా శివ, సాయి బలరాం,జీవి రమణారావు, అంగ కృష్ణ, పలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనం.. పీవీ వనం

వేదకాలం నుంచి మామిడి పండ్లు ఉన్నట్లు వర్ణనలున్నాయి.మామిడికాయ ఆకారం కళాకారుల కు ఎంతో ఇష్టం! దుస్తుల మీద,నగలలో,తివాచీలపై, దుప్పట్ల మీద మామిడి పిందె డిజైన్లు తీర్చిదిద్దుతున్నారు.బంగినపల్లి, నీలం,మల్గోవ, కౌసర్, రసాలు, అల్ఫాన్సో, సువర్ణ రేఖ మొదలైన మామిడి రకాలు మనదగ్గర విరివిగా పండుతున్నాయి.పుల్లని కాయలతో పచ్చళ్లు,ఆవకాయలు, వరుగులు,పులిహోర, సలాడ్ తయారు చేసుకోవచ్చు.వేసవిలో విరివిగా పండే మామిడి ఫలాల నుంచి వాణిజ్య సంస్థలు రసాలు తీసి,నిల్వ చేస్తున్నాయి.వీటిని వివిధ పేర్లతో ఏడాది పొడవునా అమ్ముతున్నాయి.మామిడి పండులోవిటమిన్ ఎ,విటమిన్–బి,విటమిన్–సి,చక్కెర,పీచు పదార్థాలు బాగా ఉంటాయి.పచ్చి కాయలను సైతం ముక్కలు కోసి ఉప్పు,కారం అద్దుకొని తినొచ్చు. వేసవి లో తాజా మామిడి పండుని పెరుగన్నంలో కలుపుకొని తింటే ఆ రుచే వేరు!మామిడి పండే కాదు,ఆకులు కూడా ఆరోగ్యాన్ని ప్రసాదించే ఔషధంగా పని చేస్తాయి.లేత ఆకులను నూరి పెరుగుతో తింటే అతిసారం తగ్గుతుంది.నిద్రలేమి గలవాళ్లురాత్రి తియ్యని మామిడి పండు తింటే హాయిగా నిద్రపడుతుంది.కాల్చిన మామిడాకుల బూడిదకు కాలిన గా యాలను మాన్పే గుణముంది.మామిడి పండులోని టెంకను విత్తనంగా నాటి గానీ,ఆరోగ్యవంతమైన చెట్టు కొమ్మ అంటుతో గాని కొత్త మొక్కను సిద్ధం చేసుకోవచ్చు.జూన్ నుంచి డిసెంబరు నెలల్లో ఈ మొక్కల ను నాటుకోవచ్చు. 'ట్రీ టాపింగ్ గ్రాఫ్టింగ్' ద్వారా ఒకే మామిడి చెట్టుకు అనేక రకాల మామిడి పండ్లను కాయించవచ్చు.3,4 నెలలకు ఓసారి ఎండిన కొమ్మలను కొట్టివేసి కొంచెం కత్తిరింపులు చేస్తే కొత్త చిగుళ్లతో చెట్టు కళకళలాడుతుంది.

# ఎంత సంపద వున్నా ఆరోగ్యమే మిన్న

## ఇబ్రహీంపట్నంలో మెగా ఉచిత వైద్య శిబిరం



**మైలవరం :**ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నెట్టెం రఘురాం , మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు, తదితరులు.ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం,ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఏర్పాటు చేస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నెట్టెం రఘురాం ,మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు,పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నంలోని ముత్తువరపు కల్యాణ మండపంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ గరిమెళ్ళ వెంకట శ్రీతేజ (ఎండి) వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు.ఈ వైద్య ఆరోగ్య శిబిరాన్ని నెట్టెం రఘురాం , వసంత నాగేశ్వరరావు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్పర్సన్ ఉండవల్లి శ్రీదేవి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య, ఆదివారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన వారితో మాట్లాడి, వారి బాగోగులు తెలుసుకున్నారు. విజయ వాడకు చెందిన భవాని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, భవానీ పురం, ట్రస్ట్ హాస్పిటల్ – ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేసమెంట్ సెంటర్, విజయవాడ, కానూరు ఈ.ఎన్.టి హాస్పిటల్, కానూరు, యలమంచి డయాబెటీస్ – ఒరిజిన్ ఎండోక్రినాలజీ హాస్పిటల్, విజయవాడ, హెచ్.సీ.జీ క్యాన్సర్ సెంటర్, విజయవాడ, మాక్సివిజన్ కంటి హాస్పిటల్, విజయవాడ, గౌతమ్ న్యూరాలజీ హాస్పిటల్, భవానీపురం, గుత్తా శివాజీ స్కిన్ కేర్, విజయవాడ, అను సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ, అంకుర ఉమెన్ మరియు చైల్డ్ హాస్పిటల్ వారు ఈ వైద్య శిబిరంలో పాల్గొన్నారు.ఆయా ఆస్పత్రుల ప్రముఖ వైద్యులు రోగులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అన్ని విభాగాల సీనియర్ వైద్యులచే రక్తపరీక్షలు, హిమోగ్లోబిన్, స్కానింగ్, ఈసీజి, టు డి ఎకో, క్యాన్సర్ స్క్రీనింగ్, కంటి పరీక్షలు, ఇతరత్రా వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి వైద్య పరీక్షలు చేసి వారికి తగు సలహాలు సూచనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వాసు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి గూడపాటి పద్మశేఖర్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కెవివి సత్యనారాయణ (విజయబాబు), టీడీపీ సీనియర్ చెన్నుబోయిన చిట్టిబాబు, టీడీపీ మండల శాఖ అధ్యక్షులు రామినేని రాజశేఖర్ (రాజా), కొండపల్లి మున్సిపాలిటీ టీడీపీ అధ్యక్షులు చుట్టుకుదురు శ్రీనివాసరావు, చనమోలు నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# సమాజహితం కోసం జర్నలిస్టుల కృషి అభినందనీయం : మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు

**ఏపీయూడబ్ల్యూజే అనుబంధప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు లస్సీ, మజ్జిగ పంపిణీ రానున్న రోజుల్లో సేవా కార్యక్రమాలు విస్తృతం చేస్తామన్న జర్నలిస్టు సంఘ నాయకులు**

**చిలకలూరిపేట:**పేద ప్రజలకు సేవలు చేయడంలోనే నిజమైన సంతృప్తి ఉంటుందని, వృత్తిపరంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబు చెప్పారు. ఏపీయూడబ్ల్యూజే అనుబంధ ప్రెస్‌క్లబ్ చిలకలూరిపేట ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులకు మజ్జిగ, లస్సీ ని ఒకటో డివిజన్‌లో కమిషనర్ చేతుల అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కమిషనర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యల్ని వెలికి తీసే బాధ్యత నిర్వహించడమే కాకుండా, సమాజ సంక్షేమం కోసం కూడా ముందడుగు వేస్తుండటం అభినందనీయ మన్నారు.పారిశుధ్య కార్మికులు పట్టణాన్ని పరిశు భ్రంగా ఉంచడంలో ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని, వేసవిలో వారి సేవలు గుర్తించి జర్నలిస్టు సంఘం స్పందించి దని వెల్లడించారు. భవిష్యత్తులోనూ జర్నలిస్టులు సేవా కార్య క్రమాల్లో ముందంజలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అడపా అశోక్,కార్యదర్శి షేక్ దరియా వలి మాట్లాడుతూ ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవీ సుబ్బా రావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర అధ్యక్షుడు యేచూరి శివ ఇచ్చి న పిలుపు మేరకు వేసవిలో లస్సీ, మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని తెలిపారు.గతంలోనూ ఇదే తరహా కార్యక్ర మాలను నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు.సమాజానికి మంచి జరగాలనే ఉద్దేశంతోనే జర్నలిస్టులు ఎల్లప్పుడు పని చేస్తుంటారని,ఇందులో భాగంగానే తాము ఇటు వంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తమతో కలిసి నడు స్తున్న క్లబ్ సభ్యులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో తమ సేవా కార్యక్రమాలను విస్తృతం చేయను న్నట్లు ప్రకటించారు.కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షు డు కొచ్చర్ల చందు, జాయింట్ సెక్రెటరీ సుందర్ బాబు,తోట మల్లి కార్జునరావు ,కొండెపాటి రమేష్,పెనుమల మనోహర్, కొనికి సాంబశివరావు,అమ్మనబ్రోలు శివనారాయణ,రావిపాటి రాజా, శానిటరీ ఇనస్పెక్టర్ రమణరావు,శానిటేషన్ మేస్త్రీలు పాల్గొన్నారు

# మామిడి ఆకులతో ఇంటి చిట్కాలు.. ఎన్ని వ్యాధులను తగ్గించుకోవచ్చో తెలుసా..?

వేసవి కాలంలో మనకు మామిడి పండ్లు లభిస్తాయి. సీజనల్ ఫ్రూట్ అయిన ఈ పండ్లను వేసవి కాలంలో తింటే అనేక లాభాలను పొందవచ్చు. మామిడి పండ్లలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవన్నీ మనకు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. మామిడి పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది బరువు తగ్గేందుకు దోహదం చేస్తుంది. జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్, అజీర్తి, అసిడిటీ, మలబద్ధకం ఉన్నవారు మామిడి పండ్లను తింటుంటే ఫలితం ఉంటుంది. మామిడి పండ్లలో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. అయితే కేవలం పండ్లే కాదు, మామిడి ఆకులు కూడా మనకు ఎన్నో లాభాలను అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం ఈ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. ఇవి అనేక వ్యాధులను నయం చేసేందుకు దోహద పడతాయి.

షుగర్ పూర్తిగా మాయం..డయాబెటిస్ ఉన్నవారికి మామిడి ఆకులను ఒక వరంగా చెప్పవచ్చు. 10 నుంచి 15 మామిడి ఆకులను తీసుకుని బాగా కడిగి ఒక పాత్రలోని నీటిలో వాటిని వేసి ఆ నీళ్లను బాగా మరిగించాలి. అనంతరం ఆ నీళ్లను చల్లార్చి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు ఉదయం ఆ నీటిని వడకట్టి పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. ఇలా రోజూ చేస్తుంటే కొద్ది రోజుల్లోనే ఫలితం కనిపిస్తుంది. షుగర్ లెవల్స్ పూర్తిగా అదుపులోకి వస్తాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. అయితే ఇలా నీళ్లను తయారు చేసే సదుపాయం లేని వారు మామిడి ఆకులను నీడలో ఎండబెట్టి పొడిగా చేసి దాన్ని నిల్వ చేసుకోవాలి. ఈ పొడిని ఒక టీస్పూన్ మోతాదులో తీసుకుని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కలిపి ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు తాగాలి. షుగర్ మరీ ఎక్కువగా ఉన్నవారు రాత్రి పూట భోజనానికి ముందు కూడా ఈ నీళ్లను తాగాలి. ఇలా చేస్తున్నా కూడా షుగర్ అదుపులోకి వస్తుంది.

చర్మ సమస్యలకు..మామిడి ఆకులను కొన్ని తీసుకుని నీడలో ఎండబెట్టాలి. ఆ ఆకులను పొడిగా చేయాలి.అనంతరం ఆ పొడి ని పెనంపై వేయించి బూడిదలా మార్చాలి. అందులో కాస్త కొబ్బరినూనె కలిపి మెత్తని పేస్ట్‌లా మార్చాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి.దీన్ని రాత్రి పూట మొటిమల పై రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో మొటిమ లు తగ్గుతాయి. ఈ మిశ్రమం గాయాలు, పుండ్లు మానేందుకు కూడా పనిచేస్తుంది.మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి ఎస్ట్‌లా చేయాలి.అందులో కాస్త పెరుగు కలిపి ఆ మిశ్ర మాన్ని ఫేస్ ప్యాక్‌లా ముఖానికి రాయాలి. 15–20 నిమిషా లు ఆగిన తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా తరచూ చేస్తుంటే ముఖంపై ఉండే డల్ నెస్ తగ్గుతుంది.ముఖం కాంతి వంతంగా మారి మెరుస్తుంది.ముఖం అందంగా కనిపిస్తుంది

జుట్టు పెరిగేందుకు..మామిడి ఆకులను నీటితో కలిపి మెత్తగా నూరి పేస్ట్‌లా చేసి ఆ మిశ్రమంలో కాస్త ఆలివ్ ఆయిల్ కలపాలి. ఈ మిశ్రమాన్ని హెయిర్ ప్యాక్‌లా జుట్టుకు బాగా రాయాలి. 20 నిమిషాలు అయ్యాక తలస్నానం చేయాలి. తరచూ ఈ హెయిర్ ప్యాక్‌ను ఉపయోగిస్తుంటే శిరోజాలు కాంతివంతంగా మారి మెరుస్తాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా, ఆరోగ్యంగా ఉంటుంది. చుండ్రు తగ్గిపోతుంది. మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను మీరు స్నానం చేసే నీటిలో కలిపి ఆ నీటితో స్నానం చేయండి. దీంతో చర్మంపై ఉండే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా దురద నుంచి ఉపశమనం లభిస్తుంది. మామిడి ఆకులను నీటితో కలిపి నూరి మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కాస్త కొబ్బరినూనె కలపాలి. ఈ మిశ్రమాన్ని రాస్తుంటే



గాయాలు, పుండ్లు త్వరగా మానుతాయి.

ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి..మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీటిలో కాస్త తేనె కలిపి తాగితే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది.మానసిక ప్రశాంతత లభించి రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. మామిడి ఆకుల నుంచి రసం తీసి దాన్ని కొద్దిగా వేడి చేయాలి. ఆ రసాన్ని ఒకటి లేదా రెండు చుక్కల చొప్పున చెవిలో వేయాలి. దీంతో చెవి నొప్పి, చెవి ఇన్ఫెక్షన్ తగ్గుతాయి. మామిడి ఆకులను కాల్చగా వచ్చే పొగను పీలుస్తుంటే వెక్కిళ్లు తగ్గిపోతాయి.గొంతులో గరగర,మంట నుంచి ఉపశమనం లభిస్తుంది.మామిడి ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను ఒక కప్పు మోతాదులో రోజూ తాగుతుంటే బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ మిశ్రమం ఎంతో మేలు చేస్తుంది. ఇలా మామిడి ఆకులతో అనేక చిట్కాలను పాటించి అనేక వ్యాధులను తగ్గించుకోవచ్చు. అయితే అలర్జీలు ఉన్నవారు మామిడి ఆకులను ఉపయోగించకూడదు.

# సర్వ రోగ నివారిణి.. తిప్పతీగ.. మన చుట్టూ పరిసరాల్లోనే ఈ మొక్క పెరుగుతుంది..!

మన చుట్టూ పరిసరాల్లో తీగ జాతికి చెందిన మొక్కలను మనం చాలానే చూస్తుంటాం. అయితే వాటిల్లో కొన్ని ఔషధ గుణాలు ఉండే మొక్కలు కూడా ఉంటాయి. వాటి గురించి చాలా మందికి తెలియదు. అలాంటి తీగ జాతికి చెందిన ఔషధ మొక్కల్లో తిప్పతీగ కూడా ఒకటి. ఇది మన చుట్టూ పరిసరాల్లోనే పెరుగు తుంది. కానీ దీన్ని చాలా మంది అంతగా గమనించి ఉండరు. ఈ మొక్క వెడల్పైన ఆకులను కలిగి ఉంటుంది. తీగ కాండం లావుగా ఉంటుంది. దీన్ని చాలా సులభంగా గుర్తు పట్టవచ్చు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ మొక్క ఎక్కువగా కనిపిస్తుంది. తిప్పతీగకు ఆయుర్వేదంలో ఎంతో ప్రాధాన్యత ఉంది. దీన్ని అనేక ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. తిప్పతీగను ఉపయోగించి అనేక వ్యాధులను కూడా నయం చేసుకోవచ్చు.

డయాబెటిస్ ఉన్నవారికి వరం..

ఒక టీస్పూన్ మోతాదులో తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ ఉదయం పరగడుపునే అల్పాహారానికి 30 నిమిషాల ముందు సేవిస్తుండాలి. ఇలా చేస్తుంటే కొద్ది రోజుల్లోనే షుగర్ లెవల్స్ పూర్తిగా తగ్గిపోతాయి. డయాబెటిస్ పూర్తిగా అదుపులోకి వస్తుంది. మధుమేహం ఉన్నవారికి తిప్పతీగ ఎంతో మేలు చేస్తుంది. తిప్పతీగను మనం ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇది చాలా త్వరగా పెరుగుతుంది. తిప్పతీగ ఆకులను ఎప్పటికప్పుడు సేకరించి జ్యూస్ చేసుకుని తాగితే మేలు జరుగుతుంది. తిప్పతీగ జ్యూస్‌ను అర టీస్పూన్ మోతాదులో రోజుకు 2 సార్లు భోజనం చేసిన అనంతరం ఉదయం, సాయంత్రం సేవిస్తుండాలి. దీంతో జ్వరం తగ్గుతుంది. జ్వరం నుంచి త్వరగా కోలుకుంటారు. ఒళ్లు నొప్పులు తగ్గిపోయి మళ్లీ యాక్టివ్‌గా మారుతారు.



ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ..

ఇన్‌ఫెక్షన్లు ఉన్నవారు తిప్ప తీగ జ్యూస్‌ను రోజూ తాగితే ఎంతో మేలు జరుగుతుంది. అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించే శక్తి తిప్పతీగకు ఉంది. ఇందులో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ వైరల్ గుణాలు సమృద్ధిగా ఉంటాయి. కనుక తిప్పతీగ అన్ని రకాల ఇన్ఫెక్షన్లను తగ్గించగలదు. చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. చర్మ ఇన్‌ఫెక్షన్ల నుంచి బయట పడవచ్చు. అలాగే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు నుంచి బయట పడవచ్చు. అంటు రోగాలు మన దరి చేరకుండా ఉంటాయి. తిప్పతీగ జ్యూస్‌ను సేవిస్తుంటే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోయి జీర్ణ వ్యవస్థ శుభ్రమవుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. అజీర్తి ఉండదు. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. కడుపులో మంట సైతం తగ్గిపోతుంది.

జాగ్రత్త అవసరం..

తిప్పతీగ జ్యూస్‌ను పావు టీస్పూన్ మోతాదులో రోజూ రాత్రి పూట నిద్రకు ముందు సేవిస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట నిద్ర చక్కగా పడుతుంది. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. ఇలా తిప్పతీగ మనకు అనేక రకాలుగా ఉపయోగపడుతుంది. అయితే తిప్పతీగ మనకు ప్రకృతిలో సహజంగానే లభిస్తుంది. కనుక దీని జ్యూస్‌ను కొనాల్సిన పనిలేదు. ఈ మొక్క అందుబాటులో లేదు అనుకున్న వారు దీని జ్యూస్‌ను కొని ఉపయోగించవచ్చు. అలాగే తిప్పతీగ ఆకుల పొడి కూడా మనకు మార్కెట్‌లో లభిస్తుంది. తిప్పతీగ కొందరికి పడదు. అలర్జీలను కలిగిస్తుంది. అలాగే కొందరికి విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. కనుక తిప్పతీగను వాడే ముందు డాక్టర్ సలహా తీసుకోవడం ఉత్తమం.

# వేములవాడలో సైట్ మ్యూజియం ఏర్పాటు ఆవశ్యకత!

**భీమేశ్వరాలయ శిల్పాలను సందర్శించిన ప్రముఖ పురాతత్వశాస్త్రవేత్త డా. ఈమని శివనాగిరెడ్డి బృందం**





**వేములవాడ :** తెలంగాణాలో ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వరాలయంలోని 9,10 వ శతాబ్దాలకు చెందిన అపురూప జైన, బౌద్ధ, హిందూ శిల్పాలను పదిలపరచాలని, వాటినన్నింటిని శుభ్రపరచి, సైట్ మ్యూజియం ఏర్పాటు చేసి, సందర్శకులకు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వేములవాడ భీమేశ్వరాలయం దక్షిణ భాగాన తోట లోని ఓ మూలన జైన, బౌద్ధ, హిందూ శిల్పాలు, సప్త మాతృకలు, దేవీ శిల్పాలు, శివలింగాలను గత నాలుగైదు దశాబ్దాల నుండి పడవేశారు. అవి ఆలనా పాలనా లేక రోజు రోజుకు శిథిల దశకు చేరుకొంటున్నాయి. ప్రముఖ చరిత్రకారుడు డా. శివనాగిరెడ్డి బృందం ఇటీవల వేములవాడలోని దేవాలయాలను క్షేత్ర సందర్శన ద్వారా పరిశీలించింది. ఇక్కడి ప్రాచీన శిల్పాలను, వాటి పరిరక్షణ వ్యవస్థను ఉమ్మడి జిల్లా పురావస్తుశాఖ, దేవస్థానం వారు సంయుక్తంగా చేబట్టి ఒక సైట్ మ్యూజియం ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. త్వరలో ఆలయాన్ని మాస్టర్ ప్లాన్ ద్వారా విస్తరణ, పునర్వ్యవస్థికరణ చేస్తున్నారని, ఇందులో సైట్ మ్యూజియం ఏర్పాటు ను చేర్చాల్సిన అవసరాన్ని ఇక్కడి చరిత్రకారులు కోరుతున్నారు. రాజన్న గుడిలో రెండు శిలాశాసనాలు ఉన్నాయి. అంతేకాక అపురూపమైన 60-70 సంవత్సరాల కిందటి పోటోగ్రాఫ్ లను ఈ సైట్ మ్యూలిజియంలో ప్రదర్శనకు ఉంచాలి. సుమారు 13 వందల సంవత్సరాల ప్రాచీన చారిత్రిక సమాచారాన్ని అందించె ఈ దిగంబర, పార్శ్వనాథ, జైన చౌముఖులను, శిలాశాసనాలను, గణపతి విగ్రహాలను, శివలింగాలను, నాగముచులింద, ఇతర బౌద్ధ, హిందూ శిల్పాలను కాపాడాలని ఇక్కడి చారిత్రక అభిమానులు కోరుతున్నారు. వేములవాడ ఆరేడు శతాబ్దాలలో (తొలి నాళ్లళో) సుప్రసిద్ధ జైన క్షేత్రం, తదనంతర కాలంలో ప్రసిద్ధ శివాలయంగా మార్పులతో ఎదిగింది. పునర్వ్యవస్థీకరణలో పెరికి వేసిన అరుదైన జైన, బౌద్ధ, హిందూ దేవతా విగ్రహాలను విగ్రహాలను, శిలా శాసనాలను, అరుదైన జైన చౌముఖులు రోజురోజుకూ శిథిలం అవుతున్నాయి. ఈ శిల్పాలు దాదాపుగా యాబై వరకు ఉంటాయని భావిస్తున్నారు. ఇవి ఇక్కడ దేవాలయాలు కట్టిన నాటి వయస్సును, ఆనాటి వేములవాడ చాళుక్యులు, పశ్చిమ చాళుక్యుల పరిపాలనా రీతులను, శిల్ప, చారిత్రక, సాంస్కృతిక సమాచారాన్ని అందిస్తాయి. అమూల్యమైన ఈ పురాతత్వ విగ్రహాలను కాపాడుకోవాలి. వేములవాడను రాజధానిగా చేసుకొని వేములవాడ చాళుక్యరాజులు క్రీ.శ. 750-973 వరకు సుమారు 273 సంవత్సరాల పాటు పాలించారు. తదనంతరం పశ్చిమ చాళుక్య సామంతులు ఈ ప్రాంతాన్ని పాలించారు. కాకతీయులు, విజయనగర రాజులు, బహుమనీలు, కుతుబ్ షాహీలు, మొగలులు, ఆసఫ్ జాహీల కాలంలో ఇక్కడి దేవాలయాల పురా వైభవం కొనసాగింది. 1974లో అప్పటి ఉమ్మడి ఎపి పురావస్తు శాఖ ఉప సంచాలకులుగా పనిచేసిన స్వర్గీయ పివి. పరబ్రహ్మ శాస్త్రి గారు వేములవాడలో సుమారు 20 వరకు ఉన్న శాసనాలను అచ్చులు తీయించి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా శాసనాల పుస్తకంలో ప్రచురించారు. ఈ పుస్తకాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ వారు ప్రచురించారు. ఇందులో వేములవాడ చాళుక్యుల శాసనాలతో పాటు, పశ్చిమ చాళుక్యులు, పొలవాస రాజులు, ఇతరులు వేసిన శిలా శాసనాలు, రాగి రేకులను పరిశీలించి, శాసనాలతొ ఫాటు చక్కటి వ్యాఖ్యలను ఆయన రాశారు. ఈ క్షేత్రంపై పరిశోధనలు చేసిన డా. నేలటూరి వెంకటరమణయ్య, పివి.పరబ్రహ్మశాస్త్రి, బిఎన్. శాస్త్రి, డా.జైశెట్టి రమణయ్య, సంకేపల్లి నాగేంద్రశర్మ తదితరులు ఇక్కడి దేవాలయాల ప్రాచీన చారిత్రక సంపదలపై విలువైన వ్యాసాలు రాశారు. ఇక్కడి పురావస్తు సంపదలను కాపాడాలని వీరు పేర్కొన్నారు. వేములవాడ దేవాలయం తెలంగాణాలోనె కాకుండా దక్షిణ భారత దేశంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటి. యాదగిరిగుట్ట దేవాలయ ఆదాయంతో పోటీ పడుతోంది. గుట్టలాగా వందకోట్ల ఆదాయమున్న జాబితాలో చేరి, త్వరలో స్వతంత్ర పాలనా వ్యవస్థను దక్కించుకొనె అవకాశాలున్నాయి. ఐ.ఎ.ఎస్ క్యాడర్ అధికారి ఇక్కడ పాలనాధికారిగా వచ్చే అవకాశం ఉంది. వేములవాడ ప్రధాన దేవాలయమైన రాజరాజేశ్వరాలయానికి అనుబంధంగా భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయం, కేదారేశ్వరాలయం, నాంపల్లి నవనాథ గుహలు, నాంపల్లి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయాలలోని శిల్పాలు, ఇక్కడ దొరికిన శాసనాలు విలువైనవి. కేదరేశ్వరాలయం, భీమేశ్వరాలయం, నగరేశ్వరాలయాలను పురాతత్వ శాఖ సూచనల మేరకు ఆధునీకరించాలి. కేదారేశ్వరాలయం, భీమేశ్వరాలయాన్ని పునర్నిమించాలని చరిత్రకారులు కోరుతున్నారు. భీమేశ్వరాలయం ముందు గణపతి విగ్రహం, ఒక పురాతన శిలా శాసనం కూడా ఉంది. లోపల ఒక , బయట ప్రాకారం ముందు గోడకు ఒక శిలాశాసనం ఉంది. అంతేకాక రెండు వీధి జైన విగ్రహాలు ఉన్నాయి. ఇవన్నీ పురావస్తు పరిరక్షణలో భాగంగా పదిలం చేయాల్సి ఉంది. కేదారేశ్వరాలయం శిథిల దశకు చేరుకొని, కృంగి పోయి పదేళ్ళు దాటింది. భీమేశ్వరాలయం ప్రస్తుతం రాష్ట్ర పురావస్తు శాఖ వారి పరిధిలో ఉంది. దేవాలయ నిధులతో పురావస్తు శాఖ వారు రిపేర్లు చేయాలని చరిత్రకారులు అంటున్నారు. భీమేశ్వరాలయ పునాదుల గోడల్లో అమర్చిన శిల్పాలను డా.ఈమని శివనాగిరెడ్డి బృందం పరిశీలించింది. దశావతారాలలో వర్ధమాన మహావీరుడైన జైన తీర్థంకరుని చేర్చారని, ఇది అరుదైన దశావతార ప్యానెల్ శిల్పమని, నాడే సుప్రసిద్ధ చరిత్రకారులు గోపాలరెడ్డి గారు గుర్తించారని శివనాగిరెడ్డి గారు అన్నారు. బౌద్ధ పరినిర్వాణం శిల్పం ఇందులో చోటు చేసుకొన్నాయి. ఇలాంటి అద్భుతాల భీమేశ్వరాలయాన్ని పరిరక్షించుకోవాలని, వానాకాలంలో వాననీటి ఉరుపులు రాకుండా సిలింగ్ ను మరమ్మత్తులు చేయాలని అన్నారు. పురావస్తు అధికారి శ్రీమతి గాయత్రీ నాయకత్వంలో వాస్తు, పురావస్తు, స్థపతులైన నిపుణుల బృందం 2012లో భీమేశ్వరాలయాన్ని, ధర్మపురిలోని రామలింగేశ్వరాలయాన్ని పరిశీలించి వెళ్లారు. అప్పుడు శ్రీకాళహస్తిలో, బాపట్లలో రాజగోపురాలు పడి పోయిన సందర్భంగా వచ్చి వెళ్లారు. నగరేశ్వరాలయం, భీమేశ్వరాలయం, కేదారేశ్వరాలయాన్ని పురావస్తు శాఖ వారు రిపేర్లకై అప్పుడు ప్రతిపాదించారు. ఇందులకు దేవాదాయ శాఖ వారు నిధులు అందజేయక పోవడంతో రిపేర్లు ఆగిపోయాయి. వేములవాడ రాజన్న దేవాలయంలోని దొరికిన జైన విగ్రహాలలో అయిదింటిని హైదరాబాద్ లోని బిర్లా మ్యూజియానికి వారి అభ్యార్థన మేరకు తరలించారు. వేములవాడ దేవస్థానానికి సుమారు 15వందల చరిత్ర ఉందని చరిత్ర పరిశౌధకులు తేల్చారు. వేములవాడ భీమేశ్వరాలయాన్ని సందర్శించిన ఈ బృందంలో ప్రముఖ దేవాలయాల స్థపతి బి. సుధాకర్ సింగ్, స్థానిక చరిత్రకారులు నాగేంద్రశర్మలు ఉన్నారు. వేములవాడ దేవాలయం విస్తరణలో భాగంగా ఇక్కడి పురావస్తు అంశాలను భద్రపరచాలని, కాపాడాలని, చరిత్ర, పురావస్తునిపుణుల బృందం చే అధ్యయనం చేయించాలని, గ్రంథస్థం కూఎడా చేయించాలని వీరు కోరారు. , దేశ ప్రధానిగా పనిచేసిన పివి లాంటి వారు వేములవాడ ఆలయ ధర్మక్రర్తలుగా వ్యవహరించారు. వేములవాడ దేవస్థానం, పురావస్తు శాఖ సహకారంతో సైట్ మ్యూజియాన్ని ఏర్పాటు చేయాలని ఈ బృందం కోరింది. అలంపురం జోగులాంబ దేవాలయంలో, భద్రాచలం సీతారామ చంద్రస్వామి, షిరిడీ సాయిబాబా దేవస్థానాలలో కూడా సైట్ మ్యూజియాలు ఉన్నాయి. తొలుత వేములవాడ శివారు నాంపల్లి గుట్ట వద్ద ఉన్న గుట్ట పాదంలో ఉన్న గుండుపై ఉన్న చెక్కిన జైన శిల్పాన్ని ఈ బృందం వారు పరిశీలించారు. వేములవాడ భీమేశ్వరాలయంలోని రంగమండపంలొని నాలుగు స్తంభాల రంగ మండపాన్ని, అద్భుత శిల్ప నైపుణ్యాల్ని పరిశీలించి, ప్రశంసించారు. వేములవాడపై చరిత్రకారులు రాసిన రచనలను, నివేదికలను, సంస్కృత డిగ్రీ కళాశాల గ్రంథాలయం, దేవాలయంలో స్టోరింగ్ లో ఉన్న తాళపత్ర సంపదను సైట్ మ్యూజియంలో చేర్చాలి. నోటు: ఈ వ్యాసం వెంట ఇందులకు సంబంధించిన ఫోటోలను పంపిస్తున్నాను. గమనించగలరు. -సంకేపల్లి నాగేంద్రశర్మ, సీనియర్ పాత్రికేయులు, రచయిత, చరిత్రకారులు.

# పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యకర వాతావరణం ఓ ప్రాథమిక హక్కు

(28 ఏప్రిల్ "ప్రపంచ పని ప్రదేశ భద్రత మరియు ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా) ప్రతి ఒక్కరికీ సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని వాతావరణం పొందే కనీస ప్రాథమిక హక్కు ఉంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 28 ఏప్రిల్ రోజున "ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత మరియు ఆరోగ్యం దినోత్సవం (వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హమల్త్ ఎట్ వర్క్)" అనబడే కార్యక్రమాన్ని 2003 నుంచి ఐరాసకు చెందిన ప్రపంచ కార్మిక సంస్థ (ఐఎల్ఓ) నిర్వహిస్తోంది. వృత్తిపరమైన ప్రమాదాలు, వ్యాధుల నివారణను ప్రోత్సహించడానికి, పని ప్రదేశాల్లో భద్రతతో పాటు ఆరోగ్యకర వాతావరణాన్ని పెంచడానికి అవసరమైన అవగాహనను ఈ వేదికగా నిర్వహించడం జరుగుతుంది. కార్మికులకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన పని పరిస్థితులను కల్పించడం యాజమాన్యాల కనీస బాధ్యత అని తెలుసుకోవాలి. ఉద్యోగంలో అనుకోని ప్రమాదాలు, వ్యాధులు అనే ప్రధాన సమస్యలతో 2.3 మిలియన్ల మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారు. పనిలో భద్రత, ఆరోగ్యాల కల్పనలో ఏఐ, డిజిటల్ టెక్నాలజీ పాత్ర: "ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం" వేదికగా ప్రభుత్వాలు, సంస్థలు, ట్రేడ్ యూనియన్లు వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. 2025 ప్రపంచ పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య దినోత్సవం ఇతివృత్తంగా "పని ప్రదేశాల్లో భద్రత, ఆరోగ్య విప్లవం : ఏఐ మరియు డిజిటలైజేషన్ పాత్ర" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం చేయడం జరుగుతుంది. దాదాపు 50% కార్మికులు పని ప్రదేశాల్లో అభద్రత, అనారోగ్యాలను ఎదుర్కొంటున్నారని తెలుస్తున్నది. ఆసియాలో కార్మికులు అత్యధికంగా వీటి బారినపడి ప్రాణాలు కోల్పోవడం లేదా అనారోగ్యాల కోరల్లో చిక్కడం ఆందోళనను కలిగిస్తున్నది. పని ప్రదేశ అనారోగ్యాల్లో హృద్రోగాలు అధికంగా నమోదు కావడం దురదృష్టకరం. ఐరాస - ఐఎల్ఓ వివరణ ప్రకారం పని ప్రదేశంలో భద్రత, ఆరోగ్యకర వాతావరణం పొందడం వారి కనీస హక్కు అని తెలుసుకోవాలి. అన్ని పనుల్లోకెల్ల గనుల్లో పని చేసే కార్మికులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీ వాడకంతో తగ్గిన ప్రమాదాలు: వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం పొందడానికి నేటి అత్యాధునిక ఏఐ, డిజిటల్ టెక్నాలజీలు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ప్రమాదకరమైన పని ప్రదేశాలు, విష పదార్థాల నియంత్రణ, అతి ఉష్ణోగ్రతలు, ప్రమాదకర వాతావరణం లాంటి పరిస్థితుల్లో రోబోటిక్స్ వాడడం వల్ల పనులు త్వరగా, సులభంగా పూర్తి అవుతున్నాయి. రోబోలు, డ్రోన్లు లాంటి సాంకేతిక ఆవిష్కరణలతో ప్రమాదకరమైన పనులను తేలికగా చేయడం, ప్రమాద హెచ్చరికలకు డిజిటల్ సెన్సార్లు వాడడం సర్వసాధారణం అయిపోయింది. టెక్నాలజీని తొందరపడి వాడడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని కూడా తెలుసుకోవాలి. నేడు రోబోటిక్స్, ఏఐ - ఎంఎల్, ఎగ్జోస్కెలిటన్స్, మానవ రహిత వైమానిక వాహనాలు, ఐఓటి, రిమోట్ కంట్రోల్ వర్క్, వర్చువల్ అండ్ ఆగ్యుమెంటెడ్ రియాలిటీ లాంటి టెక్నాలజీలను ప్రమాదకర పని ప్రదేశాల్లో వినియోగించడం క్రమంగా పెరుగుతోంది. వృత్తిపరమైన ఆరోగ్యం, సురక్షిత వాతావరణమే ప్రాధాన్యంగా సుస్థిర సమ్మిళిత అభివృద్ధి, వాతావరణ మార్పులను అడ్డుకోవడం వల్ల ఐరాస సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు-2030 కూడా సుసాధ్యం అవుతాయని గమనించాలి. ప్రభుత్వాలు, సంస్థలు, పని ప్రదేశాల్లో భద్రత కొరవడినపుడు కార్మికుల అనారోగ్యాలు పెరిగి వారితో ఉత్పత్తి సామర్థ్యం తగ్గుతూ, దీర్ఘకాలిక వ్యాధుల ఐ మరియు డిజిటలైజేషన్ బారినపడతారని గమనించాలి. ఈ విషయాలన్నీ గమనిస్తూ పని ప్రదేశాల్లో సరైన భద్రత చర్యలు తీసుకోవడంతో పాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పడం వల్ల ఉత్పత్తి పెరిగి దేశాభివృద్ధి వేగమ పుంజుకుంటుందని తెలుసుకుందాం, శ్రామికుల ఆరోగ్యమే యాజమాన్యాల మహాభాగ్యమని నమ్ముదాం. **డా: బుర్ర మధుసూదన్ రెడ్డి**

# డంపింగ్ యార్డ్ తరలింపు కోసం శ్రీ వరసిద్ధి కాలనీవాసుల నిరసన.





**కరీంనగర్ :** నగరపాలక సంస్థ కోతిరాంపూర్ 9వ డివిజన్ లోని శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ వాసులు డంపింగ్ యార్డ్ ను తొలగించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం రోజున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక కాలని నుండి కోతిరాంపూర్ చౌరస్తా వరకు శాంతియుత ర్యాలీ ప్రదర్శన చేపట్టారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ ప్రముఖులు మాట్లాడుతూ డంప్ యార్డ్ తొలగింపు కోసం, సమస్య పరిష్కారం కోసం నేడు పార్టీలకతీతంగా ఇట్టి నిరసన చేపట్టడం జరిగిందన్నారు. కోతి రాంపూర్ ప్రజల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని డంపు యార్డును శాశ్వతంగా తొలగించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. డంపింగ్ యార్డ్ రాంపూర్ ప్రజలకు జీవన్మరణ సమస్యగా మారిందన్నారు. ప్రజల ఆరోగ్యాలకు , జీవితాలకు డంపింగ్ యార్డ్ పెను ప్రమాదంగా మారిందని తెలిపారు. ప్రభుత్వం , జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీ అధికారులు స్పందించి డంపింగ్ యార్డ్ తొలగించడానికి చర్యలు చేపట్టాలని , లేకపోతే తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీ వరసిద్ధి వినాయక కాలనీ అధ్యక్షులు నా రెడ్డి గుణిందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొద్దుల జగదీష్, ప్రధాన కార్యదర్శి బండిపల్లి పరశురాములు, రామన్న , ఇజ్జగిరి శ్రీనివాస్ ,గంటా మోహన్ రెడ్డి ,హరి మోహన్, మాజీ కార్పొరేటర్ లెక్కల వేణు, విజ్ఞాన్ శ్రీనివాస్, బిజెపి ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పహాల్గం ఉగ్ర దాడి తో భారతీయుల రక్తం మరిగిపోతుంది.

**లిదేశ, ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర మూకల దాడిని ఖండిస్తూ నిరసన బాటలో ఉన్నాయి..రాష్టంలోని బిఆర్ఎస్ రజతోత్సవ సభ తో రాజకీయ పండగ చేసుకుంటుంది... మన్ కి బాత్ వీక్షించిన సందర్భంలో జిల్లా అధ్యడిక్షుడు గంగాడి కృష్ణారెడ్డి వ్యాఖ్యలు..**



**జమ్మికుంట పట్టణ :** పరిధిలోని ఎంప్లాయిస్ కాలనీ 178 వ పోలింగ్ బూత్ లో స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆదివారం రోజున ప్రసారమైన ప్రధాని మన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్ పహల్గాం ఉగ్ర దాడితో భారతీయుల రక్తం మరిగిపోతుందని, ఇది వాస్తవమని , దేశ ప్రజల మనసులో ఉన్న భావనను ప్రధాని మోదీ మన్ కి బాత్ సందర్భంగా తెలియజేశారని పేర్కొన్నారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ దేశ, ప్రపంచవ్యాప్తంగా అనేక నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు తగిన గుణపాఠం చెప్పాలని భారతీయులందరూ కోరుకుంటున్నారని , ఈ విషయంలో దేశమంతా ఒకే తాటిపై కి వచ్చిందన్నారు. గత ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కు ఉగ్ర దాడిని ఖండించి, కనీసం నిరసన వ్యక్తం చేయడానికి బయటికి రాలేక పోయారని నేడు సిల్వర్ జూబ్లీ పేరిట ఆ పార్టీ చేపట్టిన వేడుకలతో రాజకీయ పండుగ సంబరాలు చేసుకోవడానికి బయటికి వచ్చారని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు, కంకణాల రమాదేవి, ఇంచార్జీ ప్రవీణ్ రెడ్డి, పట్టణ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, ఆవాల రాజిరెడ్డి, దొంతుల రాజు కుమార్, బచ్చు శివన్న, మోతె స్వామి, పల్లపు రవి, కైలాసకొటి గణేష్, ఇటుకాల స్వరూప ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, బూరుగుపల్లి రాము, యగ్గని చందు, కేశ స్వరూప, కనుమల్ల లక్ష్మి, కొండ్రా సులోచన, గండికోట సమ్మయ్య,శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, రోషన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు .



**అనంతపురం ఏప్రిల్ 27:** కుందుర్పి మండలంలోని జంబుగుంపల గ్రామంలో ఆదివారం భారత రాజ్యాంగ నిర్మాత, బిఆర్ అంబేద్కర్ , దళితుల ముద్దుబిడ్డ ఆశా కిరణం, జయంతిని పురస్కరించుకొని, అంబేద్కర్ జయంతిని అత్యంత ఘనంగా దళిత సోదరులు మధ్యన అంబేద్కర్ జయంతి వేడుకలును అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయనకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక ఎస్సీ కాలనీ నుంచి మహిళల జ్యోతుల ప్రదర్శనతో ఆటో అంబేద్కర్ చిత్రపటాన్ని వాహనంపై అదిష్టింపజేసి గ్రామ పురవీధుల గుండా ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. అంబేద్కర్ జయంతి వేడుకలను దళితులు పండగ తలపించే రీతిలో వాతావరణం నెల కొనెల నిర్వహించడం విశేషం. ఈ సందర్భంగా దళిత నాయకులు మన రాజ్యాంగ నిర్మాత గురించి నిశితంగా వివరించారు. మనమందరం అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జంబుగుంపల, గ్రామ సర్పంచ్, గంగాధర, జి, ఓబుళపతి, వెట్టి, హనుమంత రాయుడు, నాగరాజు, జి, ఓబుళపతి, ఎస్ ఎన్, ఆంజనేయులు, ప్రతాప్ ,బాబు, సురేష్ నాగరాజు, ఓబన్న, యువకులు, దళిత సోదరులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మెగా క్రికెట్ టోర్నమెంటోపోస్టర్లు విడుదల చేసిన ఎమ్మెల్యే అమిలినేని.



**విజేతలకు 50,000 అంద చేస్తాం. రెండవ బహుమతి 30,000. అందజేస్తాం.**

**అనంతపురం ఏప్రిల్ 27:** శెట్టూరు మండల పరిధిలోని యాటకల్లు గ్రామంలో త్వరలో నిర్వహించనున్న అమిలినేని సురేంద్ర బాబు మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్లను ఆదివారం కళ్యాణదుర్గం శాసన సభ్యులు, అమిలినేని, సురేంద్ర బాబు అనంతపురం కార్యాలయంలో విడుదల చేశారు. పోస్టర్ల విడుదలకు టోర్నమెంట్ నిర్వాహకులు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డు డైరెక్టర్,కుబేర జి,యాదవ్, జిల్లా కురుబ సంఘం, ఉపాధ్యక్షులు, చంద్రమోహన్, మాజీ ఎంపిటిసి, చిత్తయ్య, బెస్త ఆంజనేయులు, జయరాములు, మున్నా, హనుమంతు, రామాంజినేయులు, తిమ్మరాజు, చిత్తయ్య లు పాల్గొన్నారు..

# ఆరోగ్యశాఖ మంత్రి దామోదర నరసింహను కలిసిన ఆయుష్ వైద్య సంఘం



## సమస్యలు పరిష్కరించాలని వినతి



**కరీంనగర్** తెలంగాణ ఎన్ ఆర్ హెచ్ ఎమ్ ఆయుష్ వైద్యుల సంఘం బాధ్యులు ఆదివారం రోజున ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని కలిసి , సమస్యలపై వినతిపత్రం సమర్పిం చారు. ప్రధానంగా మూడు అంశాలను పరిష్క రించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న ఆయుష్ మెడికల్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ లో మిగిలిన పోస్టులను కూడా కలపి రిక్రూట్మెంట్ త్వరగా పూర్తి చేయాల ని,గత పన్నెండు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు వీలైనంత త్వరగా నోటిఫికేషన్ ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనంఅందించాలనివినతిపత్రంలో కోరారు. దీనిపై ఆరోగ్య శాఖమంత్రి గారు సానుకూల ంగా స్పందించి , దశలవారీగా సమస్యలు పరిష్కరిద్దామని ఆయుష్ సంఘానికి తెలియ జేశారు. సమస్యలపై సానుకూలంగా స్పందిం చిన మంత్రికి ఆయుష్ సంఘ బాధ్యులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్ర మంలో ఆయుష్ అసోసియేషన్ అధ్యక్షులు డా.క్రాంతి కుమార్ , ఉపాధ్యక్షులు డా.రాజమో హన్ , డా.వెంకట స్వామి , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా.ప్రభా కర్,డా.శాంత కుమార్ , డా.రాజేందర్ , డా. సబిత , డా. భార్గవి, డా.మృదుల, డా.హర్ష పాల్గొన్నారు.


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# బాలకృష్ణ మూవీతో చెడ్డపేరు రావాలని రాసి ఉంది, అందుకే ఆ చెత్త సినిమా చేశా.. స్టార్ డైరెక్టర్ కామెంట్స్



నందమూరి బాలకృష్ణ తన కెరీర్ లో చాలా మంది దర్శకులతో పని చేశారు. అనేక సూపర్ హిట్ చిత్రాలు అందుకున్నారు. అయితే బాలయ్యకి అంటే వెంటనే గుర్తుకు వచ్చే దర్శకులు కొంతమంది ఉంటారు. సింగీతం శ్రీనివాస రావు, బి గోపాల్, బోయపాటి శ్రీను లాంటి దర్శకులు బాలయ్యకి బిగ్గెస్ట్ హిట్స్ అందించారు. బి గోపాల్ దర్శకత్వంలో బాలయ్య రౌడీ ఇన్స్పెక్టర్, లారీ డ్రైవర్, సమరసింహారెడ్డి, నరసింహనాయుడు, పలనాటి బ్రహ్మనాయుడు లాంటి చిత్రాల్లో నటించారు. ఒక్క పలనాటి బ్రహ్మనాయుడు తప్ప మిగిలినవన్నీ సూపర్ హిట్స్ అయ్యాయి. సమరసింహారెడ్డి, నరసింహ నాయుడు ఎంత పెద్ద హిట్స్ అయ్యాయో ఆ స్థాయిలో దారుణమైన విమర్శలు పలనాటి బ్రహ్మనాయుడు చిత్రానికి వచ్చాయి. ఆ చిత్రంలో తొడ కొడితే ట్రైన్ రివర్స్ వెళ్లిపోవడం లాంటి సీన్లు ఫ్యాన్స్ కి చిరాకు తెప్పించాయి. దీనితో బి గోపాల్ ఓ ఇంటర్వ్యూలో స్పందించారు. బాలయ్యతో అన్ని హిట్ చిత్రాలు చేసిన నాకు ఒక్క సినిమాతో అయినా చెడ్డ పేరు రావాలని రాసిపెట్టి ఉంది. అందుకే ఆ చెత్త సినిమా చేశా అని బి గోపాల్ అన్నారు. అలాంటి కథ ఎంచుకోవడమే తప్పు అని బి గోపాల్ అన్నారు. రచయితలు, నేను ఆ కథపై నమ్మకం ఉంచాం. బాలయ్య మమ్మల్ని నమ్మారు. ఎక్కడా కథలో బాలయ్య మార్పులు చెప్పలేదు. దీనితో షూటింగ్ కి వెళ్లిపోయాం అని బి గోపాల్ అన్నారు. బాలయ్య దర్శకుడి ఫ్రీడమ్ ఇస్తారు. కాకపోతే ఏం జరుగుతోంది అనేది బాలయ్యకి చెప్పాలి.

# ఆ సీన్లు పవన్ డైరెక్ట్ చేశాడు..
## హరిహరవీరమల్లు బిగ్ అప్‌డేట్



హరిహరవీరమల్లు క్రిష్, జ్యోతి కృష్ణ డైరెక్షన్‌లో పీరియాడిక్ యాక్షన్ అడ్వెంచ ర్‌గా రూపొందుతోంది. రీసెంట్‌గా సిని మాకు సంబంధించి దర్శకుడు జ్యోతికృష్ణ ఓ ఆసక్తికర అంశాన్ని పంచు కున్నారు. ఈ లీక్‌తో ఒక్కసారిగా సినిమాపై అంచనాలు పెంచేశారు. సినిమాలో మొత్తం ఆరు యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయని డైరెక్టర్ తెలిపారు. అంతేకాకుండా ఈ చిత్రంలో ఓ భారీ యాక్షన్ సన్నివేశాన్ని పవన్ కల్యాణ్ డైరెక్ట్ చేశాడని జ్యోతిక్రిష్ణ చెబుతున్నారు. సినిమాలో యాక్షన్ సన్నివేశం అద్భుతంగా వచ్చిందని హైలెట్‌గా నిలుస్తుందని డైరెక్టర్ జ్యోతిక్రిష్ణ అన్నారు. ఈ భారీ సీక్వెన్స్‌లో సుమారు 1100 మంది ఆర్టిస్టులు పాల్గొన్నారని, హైదరాబాద్‌లోని ప్రైవేట్ స్టూడియోలో 61 రోజులు ఈ సీన్ని తీసినట్లు చెప్పుకొచ్చారు. ముఖ్యంగా పవన్ ఈ సీన్‌కోసం చాలా వర్క్ చేశారని, ప్రపంచ స్థాయి స్టంట్ మాస్టర్లతో చర్చించారన్నారు. సినిమాకు ఈ సీన్ హైలైట్ అవుతుందన్నారు డైరెక్టర్ జ్యోతికృష్ణ. వీరమల్లు క్యారెక్టర్ కోసం ప్రత్యేకంగా పవన్ గుర్రపు స్వారీ నేర్చుకున్నారన్నారు. పవన్ హీరోగా తెరకెక్కుతున్న హరిహరవీరమల్లు మే 9న విడుదలవబోతోంది. కల్యాణ్ సరసన నిధి అగర్వాల్ నటిస్తోంది.

# షూటింగ్ తో ఫుల్ బిజీ, విచారణకు రాలేను.. ఈడీకి మహేష్ బాబు లేఖ



సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీల మనీ లాండరింగ్ వ్యవహారంలో మహేష్ బాబు కూడా వివాదంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. దీనితో ఈ కేసుని ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో మహేష్ బాబు ఏప్రిల్ 28న విచారణకి హాజరు కావాలని ఈడీ నోటీసులు పంపింది. అయితే తాజాగా మహేష్ బాబు ఈడీకి లేఖ రాశారు. ఏప్రిల్ 28న విచారణకు రాలేనని లేఖలో పేర్కొన్నారు. తాను షూటింగ్ తో బిజీగా ఉండడం వల్ల విచారణకు హాజరు కావడం కుదరడం లేదని మహేష్ తెలిపారు. విచారణకి మరో డేట్ ఫిక్స్ చేయాలని మహేష్ లేఖలో ఈడీని కోరారు. మహేష్ రిక్వస్ట్ పై ఈడీ నుంచి రిప్లై రావలసి ఉంది.
సాయి సూర్య డెవలపర్స్, సురానా గ్రూప్ ఆఫ్ కంపెనీలపై ఈడీ ఈనెల 16న రైడ్ చేసింది. ఈ సంస్థల్లో 100 కోట్ల వరకు అక్రమ లావాదేవీలు జరిగినట్లు ఈడీ అధికారులు గుర్తించారు. సాయి సూర్య డెవలపర్స్ సంస్థకి మహేష్ బాబు బ్రాండ్ అంబాసిడర్ గా ప్రకటనల్లో నటించినందుకు రూ. 5.9 కోట్లు రెమ్యునరేషన్ అందుకున్నట్లు ఈడీ అధికారులు గుర్తించారు. అయితే ఈ రెమ్యునరేషన్ విషయంలో కూడా అధికారులకు సందేహాలు ఉన్నాయి. అందుకే మహేష్ ని విచారణకు పిలిచారు. ప్రస్తుతం మహేష్ బాబు రాజమౌళి దర్శకత్వంలో పాన్ వరల్డ్ చిత్రం 29 చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్ర షూటింగ్ బిజీగా సాగుతోంది. ప్రియాంక చోప్రా హీరోయిన్ గా నటిస్తుండగా, పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ గా నటిస్తున్నారు. కెఎల్ నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఆఫ్రికా అడవులు నేపథ్యంలో జరిగే మైండ్ బ్లోయింగ్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ గా ఈ చిత్రాన్ని జక్కన్న తెరకెక్కిస్తున్నారు.

# కీరవాణి, సునీత లని ఇంత అసభ్యకరంగా తిడతారా.. దర్శకుడికి మ్యూజిక్ డైరెక్టర్ కోటి కౌంటర్



పాడుతా తీయగా షో వ్యవహారంలో గాయని ప్రవస్తి చేసిన ఆరోపణల దుమారం ఇంకా కొనసాగుతూనే ఉంది. సునీత, కీరవాణి, చంద్రబోస్ తనని కావాలనే ఎలిమినేట్ చేశారని ప్రవస్తి ఆరోపించింది. పాడుతా తీయగా షో వెనుక జరుగుతున్న రాజకీయాలు, వేధింపులని కూడా ప్రవస్తి బయటపెట్టింది. దీనితో పాడుతా తీయగా షో గురించి పెద్ద ఎత్తున చర్చ జరిగింది. సింగర్ సునీత, జ్ఞాపిక సంస్థ నిర్మాత కూడా స్పందించి ప్రవస్తికి కౌంటర్ ఇచ్చారు. ప్రవస్తి ఆరోపణల తర్వాత కొందరు కీరవాణి, సునీత లని ట్రోల్ చేస్తున్నారు. మరికొందరు మద్దతు తెలుపుతున్నారు. ఈ క్రమంలో ప్రముఖ దర్శకుడు గీతాకృష్ణ అయితే కీరవాణిపై అసభ్యకర ఆరోపణలతో రెచ్చిపోయారు. కీరవాణి వ్యభిచారి అని అతడిపై పోక్సో కేసు పెట్టాలని గీతా కృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. సునీతపై కూడా ఆయన ఆరోపణలు చేశారు.
కీరవాణి లాంటి దిగ్గజ సంగీత దర్శకుడిపై ఇలాంటి ఆరోపణలు చేస్తుండడంతో మ్యూజిక్ డైరెక్టర్ కోటి రంగంలోకి దిగారు. గీతా కృష్ణకి కౌంటర్ ఇచ్చారు. గీతా కృష్ణ గారు ఒకప్పుడు మీరు చాలా మంచి డైరెక్టర్. మీరంటే నాకు చాలా ఇష్టం. ఇండస్ట్రీలో మీకు మంచి పేరు ఉంది. కె విశ్వనాథ్ గారి దగ్గర మీరు శిష్యరికం చేశారు. కానీ ఈ మధ్య మీరు చేస్తున్న కామెంట్స్ కాస్త పరిధి దాటుతున్నాయి.
కీరవాణి, సునీత, చంద్రబోస్ గురించి మీరు ఏదేదో మాట్లాడుతున్నారు. వాళ్లంతా మా ఫ్యామిలీ మెంబర్స్ లాంటి వాళ్ళు. ఇక్కడ ఏదో తప్పు జరిగిపోలేదు. కానీ మీరు పర్సనల్ గా అటాక్ చేస్తున్న విధానం కరెక్ట్ కాదు. దయచేసి ఇలా హద్దులు దాటి పర్సనల్ గా మాట్లాడొద్దు అని మ్యూజిక్ డైరెక్టర్ కోటి అన్నారు. ప్రతి కార్యక్రమంలో చిన్న లోటుపాట్లు ఉంటాయి. అవన్నీ అధికమించి ఇన్నేళ్ళుగా ఆ షో చక్కగా జరుగుతోంది. దీనిని ఇంత రచ్చ చేయాల్సిన అవసరం లేదు. కీరవాణి ఎన్ని కష్టాలు పడి ఇండస్ట్రీకి వచ్చారో తెలుసా.. సునీత ఎంతలా కష్టపడిందో నాకు తెలుసు. వాళ్ళ గురించి ఇలా తక్కువ చేసి మాట్లాడొద్దు. వాళ్ళ గురించి మీరు ఇలా మాట్లాడడం నాకు చాలా బాధగా ఉంది అని కోటి అన్నారు.

# ఎన్నో నెంబర్ బాయ్ ఫ్రెండ్.. ట్రూ లవ్ కావాలంటున్న స్టార్ హీరోయిన్




శృతి హాసన్.. కమల్ హాసన్ వారసురాలిగా సినీ పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. తన అందం, అభినయంతో ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ సినిమాతో సూపర్ హిట్ అందుకొని దాదాపు స్టార్ హీరోలందరితో స్క్రీన్ షేర్ చేసుకుంది. టాప్ హీరోయిన్‌గా కొనసాగుతూ తండ్రికి తగ్గ కూతురు అనిపించుకుంది. తెలుగులో మాత్రమే కాకుండా.. కోలీవుడ్, బాలీవుడ్ లో కూడా వరుస సినిమాలు చేస్తూ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలో కూడా యాక్టివ్ గా ఉంటుంది ఈ భామ. సినిమాల పరంగానే కాకుండా పర్సనల్ విషయాలను సైతం షేర్ చేస్తూ ఉంటుంది. గతంలో మైకెల్ తో బ్రేకప్ అయ్యాక.. బాగా డిస్టర్బ్ అయిన శృతి ఆ తర్వాత శంతనుతో డేటింగ్ చేస్తుంది. వీళ్ళ లవ్ గురించి బహిరంగంగానే ఎప్పుడో చెప్పేసింది. ఇద్దరూ ముంబైలో కలిసే నివసిస్తున్నారంటూ వార్తలు కూడా వచ్చాయి. రెగ్యులర్ గా శృతి తన బాయ్ ఫ్రెండ్ తో ఎంజాయ్ చేస్తున్న ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంది. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈమె.. తన రిలేషన్ షిప్స్ పై ఓపెన్ అయ్యింది. తాను ఎలాంటి బాధ లేకుండా రిలేషన్ షిప్స్‌ను ముగించేస్తానని చెప్పి షాక్ ఇచ్చింది. తన వరకు నిజాయితీగా ఉంటానని.. అందుకే చాలా మంది తనను ఎన్నో నెంబర్ బాయ్ ఫ్రెండ్ తో ఉన్నావంటూ ట్రోల్ చేస్తూ ఉంటారని చెప్పుకొచ్చింది. అందరి విషయంలో అది కేవలం నెంబర్ మాత్రమేనని.. కానీ తన విషయంలో మాత్రం అన్ని సార్లు ప్రేమలో ఫెయిల్ అవుతున్నాను అంటే నిజమైన ప్రేమను పొందడంలో ఫెయిల్ అవుతున్నానని అర్థం అంటూ వాపోయింది. అంతే కాకుండా తాను మనిషినే కాబట్టి కొన్ని సందర్భాల్లో కాస్త బాధపడుతానని వివరించింది. ఒకరితో కలిసి ఉన్నప్పుడు వెంటనే మారిపోవడం అనేది అంత ఈజీ కాదని వెల్లడించింది. జీవితంలో ఇలాంటి పని ఎందుకు చేశానా.. అని బాధపడిన సందర్భాలు ఎక్కువగా లేవని స్పష్టం చేసింది. కానీ కొన్నిసార్లు తనకు ఇష్టమైన వారిని బాధపెట్టానని.. అనుకోకుండా జరిగినప్పటికీ అలా చేయకుండా ఉండాల్సింది అనే భావన ఎప్పటికీ ఉంటానని తెలిపింది.

# ఆ హీరోయిన్ భర్తను గట్టిగా ట్రై చేస్తోన్న శ్రీలీల



టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారంటే అది కచ్చితంగా శ్రీలీల అనే చెప్పాలి. మరే హీరోయిన్‌కు సాధ్యం కానీ విధంగా వరుస సినిమాల్లో నటించి స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు ఇండస్ట్రీలో శ్రీలీల పేరు మొన్నటి వరకు మార్మోగిపోయింది. తెలుగు ఇండస్ట్రీని శ్రీలీల ఓ ఊపు ఊపింది. పెళ్లి సంద%ణ% సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల..ఆ తర్వాత ధమాకా , భగవంత్ కేసరి,వంటి సూపర్ హిట్లను తన ఖాతాలో వేసుకుంది. శ్రీలీల ఉంటే సినిమా హిట్ అనే అంతలా దర్శక –నిర్మాతలు ఫిక్స్ అయిపోయారంటే ఆమె క్రేజ్ ఎంతలా మారిపోయిందో అర్థం చేసుకోవచ్చు. యంగ్ హీరోలతో పాటు, సూపర్ స్టార్ మహేష్ బాబు వంటి హీరోతో సైతం యాక్ట్ చేసింది ఈ అమ్మడు. అయితే గత కొంతకాలంగా శ్రీలీల హవా తగ్గిందనే చెప్పాలి. ఆమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ కావడంతో శ్రీలలకు ఆఫర్లు తగ్గాయి. అయితే తెలుగులో అవకాశాలు తగ్గినప్పటికీ, తమిళ, హిందీ భాషల్లో అమ్మడుకు వరుస అవకాశాలు దక్కుతున్నాయి. ఇది ఇలా ఉండగానే ఇప్పుడు బాలీవుడ్ ఎంట్రీకి కూడా శ్రీలీల రెడీ అయిపోయింది. స్టార్ హీరో సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం ఖాన్ ప్రస్తుతం 'దిలర్' మూవీ చేస్తున్నాడు. ఇందులో శ్రీలీలని హీరోయిన్‌గా తీసుకున్నారు. నాగ చైతన్య కొత్త సినిమాలో కూడా శ్రీలీలనే హీరోయిన్‌గా తీసుకున్నారని తెలుస్తోంది. అలాగే అక్కినేని అఖిల్ సినిమాలో కూడా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తుంది. బాలీవుడ్ యంగ్ హీరో కార్తీక్ ఆర్యన్‌తో శ్రీలీల ఓ సినిమా చేస్తోంది. ఈ సినిమాలు హిట్ అయితే శ్రీలీల పంట పండినట్లే. తాజాగా అమ్మడు బాలీవుడ్‌పై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. దీనిలో భాగంగానే బాలీవుడ్ యంగ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రా కొత్త సినిమా చేస్తున్నారు. 'డ్రీమ్ గర్ల్' ఫేమ్ రాజ్ శాండిల్య దర్శకత్వంలో కొత్త సినిమా రూపొందుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా శ్రీలీల పేరు గట్టిగా వినిపిస్తుంది.

# అతని భూజంపై వాలిపోయిన అనసూయ..అవును వాళ్లిద్దరు ఇష్టపడ్డారంటూ కామెంట్



అనసూయ పేరు టాలీవుడ్‌లో మార్మో గిపోతున్న సంగతి తెలిసిందే. రీడర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనుసూ యకు జబర్దస్త్ మంచి క్రేజ్‌ను సంపాదించి పెట్టింది. జబర్దస్త్ ద్వారా వచ్చిన ఫేమ్‌తో సినిమాల్లో కూడా అవకాశాలు దక్కించుకుంది ఈ బ్యూటీ. క్షణం, రంగస్థలం,కథనం, విమానం , పుష్ప, కిలాడి మొదలగు సూపర్ హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది. రంగస్థలం సినిమా తర్వాత అనసూయ వెనుతిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. వరుస సినిమాల్లో నటిస్తూ బిజీ ఆర్టిస్ట్‌గా మారిపోయింది.. హీరోయిన్లతో సమానంగా అనసూయ క్రేజ్ ఉందంటే.. ఆమె ప్రభావం ఎంతలా ఉందో అర్థం చేసుకోవచ్చు. సోషల్ మీడియాలో చెక్కుచెదరని అభిమానగణం ఆమె సొంతం. అనసూయకు సోషల్ మీడియాలో మిలియన్ల సంఖ్యలో ఫాలోవర్లు ఉన్నారు. ఈ హ్యాట్ బ్యూటీ 39 ఏళ్ల వయస్సులో కూడా యంగ్ స్టార్స్‌కు గట్టి పోటీనిస్తోంది. ఇక సోషల్ మీడియాలో అనసూయ ఇచ్చే గ్లామర్ ట్రీట్ గురించి ఎంత చెప్పుకున్న తక్కువే. చీర కట్టిన ,స్కర్ట్ వేసిన, బికినితో దర్శనం ఇచ్చిన అది అనసూయకే చెల్లింది. అందానికి కేరాఫ్ అడ్రస్ ఆమె.. వయసు పెరుగుతున్న తరగని అందంతో కవ్విస్తుంది .

# శేఖర్ కమ్ముల చేతుల మీదుగా 'పేషన్' సినిమా ఫస్ట్ లుక్ రిలీజ్




టాలీవుడ్ ప్రేక్షకులకు సుపరిచితుడైన దర్శకుడు శేఖర్ కమ్ముల తాజాగా 'పేషన్' అనే కొత్త తెలుగు సినిమా యొక్క ఫస్ట్ లుక్‌ను ఆవిష్కరించారు. ఈ చిత్రం ఒక విభిన్నమైన కథాంశంతో రూపొందుతోందని ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా తెలుస్తోంది.
ఫస్ట్ లుక్‌లో ఒక యువకుడు తీవ్రమైన భావోద్వేగంతో కనిపిస్తున్నాడు. అతని కళ్ళలో ఏదో చెప్పలేని వేదన, ఆవేదన కనిపిస్తున్నాయి. పోస్టర్ యొక్క నేపథ్యం కూడా చాలా డార్క్‌గా ఉండటంతో ఇది ఒక సీరియస్ కథాంశంతో కూడుకున్న సినిమా అని అర్థమవుతోంది. 'పేషన్' అనే టైటిల్ కూడా సినిమా యొక్క తీవ్రతను సూచిస్తోంది. యంగ్ ట్యాలెంటెడ్ సుధీస్, అంకిత హీరో హీరోయిన్స్ గా అరవింద్ జాషువా దర్శకత్వంలో రూపొందుతున్న ఇంటెన్స్ ఎమోషనల్ లవ్ స్టోరీ 'పేషన్'. %=జుణూచీ% క్రియేషన్ బ్యానర్ పై నరసింహ యేలే, ఉమేష్ చిక్కు, రాజీవ్ సింగ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా ఫస్ట్ లుక్ ని క్రియేటివ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల లాంచ్ చేశారు.
ఈ చిత్రంలో ఎవరు నటిస్తున్నారు మరియు దీనిని ఎవరు నిర్మిస్తున్నారు అనే వివరాలు ఇంకా వెల్లడి కాలేదు. అయితే, శేఖర్ కమ్ముల వంటి సెన్సిబుల్ డైరెక్టర్ ఈ సినిమాను రూపొందిస్తుండటంతో ప్రేక్షకుల్లో మంచి అంచనాలు నెలకొన్నాయి. ఆయన గత చిత్రాలైన 'ఆనంద్', 'గోదావరి', 'ఫిదా' వంటి సినిమాలు భావోద్వేగాలతో కూడుకున్న కథలకు మరియు సహజమైన నటనకు ప్రాధాన్యతనిచ్చాయి. 'పేషన్' కూడా అదే కోవకు చెందిన సినిమా అయి ఉంటుందని భావిస్తున్నారు. ప్రస్తుతం టాలీవుడ్‌లో విభిన్నమైన కథాంశాలతో సినిమాలు వస్తున్న తరుణంలో, శేఖర్ కమ్ముల 'పేషన్'తో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలి. ఈ సినిమా ద్వారా ఆయన ఎలాంటి కొత్త నటీనటులను పరిచయం చేస్తారా లేదా ఇప్పటికే ఉన్న వారితోనే పనిచేస్తారా అనేది కూడా ఆసక్తికరంగా మారింది. మరిన్ని వివరాల కోసం చిత్ర యూనిట్ అధికారిక ప్రకటన కోసం ఎదురు చూడాల్సిందే. ఏది ఏమైనప్పటికీ, శేఖర్ కమ్ముల నుండి వస్తున్న ఈ కొత్త సినిమా ఫస్ట్ లుక్‌తోనే ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించడంలో సఫలమైంది. ఫస్ట్ లుక్ లాంచ్ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ శేఖర్ కమ్ముల మాట్లాడుతూ.. అరవింద్ జాషువా ఆనంద్ సినిమా నుంచి నాకు పరిచయం. అప్పటిలోనే తనలో స్టోరీ టెల్లింగ్ రైటింగ్ క్రియేటర్ ఉన్నాడని అనిపించింది. తను పేషన్ అని ఒక నవల రాశారు. అది నేను చదివాను. చాలా బాగుంది. తను వచ్చిన ఫ్యాషన్ బ్యాక్ గ్రౌండ్ గురించి ఇందులో రాశారు. అందుకే చాలా అథెంటిక్ గా ఉంది. ఇది ఫస్ట్ ఆఫ్ ఇట్స్ కైండ్ ఫిల్మ్. ఈ సినిమా చాలా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను. అరవింద్ మంచి మ్యూజిక్ టేస్ట్ ఉంది. స్క్రిప్ట్ చాలా బాగుంది. నిర్మాతలు అందరూ కొత్తవాళ్లు. వీళ్లంతా చాలా ఫ్యాషన్ తో సినిమా తీస్తున్నారు. వాళ్ళందరికీ కంగ్రాట్యులేషన్స్. ఈ పోస్టర్ డిజైన్ చాలా బాగుంది. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861